ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
గురువారం 4 జనవరి 2018 | 20 | ★★★★★★★



రాష్ట్రంలో సుభిక్ష పాలన

- ఈ పరిస్థితుల్లో ఆటంకాల ప్రతిపక్షం అవసరమా..?
- జన్మభూమి గ్రామసభలో మంత్రి ఆనందబాబు

19



ఆక్రమణల చెరలో ఏబీఎం భూములు

- 457 ఎకరాలు అన్యాక్రాంతం
- సున్నంరాయి తీసుకునేందుకు 'సరస్వతి' కన్ను
- సొసైటీ రద్దు కాకుండానే పట్టాలిప్పించిన నాయకులు

క్రైస్తవుల ఆర్థికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏబీఎం (ఆంధ్రా బాప్టిస్టు మిషన్) భూములు అన్యాక్రాంతమయ్యాయి. మాచవరం మండలం పిన్నెల్లి, వేమవరం సరిహద్దుల్లో ఉన్న ఏబీఎం భూములు పెద్దలపాలయ్యాయి. కోట్ల విలువ చేసే సున్నపురాయి నిక్షేపాలు ఉండటంతో ఈ భూములు దక్కించుకునేందుకు ఒక దశలో సరస్వతి సిమెంట్స్ యాజమాన్యం కూడా నానా ప్రయత్నాలు చేసింది. అందులో భాగంగా వంద సంవత్సరాలకు పైబడి భూములు సాగు చేసుకుంటున్న దళిత రైతులను కాదని తమకు నచ్చిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు మంజూరు చేశారు.

20



వేమవరంలో ఏబీఎం సొసైటీకి చెందిన భూములు



చీడపీడలను నివారించగలిగారా?

- పరిశోధనలతో రైతులకు ఒరిగిందేమిటి?
- ఆత్మహత్యల నివారణకు ప్రకృతి సేద్యమే శరణ్యం
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

7



19 లో..

నేడు అత్తోటకు మంత్రి లోకేష్ రాక

- జన్మభూమి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

ఏఎన్‌యూలో 60 పోస్టులు



- నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి నోటిఫికేషన్
- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 25వరకు గడువు
- పూర్తి చేసిన దరఖాస్తులు 30లోగా అందజేయాలి

8 లో..



10,11

పక్కా ప్రణాళిక

- పదిలో ఉత్తీర్ణత శాతం పెంపునకు కసరత్తు
- డిసెంబరులోనే సిలబస్ పూర్తి
- ముమ్మరంగా ప్రత్యేక స్టడీ అవర్స్
- సబ్జెక్టుల వారీగా ప్రత్యేక కార్యాచరణ

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మార్చి 15 నుంచి జరగనున్న టెన్త్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే క్రమంలో విద్యాశాఖ నిమగ్నమైంది. 100% విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక ప్రణాళికతో విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. డిసెంబరు మొదటివారానికే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సిలబస్ పూర్తి అయింది. అన్ని పాఠశాలల్లో ఇప్పటికే ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) రావుల గంగాభవాని ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి పదో తరగతి పరీక్షలపై ప్రత్యేకంగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు.

మల్లవరం చేరువకు టెయిల్‌పాండ్ డ్యాం నీరు

- నీటమునిగిన పొలాలు,
- భయాందోళనలో గ్రామస్థులు

15

ఆకతాయి చేష్టలతో రెండు గ్రామాల మధ్య చిచ్చు

3

ఉచిత ఈసీ వచ్చేసింది..

19


మంత్రి గంటా నుంచి అవార్డు అందుకుంటున్న జవహర్ రాణి (పెదనందిపాడు)


అవార్డు అందుకుంటున్న ఈశ్వరమ్మ (నూజెండ్ల)


అవార్డు అందుకుంటున్న సీతామహాలక్ష్మి


అవార్డు అందుకుంటున్న ఉషారాణి (ముప్పాళ్ల)


అవార్డు అందుకుంటున్న కవిత (ముప్పాళ్ల)


అవార్డు అందుకుంటున్న అనురాధ (చేబ్రోలు)

ఆదర్శంగా.. బోధన



- ప్రగతి పథంలో ప్రభుత్వ పాఠశాలలు
- వృత్తికే వన్నె తెస్తున్న ఉపాధ్యాయినులు
- రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన టీచర్లు

ప్రభుత్వ పాఠశాలలు.. సమస్యలకు నిలయాలు. అక్కడ బోధన సక్రమంగా ఉండదు.. అనే మాటకు అవకాశం లేకుండా కొందరు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. బోధనతో అందరికీ అదర్శంగా నిలుస్తూ అవార్డులు అందుకుంటున్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ప్రాథమిక, ఉన్నత, కస్తూర్బా పాఠశాల మహిళా టీచర్లకు జిల్లాల వారీగా ఎంపిక చేసి బుధవారం విశాఖ పట్నంలో మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులు అందజేశారు. జిల్లా పరిధిలో కె. కవిత, ఎ. ఉషారాణి, వీఎస్ ఈశ్వరమ్మ, ఎస్. సీతామహాలక్ష్మి, ఎం. జవహర్‌రాణి, జి. అనురాధలు రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.

సత్తెనపల్లి, జనవరి 3: సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని ముప్పాళ్ళ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఇరువురు మహిళా ఉపాధ్యాయులు బుధవారం విశాఖపట్నంలో సర్వశిక్షా అభియాన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళా టీచర్లుగా జిల్లా నుంచి అవార్డులను విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ద్వారా అందుకున్నారు. పాఠశాలలో భౌతికశాస్త్రం బోధిస్తున్న కె కవిత, సోషల్ బోధిస్తున్న ఏ ఉషారాణిలు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు **ఆంధ్రజ్యోతి**తో మాట్లాడారు.

బాధ్యత పెంచింది..




సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డును అందుకోవటం ఎంతో సంతోషంగా ఉంది. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచింది. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు భౌతికశాస్త్రం బోధిస్తున్నాను. విద్యార్థులను భౌతికశాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించేలా తీర్చిదిద్దుతాను. **- కె కవిత, భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు**

బాలికల విద్యకు కృషి



పాఠశాలలో ఐదేళ్లుగా విద్యార్థులకు సోషల్ బోధిస్తున్నా. ప్రభుత్వం తనను గుర్తించి రాష్ట్ర స్థాయిలో సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా ఉత్తమ టీచర్ అవార్డుకు ఎంపిక చేయటం సంతోషంగా ఉంది. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచింది. సోషల్ సబ్జెక్టులో విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దుతా. **- ఏ ఉషారాణి, సోషల్ ఉపాధ్యాయురాలు**

భవితకు బాటలు వేస్తున్న జవహర్‌రాణి



పెదనందిపాడు, జనవరి 3: పెదనందిపాడు కొత్తపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీపడి ప్రతిభ చూపుతున్నారు. విద్యతో పాటు వివిధ అంశాల్లో విద్యార్థుల ప్రతిభ వెనుక ప్రధానోపాధ్యాయురాలు జవహర్‌రాణి కృషి ఎనలేనిది. 2012 జూలై 7న హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన జవహర్‌రాణి పాఠశాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకుని పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దారు. దాతల సహకారంతో వంటశాలను, క్రీడా ప్రాంగణాలు, ప్రధాన గేటు, గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. పచ్చదనం పెంపొందించాలని లక్ష్యంతో అధికారులను, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తనే స్వయంగా చూసుకుంటున్నారు. స్వామి వివేకానంద, మోక్షగుండం విశ్వేశ్వరరావు, సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం వంటి మహనీయుల విగ్రహాలను పాఠశాలలో ఏర్పాటుచేయించారు. విద్యార్థుల ఆసక్తి మేరకు తక్కువ ఖర్చుతో చేతిగాజులు, పూలదండలు, బొకేలు, వివిధ రకాలైన ఆకృతులతో పాటు గృహవసరాలకు వినియోగించే సర్ఫ్, పినాయిల్, సోపాయిల్, పెయిన్ బామ్ వంటివి విద్యార్థులతో తయారు చేయిస్తున్నారు.

నా గుర్తింపు విద్యార్థులకే సొంతం



పాఠ్యాంశాల బోధనతోనే తన పని అయిపోయిందని భావించలేదు. విద్యార్థుల్లో దాగివున్న సృజనను వెలికితీసేందుకు ప్రోత్సహించి వారిని అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించటం జరిగింది. ఇందుకు విద్యార్థులు తల్లిదండ్రులు, దాతలు తమవంతు సహకారం అందిస్తున్నారు. ఈ అవార్డు విద్యార్థులకే సొంతం.

- మక్కెన జవహర్‌రాణి, ఉపాధ్యాయురాలు, ప్రాథమిక పాఠశాల, కొత్తపాలెం





- దాతల సహకారంతో ఏర్పాటుచేసిన మహనీయుల విగ్రహాలు

విద్యార్థులు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న జడ్జి నాగేశ్వరరావు

ఇంజినీరింగ్ విద్యార్థి మృతదేహం లభ్యం


యశ్వంత్‌రెడ్డి పాతచిత్రం

రెంటచింతల, జనవరి 3: సెల్ఫీ తీసుకుంటూ కాల్వలో గల్లంతైన ఇంజినీరింగ్ విద్యార్థి గుంటక యశ్వంత్‌రెడ్డి (19) మృతదేహం మంచికల్లు బుగ్గవాగు డ్యాంలో లభ్యమైంది. డిసెంబర్ 31 మధ్యాహ్నం మాచర్ల బొంబాయి కంపెనీ వద్ద గల కాలువలో అతడు గల్లంతయ్యాడు. నాలుగు రోజుల నుంచి వెతుకుతుండగా బుధవారం డ్యాంకు చెందిన గేట్ల వద్ద లభ్యమైంది. మృత దేహాన్ని చేపలు బాగా పీక్కుతిన్నాయి. రెంటచింతలకు చెందిన యశ్వంత్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి మాచర్ల ఐటీఐలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. మృతదేహాన్ని తరలించే అవకాశం లేకపోవడంతో డ్యాం వద్దే డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించారు.

తురకపాలెంలో యువకుడి మృతదేహం

ఎక్కడో హత్యచేసి ఇక్కడ పడేసి ఉంటొచ్చని భావిస్తున్న పోలీసులు



గుంటూరు(సంగడిగుంట), జనవరి 3: నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెం వద్ద బుధవారం సాయంత్రం గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వారి సమాచారం, వీఆర్వో ప్రసన్నకుమార్ ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని జీజీహెచ్ శవాగారానికి తరలించారు. మృతుడి వయసు 18 నుంచి 20 ఏళ్ల వరకు ఉంటొచ్చు. గులాబీ రంగు టీ షర్టు, జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఒంటిపై దెబ్బలు ఉన్నాయి. వేరే ప్రాంతంలో హత్యచేసి ఇక్కడ పడేసి ఉంటొచ్చని భావిస్తున్నారు. వివరాల కోసం నల్లపాడు సీఐ శ్రీనివాసరావును 9440796215 నంబరులో సంప్రదించాలి.

శలపాడు-2 వీఆర్వో సస్పెన్షన్

చేబ్రోలు, జనవరి 3: మండలంలోని శలపాడు-2, వీరనాయకునిపాలెం గ్రామాలకు చెందిన వీఆర్వో నాగేశ్వరరావును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ శశిధర్ బుధవారం చేబ్రోలు తహశీల్దార్ కె.శివరామ్‌ప్రసాద్‌కు ఉత్తర్వులు జారీచేశారు. 2012లో పొన్నూరు మండలం దొప్పలపూడి వీఆర్వోగా విధులు నిర్వహించిన నాగేశ్వరరావు అప్పట్లో ఇళ్ల స్థలాల పంపిణీలో ఆరోపణలు ఎదుర్కోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు చేబ్రోలు తహశీల్దార్ తెలిపారు.

గొట్టిపాడులో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ఇరు పక్షాల మధ్య సయోధ్యకు కృషి


గొట్టిపాడులో పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ విజయరావు

ప్రత్తిపాడు: మండల పరిధిలోని గొట్టిపాడులో రెండు వర్గాల మధ్య గొడవల నేపథ్యంలో శాంతియుత వాతావరణం కల్పించేందుకు అర్బన్ ఎస్పీ విజయరావు గ్రామస్థులతో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రతిరోజూ గ్రామంలో పర్యటించి స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూనే వున్నారు. ఇరువర్గాల మధ్య సంధి కుదిర్చేందుకు నాయకులు, పోలీసులు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్ పికెట్‌ను కొనసాగిస్తున్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు శాంతిస్థాపన దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఒక వర్గంతో మాట్లాడి వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. మరో వర్గం కూడా సానుకూలంగా ఉన్నట్లు ఆయన చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే ఇరు వర్గాలను ఒకే వేదికపై కూర్చోబెట్టి వారి మధ్య సయోధ్య కుదిర్చే అవకాశాలున్నాయి.

బాధితులకు ఎస్పీ పరామర్శ

గుంటూరు, జనవరి 3: పెదగొట్టిపాడులో ఆదివారం జరిగిన ఘర్షణలో గాయపడిన బాధితులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అర్బన్ ఎస్పీ విజయరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదగొట్టిపాడులో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పోలీస్ బలగాలను పెద్ద ఎత్తున మోహరించి పికెట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కేసు విచారణకు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించి విచారణ జరిపిస్తామని చెప్పారు. సంఘటనకు కారకులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వైటీ నాయుడు, డీఎస్పీ కండె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘరానా దొంగ అరెస్టు

● రూ. నాలుగు లక్షల విలువైన సొత్తు స్వాధీనం
● గుంటూరు, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో చోరీలు


అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు తదితరులు

మంగళగిరి, జనవరి 3: పలు గృహాల్లో చోరీలకు పాల్పడుతున్న యువకుడిని గుంటూరు సీసీఎస్, మంగళగిరి పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి రూ. నాలుగు లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి పట్టణ పోలీసు స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంటూరు నార్త్ జోన్ డీఎస్పీ గోగినేని రామాంజనేయులు ఈ వివరాలను తెలిపారు. విజయవాడ రాణిగారి తోటకు చెందిన షేక్ షానవాజ్ అనే యువకుడు బుధవారం వ్యసనాలకులోనై పలు గృహాలలో చోరీలకు పాల్పడుతున్నాడు. మంగళగిరి పట్టణంలో గత నెల 28న రెండు ఇళ్లలో అతడు చోరీకి పాల్పడడమే కాకుండా మరుసటి రోజు ఓ ఇంటి ముందు పార్కు చేసివున్న బైకును దొంగిలించాడు. పట్టణంలో జరిగిన ఈ వరుస దొంగతనాలపై గుంటూరు సీసీఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేపట్టారు. సీసీఎస్ సీఐలు షేక్ అబ్దుల్ కరీం, టీవీ రత్నస్వామి ప్రభృతులకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం తాడేపల్లి మండలం పోలకంపాడులోని షానవాజ్ అత్తగారైన ఇట్టా దేవి నివాసంపై ఆకస్మిక దాడి చేసి నిందితుడు షానవాజ్‌ను అరెస్టు చేశారు.

మంగళగిరిలోనే కాకుండా గుంటూరు, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో షానవాజ్ పలు చోరీలకు పాల్పడి అనేకమార్లు అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలుకు కూడా వెళ్లి వచ్చినట్టు డీఎస్పీ చెప్పారు. గత నెల 18వ తేదీన విజయవాడ కృష్ణలంకలోని ఓ నివాసంలో కూడా చోరీకి పాల్పడినట్టు షానవాజ్ తెలిపాడని డీఎస్పీ చెప్పారు. నిందితుడు నుంచి రూ. 1.70 లక్షల నగదు, 88 గ్రాముల బరువుగల బంగారు వస్తువులు, 5 తులాల వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్లు, బైకు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబర్చిన సీసీఎస్ సీఐలు అబ్దుల్ కరీం, రత్నస్వామి, ఎస్ఐలు ఎం సుబ్బారావు, షేక్ అబ్దుల్ ఆలీ, ఏఎస్ఐ షేక్ షరీఫ్, హెడ్ కానిస్టేబుళ్లు రామారావు, సాంబశివరావు, కానిస్టేబుళ్లు చాంద్‌బాషా, శ్రీనివాసరావు, ఐటీకోర్ బాలాజీ, శ్రీధర్, మంగళగిరి సీఐ బి. హరికృష్ణ, ఎస్ఐ జి. బాలకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ ఎ. సాంబశివరావు, దాలినాయుడు ప్రభృతులను అభినందించి వారికి రివార్డుల కోసం సిఫారసు చేశామని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు.

వెబ్ డిజైనర్‌కు అరెస్టు వారెంటు

● జారీ చేసిన వినియోగదారుల ఫోరం

గుంటూరు (నల్లచెరువు), జనవరి 3: వెబ్ నిర్వహణ చేపట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుని ఆపై చేతులెత్తేసిన ఓ వెబ్ డిజైనర్ సంస్థ యజమానికి వినియోగదారుల ఫోరం బుధవారం అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... బ్రాడీపేట 2/11లో టి.నాగభూషణం వెబ్‌సైట్ డిజైన్ సంస్థను నిర్వహిస్తున్నాడు. ఇదే ప్రాంతంలో ఉన్న వినియోగదారుల సంక్షేమ కేంద్రం నిర్వాహకులు వినియోగదారులకు అవగాహన కల్పించే సమాచారం పెట్టేందుకు ఓ వెబ్‌సైట్‌కు రూపకల్పన చేసి దాన్ని నిర్వహించాలని అతడిని సంప్రదించారు. దీనికి ఒప్పుకున్న యజమాని వారి వద్ద నుంచి రెండు దఫాలుగా రూ. 4,500 నగదు వసూలు చేశారు. ఆ తరువాత ఒక నెల వెబ్‌సైట్ నిర్వహించి ఆపై మిన్నకుండిపోయాడు. దీంతో సంక్షేమ కేంద్రం వారు వెబ్ పాస్‌వర్డ్ ఇస్తే వేరే డిజైనర్‌తో దాన్ని నిర్వహించు కుంటామన్నారు. దానికి అతను నిరాకరించాడు. దీంతో కేంద్రం ప్రతినిధులు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. విచారణ జరిపిన ఫోరం రూ.3,300 అపరాధంతో పాటు నిర్వాహకులను క్షోభకు గురి చేసినందుకు రూ. 5 వేలు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను సైతం వెబ్ డిజైనర్ నిర్వాహకుడు ధిక్కరించాడు. దీంతో మళ్లీ కేంద్రం నిర్వాహకులు ఫోరం దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. దీనిపై విచారణ జరిపిన ఫోరం ఛైర్మన్ బి.రామారావు, సభ్యులు టి.సునీతతో కూడిన బెంచ్ డిజైనర్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 6న ఫోరం ఎదుట హాజరు పర్చాలని ఆదేశాలు జారీ చేశారు.

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

తాడేపల్లి టౌన్, జనవరి 3: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం రైల్వే వంతెన సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం ఉబ్బిపోయి గుర్తు పట్టలేని విధంగా ఉందని పోలీసుల తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 25 సంవత్సరాలు ఉండవచ్చు. నీలం రంగు చొక్కా అదే రంగు జీన్స్‌ప్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

సాగర్ కాలువలో...

ఈపూరు, జనవరి 3: మండలంలోని బొమ్మరాజుపల్లి బ్రిడ్జి వద్ద నాగార్జున సాగర్ ప్రధాన కాలువ నీటిలో గుర్తుతెలియని మృతదేహాన్ని గ్రామస్థులు బుధవారం గుర్తించారు. వారం క్రితం చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా కుళ్లిపోయి ఉంది.

ఆకతాయి చేష్టలతో రెండు గ్రామాల మధ్య చిచ్చు

● నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి
● హాఫ్‌పేట, తంగెళ్లమూడి వాసుల నడుమ వివాదం
● పంతంవీడని ఇరు పక్షాలు


విరగ్గొట్టి రోడ్డుపై వేసిన సిమెంటు బెంచీ

తెనాలి క్రైం, జనవరి 3: నూతన సంవత్సర వేడుకల్లో కొందరి అనాగరిక చర్యలతో రెండు గ్రామాల ప్రజలు భయం గుప్పెట్లో బతకాల్సిన పరిస్థితి దాపురించింది. వివరాల్లోకి వెళితే.. తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని 31 రాత్రి సంగీత విభావరి ఏర్పాటు చేశారు. దాన్ని తిలకించేందుకు పెదకాకాని మండలం తంగెళ్లమూడి గ్రామానికి చెందిన కొందరు యువకులు అర్ధరాత్రి 12 తర్వాత హాఫ్‌పేట గ్రామంలోకి బైక్‌లపై వచ్చారు. కొద్దిసేపు గడిపిన వారు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించటంతో స్థానికులు ప్రతిఘటించారు. దీనితో కొన్ని బైకులు వదిలి తంగెళ్లమూడి యువకులు పారిపోయారు. హాఫ్‌పేట సర్పంచ్ వైరవిచంద్రకుమార్ ఈ విషయాన్ని తంగెళ్లమూడి సర్పంచ్‌కు తెలిపారు. రెండు రోజులుగా చర్చిస్తున్నప్పటికీ వివాదం పరిష్కారానికి నోచుకోలేదు. విషయం పోలీసు ఉన్నతాధికారుల చెవినపడడంతో తెనాలి తాలూకా పోలీసులు, పెదకాకాని పోలీసులు రంగంలోకి దిగారు. బుధవారం ఉదయం నుంచి తెనాలి ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, రూరల్ ఇన్‌చార్జి సీఐ అశోక్‌కుమార్, పెదకాకాని సీఐ చంద్రమౌళి ఇరు గ్రామాల సర్పంచ్‌లు పట్టువీడాలని సూచించారు. ఈ నేపథ్యంలో పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు.

తమ గ్రామానికి వచ్చి గొడవ చేసి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా హాఫ్‌పేట, జాకీర్‌హుస్సేన్‌నగర్, బీసీ కాలనీకి వచ్చే నీటి పైపులను ధ్వంసం చేశారనీ, మంగళవారం రాత్రి నుంచి గ్రామానికి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామనీ హాఫ్‌పేట గ్రామస్థులు ఆరోపించారు. తంగెళ్లమూడి గ్రామ సరిహద్దు వద్ద వేసిన బల్లలు విరగ్గొట్టారనీ, అక్కడే మద్యం తాగుతూ తమ పిల్లలను వేధిస్తుంటారనీ హాఫ్‌పేట యువకులపై ఎదురు దాడికి దిగారు.

సమస్య పరిష్కారయ్యే పరిస్థితి కనబడకపోవడంతో సీఐ అశోక్‌కుమార్ హాఫ్‌పేట గ్రామస్థుల నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సంయమనం పాటించాలనీ, చిన్న విషయాన్ని పెద్దది చేసుకోవద్దనీ ఇరుపక్షాలకు సూచించారు. బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు చర్చలు సఫలం కాలేదు. కాగా గ్రామంలోకి 10 మంది యువకులు వరకు వచ్చారంటూ వారిలో కొందరి పేర్లను హాఫ్‌పేట గ్రామస్థులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పొందుపరిచారు.

ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంగా మంగ్లా

విజయపురిసౌత్, జనవరి 3: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడిగా కేతావత్ మంగ్లా విధుల్లోకి చేరారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన పందిరి వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేశారు. ఇదే పాఠశాలలో చదివి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మంగ్లా ఇన్‌చార్జి హెచ్‌ఎం బాధ్యతలు చేపట్టారు.



పత్తాలేని ఆహార సలహా సంఘ సమావేశాలు

- ప్రతి మూడు నెలలకోసారి జరగాలి
- కమిటీలున్నా ప్రయోజనం నిష్ఫలం?

(రెంటచింతల)

ఆహార సలహా సంఘ సమావేశాలు మండలంలో పత్తా లేకుండాపోయాయి. నెలలు దాటినా ఆహార సలహా సంఘ సమావేశాలు నిర్వహించడం లేదు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికీ రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నెలా కోట్ల రూపాయల్లో రాయితీని భరిస్తూ సరుకులు అందిస్తోంది. ప్రతి లబ్ధిదారుడికీ సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించి, సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కమిటీని నియమించింది. సరుకుల పంపిణీ తీరుపై సమావేశాలు ప్రతి మూడు నెలలకోసారి తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంది.



మండల తహసీల్దార్ కార్యాలయం

కమిటీలు ఇలా..

ఆహార సలహా సంఘ చైర్మన్‌గా జిల్లా స్థాయిలో కలెక్టర్ వ్యవహరిస్తారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ చైర్మన్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఇద్దరు మహిళా సభ్యులు, ఇద్దరు వినియోగదారులు సభ్యులుగా ఉంటారు. మండలస్థాయిలో ఆహార భద్రత సలహా కమిటీలో ఆర్డీవో చైర్మన్‌గా, తహసీల్దారు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీలో సభ్యులుగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో, ఉద్యాన, వ్యవసాయ శాఖాధికారులు, సహాయ వాణిజ్య పన్నుల అధికారి, రేషన్ డీలర్ల సంఘం నుంచి ఒకరు, కిరోసిన్ డీలర్ల సంఘం నుంచి ఒకరు, ఇద్దరు రైతులు సభ్యులుగా ఉంటారు. డీలర్లు సరుకులు పంపిణీ చేసిన అనంతరం గ్రామ స్థాయిలో ప్రతినెలా ఆహార సలహా సంఘ సమావేశం నిర్వహించాలి. మండలస్థాయిలో మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి. అయితే సమీక్ష చేయడంలేదు. ఇప్పటికైనా తప్పనిసరిగా మూడునెలలకోసారి చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం
- లెవి, తహసీల్దార్



త్వరలోనే ఆహార సలహా సంఘ సమావేశాలను నియమిస్తాం. గ్రామస్థాయిలో నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటాం. సమావేశాలను మొక్కుబడిగా కాకుండా పకడ్బందీగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తాం. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.



సామగ్రితో స్కూల్ కాంప్లెక్సు చైర్మన్ జాలాది రవి తదితరులు

ఆనందలహరికి రెండు పాఠశాలల ఎంపిక

రెంటచింతల, జనవరి 3: మండలంలోని గోలి, తుమృకోట శివారు కొత్తగంగరాజుపల్లెకు చెందిన రెండు మండల పరిషత్ పాఠశాలలు ఆనందలహరి పథకానికి ఎంపికైనట్టు స్కూల్ కాంప్లెక్సు చైర్మన్ జాలాది రవి చెప్పారు. బుధవారం కొత్త గంగరాజుపల్లెలోని పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వం అందజేసిన అభ్యసనా సామగ్రిని, ఇతర ఆట వస్తువులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడికి గురిచేయకుండా బోధన జరగాలన్నారు. 5 ట్యాబ్‌లు, ర్యాక్‌లు, ట్రేలు, పెయింటింగ్ బాక్స్‌లను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ సుల్తానా చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ షేక్ ఫిరోజ్, నాగరాజు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. గ్రామస్థులు పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

తొలగిన తాగునీటి ఇబ్బందులు : సర్పంచ్

పశర్లపాడు(రెంటచింతల), జనవరి 3: మండలంలోని పశర్లపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో తాగునీటి ఎద్దడి తొలగినట్లు సర్పంచ్ వెన్నా లింగారెడ్డి చెప్పారు. బుధవారం తాగునీటి ట్యాప్‌ను ప్రారంభించారు. పరాశక్తిసిమెంట్ ఫ్యాక్టరీ వారి సహకారంతో రూ.50 వేలతో మోటార్, మినీవాటర్ ట్యాంక్‌ను నిర్మించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

నేడు యరపతినేని లక్ష్మయ్య సంస్మరణ సభ

రెంటచింతల, జనవరి 3: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తండ్రి లక్ష్మయ్య సంస్మరణ సభ గురువారం నిర్వహించబోతున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, పీహెచ్‌సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ బుధవారం చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

రెంటచింతల, జనవరి 3: మండల కేంద్రంలోని రేగులమాణ్యానికి చెందిన ఓ వివాహితపై అసభ్యంగా ప్రవర్తించిన అదే కాలనీకి చెందిన మానుపాటి వెంకటకోటయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ యాదాల కోటేశ్వరరావు బుధవారం చెప్పారు.



దివ్యదర్శన యాత్రను ప్రారంభిస్తున్న టీడీపీ నేతలు

దివ్య దర్శన యాత్ర ప్రారంభం

వెల్దుర్తి, జనవరి 3: మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థాన(టీటీడీ) కల్యాణ మండపం నుంచి దివ్య దర్శన యాత్ర బుధవారం ప్రారంభమైంది. ఈ యాత్రను టీడీపీ నేతలు జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు ఒంగోలు, శ్రీకాళహస్తి, తిరుచానూరు అమ్మవారు, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీశైలం పుణ్యక్షేత్రాలను దర్శించుకోనున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కుర్రి శివారెడ్డి, సామినేని నరసయ్య, జక్కా విష్ణుమూర్తి, ఈవో నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలను అందజేస్తున్న పున్నారెడ్డి

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ

శిరిగిరిపాడు (వెల్దుర్తి), జనవరి 3: మండలంలోని శిరిగిరిపాడులో సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి అందజేశారు. ప్రతి కుటుంబం ఆనందంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న కానుకలను అందజేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, సోముల వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, కోటేశ్వరరావు, దిర్శినాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళల నిరసన

- బోరుకు మరమ్మతులు చేపట్టాలని..



తాగునీటి కోసం నిరీక్షిస్తున్న మహిళలు

జెట్టిపాలెం(రెంటచింతల), జనవరి 3: మండలంలోని జెట్టిపాలెం గ్రామం చర్చి సమీపంలోని బోరుకు మరమ్మతులు చేపట్టాలని మహిళలు అన్నారు. బుధవారం ఆ బోరు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వారం రోజుల నుంచి పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ఆ బోరు ద్వారా 50 కుటుంబాల వారు నీరు తెచ్చుకుంటున్నారని అన్నారు. పనిచేయకపోవడం వలన సుదూర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

మాచర్ల, గురజాల, దుర్గి జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతిని మాచర్ల పట్టణంలోని బీజేపీ, బీసీ సంఘ కార్యాలయాల్లో, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎస్టీయూ ఆధ్వర్యాన, గురజాల పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యాన, దుర్గిలోని ఏపీ మోడల్ స్కూల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమెను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు.

టెస్ట్ పేపర్లతో బహుళ ప్రయోజనాలు

రెంటచింతల, జనవరి 3: విద్యార్థి జీవితానికి తొలి మెట్టు పదో తరగతి అని, అందుకు టెస్ట్ పేపర్లు ఎంతగానో ఉపయోగపడతాయని యూటీఎఫ్ రాష్ట్ర నేత ఆర్ సాల్మన్‌రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో టెస్ట్ పేపర్లను ఆవిష్కరించారు.

రేపు ముగ్గుల పోటీలు

మాచర్లటౌన్, జనవరి 3: పట్టణంలోని పాతూరులో గల పోలేరమ్మ దేవాలయం బజారులో ఈనెల 5న ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు సభ్యులు తెలిపారు. వివరాలకు 98490-65882, 88858-20425 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అత్యాచారయత్నం కేసులో దిగువ కోర్టు శిక్షే ఖరారు

గురజాల లీగల్, జనవరి 3: అత్యాచారంయత్నం వల్ల మనస్తాపం చెంది నిప్పంటించుకొని మహిళ మృతిచెందిన కేసులోని నిందితుడికి దిగువ కోర్టు విధించిన శిక్షను ఖరారు చేస్తూ గురజాల పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎన్ సత్యశ్రీ బుధవారం తీర్పుచెప్పారు. ఏపీపీ కె కాశీ విశ్వనాథం కథనం ప్రకారం.. పిడుగురాళ్ల మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందిన కత్తి రాధిక భర్తతో విభేదాలుండడంతో పుట్టింటిలో ఉంటుంది. 2010 ఆగస్టు 8న రాధిక ఒంటరిగా నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన జి రమేష్ ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై అత్యాచారయత్నానికి యత్నించాడు. కేకలు వేయగా తల్లి వచ్చేలోపు అతడు పారిపోయాడు. మనస్తాపం చెందిన రాధిక ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. చికిత్స పొందుతూ గురజాల ప్రభుత్వాసుపత్రిలో ఆమె మృతిచెందింది. ఈ సంఘటనపై మృతురాలి తల్లి మేరమ్మ మాచవరం పోలీస్‌స్టేషన్లో ఎస్‌ఐ ధర్మేంద్రబాబుకు ఫిర్యాదు చేయగా నిందితుడిని అరెస్ట్ చేసి పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. 2014 ఆగస్టు 28న నాటి న్యాయమూర్తి గౌతమ్‌ప్రసాద్ నిందితుడికి ఐపీసీ సెక్షన్ 376, రెడ్‌విత్ 515 సెక్షన్ కింద నాలుగేళ్ల జైలు, రూ. 5 వేల జరిమానా, ఐపీసీ సెక్షన్ 306 ప్రకారం మూడేళ్ల జైలు, రూ. 5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితుడు స్థానిక జిల్లా కోర్టుకు అప్పీలు చేసుకోగా బుధవారం దిగువ కోర్టు విధించిన శిక్షనే ఖరారు చేస్తూ న్యాయమూర్తి అప్పీలును కొట్టివేశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి



మాచర్ల టౌన్‌లో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ నేతలు, అధికారులు

● జమ్మలమడక (మాచర్ల టౌన్), జనవరి 3: అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు వెచ్చిస్తోందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి తెలిపారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభ బుధవారం మాచర్ల మండలంలోని జమ్మలమడకలో జరిగింది. ముఖ్య అతిథిగా చలమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. జమ్మలమడక గ్రామానికి నూతనంగా 66 రేషన్ కార్డులు, 60 మందికి పింఛన్లు, 42 నూతన గృహాలు, రూ. 1.50 కోట్లతో సీసీ రోడ్లు మంజూరయ్యాయన్నారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. బొడ్రాయి సెంటర్లో రూ. 4 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో పాల్గొని దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల స్పెషలాఫీసర్ డీఎఫ్‌వో డి.భీమయ్య, గ్రామ సర్పంచ్ గొబ్బూరి కోటయ్య, ఎంపీపీ పేర్ల గురవమ్మ, యాగంటి మల్లికార్జునరావు, వేముల దుర్గ, భాస్కరరెడ్డి, పుల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు, ఎంఈవో వేముల నాగయ్య, పంచాయతీ రాజ్ ఏఈ వెలుగొండారెడ్డి, అగ్రికల్చర్ ఏవో రావమ్మ, ఈవోపీఆర్డీ గంగామోహన్, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి వెంకయ్య, పశువైద్యులు దిలీప్, కంభంపాడు పీహెచ్‌సీ ఇన్‌చార్జి వైద్యులు నెల్లూరి వెంకయ్య, రామ్‌నాయక్, గోవిందయ్య, వైద్య సిబ్బంది వీపీ లక్ష్మమ్మ, లిల్లీ పుష్ప, లక్ష్మీప్రసన్న, పాఠశాల హెచ్ఎం కెనడీ, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● మాచర్ల పట్టణంలో..

మాచర్ల పట్టణంలోని 4, 5, 6వ వార్డులకు గాను జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ పార్వతయ్య అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభను నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, కౌన్సిలర్లు రాణి, సంతోష్, జన్మభూమి కమిటి మెంబర్ కేతావత్ నాగేశ్వరరావు, డేగల యాకోబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండాది, పట్లవీడులో గ్రామ సభలు

● వెల్దుర్తి, జనవరి 3: మండలంలోని మండాది, పట్లవీడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. మండాది గ్రామసభలో తహసీల్దారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామానికి నూతనంగా 64 రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. ఏవైనా సమస్యలుంటే గ్రామసభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణవిముక్తి పత్రాలను అందజేశారు. పలువురు గ్రామస్తులు ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా తమకు పెన్షన్ మంజూరు కావడం లేదంటూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన తహసీల్దారు విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందుతుందని చెప్పి, అర్జీలు స్వీకరించారు. జన్మభూమి ప్రతిజ్ఞను అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు చేశారు. పట్లవీడులో ఇన్‌చార్జి ఎంపీడీవో సుగుణ ఆధ్వర్యాన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్ కబ్బిరెడ్డి, ఏఈలు శ్రీనివాసరెడ్డి, నాగశ్రీనివాస్, రాంబాబు, సాంబశివరావు, సర్పంచ్‌లు మండ్ల రామసుబ్బమ్మ, శౌరయ్య, టీడీపీ యువనేత కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి, సామినేని నరసయ్య, ఎమ్మార్పీ పూర్ణచంద్రరావు, ఏవో లక్ష్మారెడ్డి, వెటర్నరీ అధికారి నాగమణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, బాలకోటిరెడ్డి, శివకృష్ణ, రాజు, ప్రసాద్, లాలు నాయక్, ఎస్ఐ శ్రీహరి, బొర్రా కొండలు, నలబోతుల రామయ్య, బీసీ కొండలు, పిచ్చిరెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు

● పశర్లపాడు(రెంటచింతల), జనవరి 3: జన్మభూమి-మా ఊరులో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని పశర్లపాడు ఎంపీటీసీ దావీదు, సాగునీటి సంఘాల డీసీ చైర్మన్ నల్లబిరుదు నరసింహారావు ఆరోపించారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ అధికార పార్టీ ఎంపీటీసీలను విస్మరిస్తున్నారని అన్నారు. పలువురు నేతలకూ సమాచారం లేదని చెప్పారు. భవిష్యత్‌లో జరగకుండా చూడాలని వారు కోరారు.

●పశర్లపాడు(రెంటచింతల), జనవరి 3: అపరిష్కృతంగా ఉన్న సమస్యలు జన్మభూమిలో పరిష్కారమవుతాయని తహసీల్దార్ గర్నేపూడి లెవి అన్నారు. బుధవారం పశర్లపాడు, పాలువాయి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ జన్మభూమి అనేది ప్రభుత్వ కార్యక్రమమన్నారు. పార్టీలకతీతంగా జరిగే ఈ జన్మభూమిలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు. పశర్లపాడులో 161 అర్జీలు స్వీకరించిచారు. 102 మందికి వైద్య పరీక్షలు చేశారు. 10 సీమంతాలు జరిపారు. 8 రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. పాలువాయిలో 201 అర్జీలు స్వీకరించారు. 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శివన్నారాయణ, ఎంపీపీ వడితే జీజా తులశ్యానాయక్, ఎంపీడీవో శ్రీదేవి, మాజీ ఎంపీపీ శౌంటిరెడ్డి నర్శిరెడ్డి, సర్పంచ్ పీరు సాహెబ్, కావూరి నాగయ్య, కొంగర సాంబయ్య, గన్నవరపు శ్రీనివాసరెడ్డి, ఏఈ హనుమంతరావు, ఏవో పోట్ల నరసింహారావు, ఫారెస్టు బీట్ ఆఫీసర్లు జె సుబ్బరావు, వీరస్వామి, వెటర్నరీ డాక్టర్ దీప్తి, హెల్త్ నాగరాజు, బుజ్జి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● తేలుకుట్ల (గురజాల), జనవరి 3: పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభ బుధవారం తేలుకుట్లలో జరిగింది. ముఖ్య అతిథిగా కాంతారావు మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు వెళ్లి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం 22 మందికి నూతన రేషన్ కార్డులు, 5 తైవాన్ స్ప్రేయర్లు, 284 మందికి పింఛన్లు, స్కాలర్‌షిప్‌ల మంజూరు చేశారు. ఆపై ఆరుగురికి సీమంతం చేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో మేరికమలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో తహసీల్దారు వెంకట్, ఈవోపీఆర్డీ మావులూరి మోషే, సర్పంచ్ ఉడుముల నారాయణమ్మ, వ్యవసాయాధికారి పుల్లారెడ్డి, ఎంఈవో వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎం జి వెంకట్రావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కె మల్లికార్జున్, ఏఎస్‌డబ్ల్యూ అరుణకుమారి, సీఐ వై రామారావు, ఎస్ఐ సాంబశివరావు, డాక్టర్ ఆర్‌వి రేవతి, హెల్త్ సూపర్‌వైజరు వాసు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి, పశువైద్యాధికారి మల్లారెడ్డి, వీఆర్వో యోబు, పంచాయతీ కార్యదర్శి రవి, గనిపల్లి శ్యామ్, నాగేండ్ల తిరుపతిరావు, ఉడుముల సీతారామిరెడ్డి, ఎంపీటీసీ దుగ్గెంపూడి నారాయణరెడ్డి, కెనాల్స్ జేఈ సౌజన్య, హార్టికల్చర్ అధికారిణి శారద, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ గోపాల్‌సింగ్, ఐనాల నాగయ్య, నాగేండ్ల చంద్రరావు, విద్యుత్ ఏఈ మస్తాన్‌వలి, జన్మభూమి కమిటి సభ్యులు బత్తుల బాలగురవయ్య పాల్గొన్నారు.



రెంటచింతలలో రేషన్‌కార్డులను అందజేస్తున్న తహసీల్దార్ గర్నేపూడి లెవి



గురజాల..తేలుకుట్ల గ్రామసభలో నిర్వహిస్తున్న సీమంతం

ఆఫీసర్స్ వాయిస్

50 శాతం సబ్సిడీపై టార్పాలిన్ పట్టాలు

సంధ్యారాణి, ఏవో, దుర్గి



దుర్గి, జనవరి 3: రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్, సిల్పాలిన్ పట్టాలను పంపిణీ చేస్తున్నాం. తైవాన్ పవర్‌స్ప్రేయర్లు, ట్రాక్టర్ పరికరాలు కూడా 50 శాతం సబ్సిడీపైనే పొందవచ్చు. బోరాన్, జిప్సం, జింకు 100 శాతం సబ్సిడీపై అందిస్తున్నాం. రైతు రథం పథకం కింద దుర్గి మండలానికి 16 ట్రాక్టర్లు మంజూరు కాగా ప్రస్తుతం ఆరు వచ్చాయి.



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

మాచర్ల పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి ఆవరణలో సమాధుల ప్రహరీ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. రెవ. ఫాదర్ పి. సుందరరాజు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో రెవ. ఫాదర్ మరియదాసు, రెవ. ఫాదర్ అశోక్, సెయింట్ గరల్స్ హైస్కూల్ హెచ్ఎం నిర్మల, సుందరరాజు, మర్రెడ్డి, ప్రకాష్, గాదె కిరీటిరెడ్డి, టి మర్రెడ్డి, రాజారావు, కస్తూరి, డేవిడ్, జోజి తదితరులు పాల్గొన్నారు.
(మాచర్ల, జనవరి 3)

8వ వార్డులో కళాకారుల సంఘం సభ్యుల పర్యటన

మాచర్లటౌన్, జనవరి 3 : పట్టణంలోని 8వ వార్డు కళాకారుల కాలనీలో బుధవారం ఏపీ నాటక రంగస్థల కళాకారుల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టిపాలెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లెల బాబూరావు పర్యటించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట పిన్నెల్లి శ్రీనివాసనాయుడు, గురజాల అప్పారావు, గుంజల మరియదాసు, కోటయ్య, గురవయ్య, సుందరరావు, వెంకటేశ్వరరావు, దానం తదితరులు పాల్గొన్నారు.

టేబుళ్లు, కుర్చీల అందజేత

కొత్తపల్లి -మాచర్ల, జనవరి 3 : మాచర్ల మండలంలోని కొత్తపల్లి ఎంపీయూపీ స్కూల్‌కు బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ సభ్యులు టేబుల్స్, చైర్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, మోజేష్, క్లబ్ ప్రెసిడెంట్ పాశం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వై.రామచంద్రారెడ్డి, బచ్చు రామ్మూర్తి, అంజిరెడ్డి, గౌస్, నరేంద్ర సింగ్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ 51వ సెక్షన్ దర్యాప్తులో ముందస్తు బెయిల్

● ఊపిరిపీల్చుకున్న అధికారులు, ఉద్యోగులు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ)లో 51వ సెక్షన్ దర్యాప్తుపై నమోదైన కేసులో కొంతమందికి ముందస్తు బెయిల్ వచ్చింది. దీంతో బ్యాంక్‌లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు బోక్కలు స్వల్పంగా ఊపిరిపిల్చుకున్నారు. సుమారు మూడు నెలల క్రితం గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మరికొన్ని ప్రాంతాల్లో సహకార శాఖ అధికారులు 51వ సెక్షన్ దర్యాప్తులో ప్రభుత్వం గుర్తించిన బోక్కలపై కేసులు నమోదు చేశారు. పోలీసులు అరెస్ట్ చేస్తారని సుమారు మూడు నెలల నుంచి వారు తెరమరుగయ్యారు. ప్రధానంగా సుమారు 20 మంది అధికారులు, ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా కోర్టు ద్వారా ముందస్తు బెయిల్‌కు ప్రయత్నించారు. హైకోర్టులో రెండు నెలల నుంచి అనేక సార్లు వాయిదా పడింది. హైకోర్టులో అవకాశాలు లేవని, సుప్రీం కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని ఆంధ్రా ప్యారిస్‌కు చెందిన కీలక అధికారి, తెలంగాణలో ఉంటున్న విశ్రాంత కీలక అధికారి భావించారు. ఈ మేరకు సుప్రీం కోర్టుకు వెళ్లే ఖర్చుల కోసం బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో భిన్న స్వరాలు వినిపించాయి. ఈ దశలో కొందరికి బుధవారం హైకోర్టులో ముందస్తు బెయిల్ వచ్చింది. ప్రధానంగా అధికారులు, ఉద్యోగులు ఊపిరిపిల్చుకున్నారు. ఎట్టకేలకు మూడు నెలల తరువాత అధికారులు, ఉద్యోగుల్లోని కొంతమంది విధులకు హాజరు కావడానికి అవకాశం లభించింది.

వృద్ధ కళాకారులు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

● డీపీఆర్వో నరసింహారావు సూచన

గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెన్షన్ పొందుతున్న వృద్ధ కళాకారులు రెన్యూవల్ కోసం లైఫ్ సర్టిఫికెట్లను ఈ నెల 11వ తేదీలోపు అందజేయాలని జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకుడు పీ నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే లైఫ్ సర్టిఫికెట్లు అందించిన వారు మళ్లీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గడువు తేదీలోపు సర్టిఫికెట్లు అందించని వారి పెన్షన్లు రెన్యువల్ కావని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రంలోని బ్రాడీపేట 4/17వ లైనులో ఉన్న డీపీఆర్వో కార్యాలయంలో 11వ తేదీలోపు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని సూచించారు.

నూతన సాంకేతిక అంశాలపై విద్యార్థులు దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న ఆచార్య వెంకటరామన్

గుంటూరు(విద్య), జనవరి 3: మారుతున్న నూతన సాంకేతిక అంశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని రోచెస్టర్ విశ్వవిద్యాలయం(అమెరికా) అధ్యాపకుడు ఆచార్య పి వెంకటరామన్ అన్నారు. అమరావతిలోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన ఒప్పంద సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక అంశాలు పంచుకునేందుకే విట్ అమరావతి, రోచెస్టర్ వర్శిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుందన్నారు. పరిశోధన, కరిక్యులం, స్టూడెంట్ ఎక్స్ఛేంజి వంటి అంశాలపై దృష్టిసారిస్తామన్నారు. కార్యక్రమంలో విట్ రిజిస్ట్రార్ సీఎల్వీ శివకుమార్, విసి శుభాకర్, డాక్టర్ జయంతి వెంకటరామన్ పాల్గొన్నారు.

హెల్త్ వర్సిటీ అకడమిక్ సెనేట్‌కు సుందరాచారి

● నామినేట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



ప్రొఫెసర్ సుందరాచారి

గుంటూరు (మెడికల్), జనవరి 3: ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అకడమిక్ సెనేట్ సభ్యుడిగా గుంటూరు ప్రభుత్వాస్పత్రి న్యూరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీ సుందరాచారిని ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారు. ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అకడమిక్ సెనేట్‌లో మొత్తం ఐదుగురు ప్రొఫెసర్లు సభ్యులుగా ఉంటారు. వీరిలో ఒకరిని యునానీ విభాగం నుంచి, మిగిలిన నలుగురిని అల్లోపతి విభాగం నుంచి ఎంపిక చేస్తారు. వర్శిటీ నూతన అకడమిక్ సెనేట్ కమిటీని ప్రభుత్వం బుధవారం నియమించింది. సెనేట్ సభ్యులుగా డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి (గుంటూరు జీజీహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీ ఎస్‌పీఎం ప్రొఫెసర్ బీ దేవి మాధవి (విశాఖపట్నం), మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రేడియో డయోగ్నొసిస్ విభాగాధిపతి ప్రొఫెసర్ చావర్ల లక్ష్మణరావు (విజయనగరం), మైక్రోబయాలజీ ప్రొఫెసర్ ఏ సురేఖ (కర్నూలు జీజీహెచ్), డాక్టర్ అబ్దుల్ హక్ యునానీ మెడికల్ కాలేజీ (కర్నూలు) ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మహబూబ్ బాషాను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం తరపున వైద్య విద్య, పారా మెడికల్ కోర్సులకు సంబంధించిన విద్యాపరమైన అంశాల్లో సెనేట్ సభ్యులు సలహాలు, సూచనలు అందజేస్తారు. విద్యాపరమైన అంశాల్లో మార్పులు, చేర్పులు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు. తమ విభాగాల్లో వీరంతా చక్కటి అకడమిక్ సేవలు అందించడంతో సెనేట్ సభ్యులుగా ఎంపికయ్యారు.

వంటగ్యాసు పంపిణీదార్ల ఎంపికకు ఆన్‌లైన్ డ్రా

● కలెక్టరేట్‌లో స్విచ్ నొక్కి ప్రారంభించిన కలెక్టర్ శశిధర్



ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్‌షిప్‌లకు కంప్యూటరైజ్‌డ్ డ్రా తీస్తున్న కలెక్టర్ కోన శశిధర్, పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల, జేసీ కృతిక శుక్లా

గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లో వంటగ్యాస్ (ఎల్పీజీ) డిస్ట్రిబ్యూటర్‌షిప్‌లను ప్రారంభించేందుకు ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ముందుకొచ్చాయి. డిస్ట్రిబ్యూటర్ల ఎంపికలో పారదర్శకమైన విధానాన్ని తీసుకొచ్చాయి. గతంలో వలే సిఫార్సులు, ముడుపుల స్వీకరణ విధానానికి స్వస్తి చెప్పి కంప్యూటరైజ్‌డ్ ఆన్‌లైన్ డ్రా ద్వారా డీలర్ల ఎంపికకు శ్రీకారం చుట్టాయి.

బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో మూడు జిల్లాలకు సంబంధించిన 22 గ్రామాల్లో డీలర్‌షిప్‌లను ఎంపిక చేసేందుకు పెట్రోలియం గ్యాస్ కంపెనీలు డ్రా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ కోన శశిధర్ పాల్గొనగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి, జాయింట్ కలెక్టర్ కృతిక శుక్లా, డీఎస్‌ఓ ఈ చిట్టిబాబు, గ్యాస్ కంపెనీల డీజీఎంలు మీరా నాయర్, ఖాద్రి హాజరయ్యారు. పొందుగల, తాడ్వాయి, చేజర్ల, తంగెడ, అడుగులపాడు, వెలగపూడి, పచ్చల వెంకటాపురం, బండిపాలెం, చినగొల్లపాలెం, పుట్రేల, ఊటుకూరు, గొల్లపల్లి, అడవుల దీవి, కారుమంచి, కొల్లేటి కోట, మొర్సుమిల్లి, ఉరివి కొప్పుకొండ, కోటపాడు, వేమిడిపల్లి, సోమవరం గ్రామాల్లో డీలర్‌షిప్‌లకు డ్రా జరిగింది.

తొలుత డీజీఎం మీరా నాయర్ డ్రా విధానాన్ని అర్హులైన దరఖాస్తుదారులకు తెలియజేశారు. డ్రా ఎలా జరుగుతుందనేది డెమో ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో గ్యాస్ డీలర్‌షిప్‌లు పొందాలంటే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పలుకుబడి, అక్కడి గ్యాస్ కంపెనీల యాజమాన్యాలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నూతనమైన పారదర్శక విధానానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. అవినీతికి తావు లేకుండా పని చేయాలని సీఎం పదేపదే చెబుతోన్నారని, దానిని గ్యాస్ కంపెనీలు కూడా పాటిస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. మొత్తం 257 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రాగా వాటిల్లో 230 మంది అర్హత సాధించారు. ఇంటర్నెట్ పరంగా ఎలాంటి అక్రమాలు జరగకుండా బాధ్యతలు ఎన్ఐసీకి కేటాయించామని కలెక్టర్ తెలిపారు. మొదటి ప్రాధాన్యం స్థానిక నివాసికి, ఆ తర్వాత మండలం, జిల్లా వాసులకు ఉంటుందన్నారు.

పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నప్పుడు వంట గ్యాస్ కోసం 22 కిలోమీటర్ల దూరం స్కూటర్‌పై వెళ్లి రావాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అలాంటి నేడు గ్యాస్ కంపెనీలు మారుమూల గ్రామాలకు వచ్చి డీలర్‌షిప్‌లు ఏర్పాటు చేస్తోన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అప్పట్లో తన తండ్రికి కేంద్ర మంత్రి తెలిసినప్పటికీ తాను గ్యాస్ డీలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకొంటే రాలేదని, తొలి నుంచీ ఈ విధానం పారదర్శకంగానే ఉందన్నారు.

తెలుగు భాషకు పూర్వ వైభవం తథ్యం

● ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఇంద్రగంటి శ్రీకాంత శర్మ తదితరులు

గుంటూరు (సాంస్కృతికం), జనవరి 3: తెలుగుభాషకు త్వరలో పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం అన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకొప్పరపు కవుల సాహితీ సర్వస్వం గ్రంథావిష్కరణ సభ జరిగింది. సభకు సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్‌వీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అవధానం వంటి సాహిత్య ప్రక్రియలను ఆదరించిన రోజునే తెలుగు భాష అభివృద్ధి చెందుతుందన్నారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో తెలుగువారే సంస్కృతీ సంప్రదాయాలను రక్షిస్తున్నారన్నారు. అటువంటి పరిస్థితి నేడు మనకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా కొప్పరపు కవుల విశేష ప్రతిభ గురించి తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. తెలుగు సాహిత్యం గొప్ప సంపద అనీ, దాని గురించి తెలుసుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్య సంపదను నేటి తరానికి చేరేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నేటి సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంగ్లీషు మాధ్యమంలోనే విద్యాభ్యాసం చేయిస్తూ తెలుగు భాష కీర్తిని దిగజారుస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అనతి కాలంలో తెలుగు భాషోద్యమం జరిగి తెలుగు భాష వెలుగొందుతుందని చెప్పారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంత శర్మ మాట్లాడుతూ ఒక రచయిత రచనలు ముందు తరానికి తెలియడానికి ఆ కుటుంబ సభ్యులు కానీ, శిష్యులు కానీ బాధ్యత వహించాలన్నారు. తెలుగు సాహిత్యంలో అష్టావధానం గొప్ప సాహిత్య ప్రక్రియ అనీ, ఆ ప్రక్రియలో వెలుగొందిన మహనీయులు కొప్పరపు కవులనీ ప్రశంసించారు. కొప్పరపు కవుల కవన వైభవానికి వారి అనర్గళ ధారణ, ఛందస్సుపై పట్టు, ఆసుధార వేషధారణ, వాక్చాతుర్యంతో సీస పద్యాలను రచించిన గొప్ప కవులన్నారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న కేంద్రీయ విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం మాట్లాడుతూ ఉక్తి చమత్కారంతో పద్య రచన చేసిన దిట్టలు కొప్పరపు కవులన్నారు. పద ప్రయోగం, విభిన్న రీతిలో రచనలు చేసిన విశిష్ట కవులు కొప్పరపు కవులన్నారు. వారి ప్రతిభా పాండిత్యాలు యుగళ రూపమన్నారు. సభలో కొప్పరపు కవుల కళాపీఠం వ్యవస్థాపకులు మా శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంస్థ వ్యవస్థాపకులు స్వరాజ బాలచందర్ ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త డి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం సంస్కృతి నిర్వహించిన నాటక రచన పోటీల్లో తృతీయ బహుమతి రూ.15 వేలు పొందిన తెగారం నాటకం ప్రదర్శించారు. మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ సమాజాన్ని జాగృతి చేసిన నాటకమిది. పెద్దింటి అశోక్‌కుమార్ రచనకు డాక్టర్ మల్లేష్ బలాష్ట్ దర్శకత్వం వహించారు.

అర్బన్‌లో 40 డ్రైవర్ హోంగార్డు పోస్టుల భర్తీ

● పెరేడ్ గ్రౌండ్‌లో 8-10 తేదీల్లో దరఖాస్తు చేయాలి

● అర్బన్ ఎస్పీ విజయరావు వెల్లడి

గుంటూరు, జనవరి 3: అర్బన్ జిల్లా పరిధిలో 40 మంది డ్రైవర్ హోంగార్డుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. హోంగార్డ్స్ నియామకం బీ కేటగిరిలో జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 8 నుంచి 10వ తేదీ మధ్య పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు పెరేడ్ గ్రౌండ్‌లోని కౌంటర్‌లో దరఖాస్తులు అందించాలన్నారు. అభ్యర్థులు రూ.25 డీడీని ఎస్పీ, గుంటూరు అర్బన్ జిల్లా పేరుతో ఎస్‌బీఐలో చెల్లుబాటు అయ్యేలా తీసి దరఖాస్తు పొందాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత పత్రాలను జత చేసి 10న సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలన్నారు.

అర్హతలు ఇవీ ...

హోంగార్డు పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు భారత పౌరులై ఉండి, 2018 జనవరి 1 నాటికి వయసు 18 ఏళ్ల నిండి 50 ఏళ్ల లోపు ఉండాలి. 1968 జనవరి 1 నుంచి 1999 డిసెంబర్ 31లోపు జన్మించి ఉండాలి. అభ్యర్థులు గుంటూరు అర్బన్ జిల్లా వారై ఉండాలి. గుంటూరు నగరంతో పాటు నల్లపాడు, మేడికొండూరు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు చెందిన వారై ఉండాలి. అభ్యర్థులు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 160 సెంటీమీటర్ల ఎత్తు, సత్ ప్రవర్తన కలిగి, ఆరోగ్య వంతులై ఉండాలి. హెవీ మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. విద్యార్హత, జనన, స్థానికత, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు, మూడు పాస్‌పోర్ట్ ఫొటోలతో ఆయా నకళ్లను దరఖాస్తుతో జత చేయాలి. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అందజేయాలి. అర్హత కలిగిన అభ్యర్థులకు తదుపరి నియామక ప్రక్రియ వివరాలు తెలియజేస్తారు.

చీడపీడలను నివారించగలిగారా?



సదస్సులో ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్

- పరిశోధనలతో రైతులకు ఒరిగిందేమిటి?
- ఆత్మహత్యల నివారణకు ప్రకృతి సేద్యమే శరణ్యం
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్



శిక్షణకు హాజరైన అధికారులు, ఉద్యోగులు, రైతులు

గుంటూరు, జనవరి 3(ఆంధ్రజ్యోతి): 'జాతీయ స్థాయిలో రూ. వేలకోట్లతో జరుగుతున్న వ్యవసాయ పరిశోధనల వల్ల రైతులకు జరిగిన మేలు ఏమిటి? ఈ ఏడాది పింక్ బోల్‌వామ్‌తో పత్తి రైతులు దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున నష్టపోయారు.. రెండేళ్ల నుంచి పింక్ బోల్‌వామ్ వస్తోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలు, కార్పొరేట్ సంస్థలు దీనిని ఎందుకు నివారించలేకపోయాయి' అని పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ ప్రశ్నించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ప్రకృతి సేద్యం శిక్షణ తరగతులు నాలుగోరోజు బుధవారం కొనసాగాయి. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యల ఘటనలను అరికట్టాలంటే ప్రకృతి సేద్యమే శరణ్యమన్నారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులు ఎక్కడా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు లేవని పేర్కొన్నారు.

వ్యర్థాలు దగ్ధం చేయడం తగదు

భూమిపై ఉండే వివిధ రకాల వ్యర్థాలను దగ్ధం చేయడం మయసభలో ద్రౌపది వస్త్రాపరహణంతో సుభాష్ పాలేకర్ పోల్చారు. వస్త్రాపరహణం చేసే దుశ్శాసనులుగా ప్రభుత్వాలను పరిగణించారు. ఈ జాబితా నుంచి సీఎం చంద్రబాబును మినహాయిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వం ముందుగానే మేల్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వమే ఈ విధానాన్ని ప్రోత్సహించడం వలన 4-5 ఏళ్లలోనే ప్రపంచమంతా ఏపీ వైపు చూసే దశ వస్తుందన్నారు. భూమిపై ఉండే వ్యర్థాలను దగ్ధం చేయకుండా, అక్కడే కలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి. దీని వల్ల భూమిలో పోషక పదార్థాలు పెరిగి మొక్కలకు మేలు జరుగుతాయని పాలేకర్ వివరించారు.

పర్యావరణానికి మేలు

ప్రకృతి సేద్యం పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం వల్ల ఆర్థికంగా నష్టపోవడమేకాకుండా వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గుతున్నట్లు చెప్పారు. పెట్టుబడి లేని సేద్యం వల్ల రైతులు ఆర్థికంగా ఎదుగుతారని రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు సూచించారు. ప్రధానంగా ఆవుల వలనే ఇది సాధ్యమన్నారు. జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో పెట్టుబడి లేని సేద్యంపై దృష్టి పెట్టామన్నారు. మారిషస్ హైకమిషనర్ జగదీష్ ప్రకాశ్ మాట్లాడుతూ సుభాష్ పాలేకర్ విధానాల వల్ల తమ దేశం ఎంతో అభివృద్ధి చెందినట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్, గుంటూరు డీఎల్‌పీవో సుబ్రమ్మణ్యం పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న ఐటీ ఉద్యోగులు




శిక్షణలో జీరో బడ్జెట్ సిబ్బంది...



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న జేసీ-2 ముంగా, వ్యవసాయ అధికారులు

ప్రకృతి సేద్యమే సరైన సమాధానం

- మారిషస్ హై కమిషనర్ జగదీష్ ప్రకాష్



గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా పొంచి ఉన్న ఆహార కొరత నివారణకు ప్రకృతి సేద్యమే సరైన సమాధానమని మారిషస్ హైకమిషనర్ జగదీష్ ప్రకాష్ పేర్కొన్నారు. ప్రకృతి సేద్యం శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్న ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ప్రకృతిసేద్యంతో రైతులకు, వినియోగదారులకు, భూమికి మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి సేద్యాన్ని మారిషస్‌లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించటం హర్షణీయమన్నారు. దేశీయ ఆవుల జాతులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రకృతి సేద్యంలో అంతర పంటల విధానం వల్ల రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు. అయితే పండిన పంటను మార్కెటింగ్ చేయటంలో రైతులకు సరైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల క్రితం రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రకృతి సేద్యం చేస్తున్న పొలాలను పరిశీలించామని ఆయన తెలిపారు. అక్కడి అరటి చెట్ల మధ్యలో బూడిద గుమ్మడి సాగుచేశారు... అయితే, విరగ పండిన బూడిద గుమ్మడిని మార్కెటింగ్ చేసుకోలేక వృథాగా పారపోస్తుండడాన్ని గమనించామన్నారు. ఉత్తర భారతదేశంలో బూడిద గుమ్మడితో తయారు చేసే స్వీట్స్‌కు గిరాకీ ఉంది... కానీ రైతులకు మార్కెటింగ్ చేసుకోలేక ఉత్పత్తులను వృథాగా పారపోస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాల్సి ఉందని జగదీష్ ప్రకాష్ అన్నారు.

ఆవులను సబ్సిడీ కింద ఇవ్వాలి

రైతుల ప్రయోజనాల కోసం ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు ఎలాగైతే సబ్సిడీలో అందజేస్తున్నారో అలాగే రైతులకు ఆవులను సబ్సిడి కింద ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రకృతి సేద్యానికి అవసరమైన నాటు విత్తనాల కొరత ఎక్కువగా ఉంది. అందుకే ప్రభుత్వం ముందుగా కొన్ని గ్రామాలను గుర్తించి నాటు విత్తన కర్మాగారాలుగా మారిస్తే ప్రకృతి సేద్యంకు కావల్సిన విత్తన కొరత తీరుతుంది. దీంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.



- యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చైర్మన్, రైతునేస్తం ఫౌండేషన్

వ్యవసాయంలో ఆనందం ఉంది

నేను, నా భర్త ఇద్దరం ఐటీ రంగంలో ఉన్నాం. జీవితం అంతా బాగానే ఉంది. కాని తినే ఆహారంపై ఆభద్రత. ఈ పరిస్థితుల్లో ఇంటర్నెట్‌లో పాలేకర్ ప్రసంగాలను చూసి స్ఫూర్తి పొందాం. అందుకే ఈ తరగతులకు హాజరయ్యా. మొదట నేను కొంత భూమి తీసుకొని వ్యవసాయం చేస్తా. లాభసాటిగా ఉంటే తర్వాత నా భర్తతో కలిసి పెద్దఎత్తున వ్యవసాయం చేస్తా.



- జ్యోతి, ఐటీ ప్రొఫెషనల్, హైదరాబాద్

భవిష్యత్తులో వ్యవసాయం చేస్తా...

నా మిత్రులు చాలామంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను వదిలేసి భూమి కొనుగోలు చేసి ప్రకృతి సేద్యం చేస్తున్నారు. మూడు నాలుగు సంవత్సరాల్లో వెనక్కి వస్తారనకున్నా కాని వారు చాలా సంతృప్తిగా జీవనం సాగిస్తున్నారు. వారి స్థితిగతులను చాలా దగ్గరగా చూశా. అలాంటి వారి జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి. నేను నా సాఫ్ట్‌వేర్ కంపెనీని వదిలేసి ప్రకృతి వ్యవసాయం చేద్దామనుకుంటున్నా. పాలేకర్ ప్రకృతి సేద్యం తరగతులకు హాజరై వ్యవసాయ పద్ధతులను నేర్చుకుంటున్నా. భవిష్యత్తులో వ్యవసాయం చేస్తా.



- లికిత్, ఐటీ కంపెనీ యజమాని

ఏఎన్‌యూలో 60 పోస్టులు

- నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి నోటిఫికేషన్
- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 25 వరకు గడువు
- పూర్తి చేసిన దరఖాస్తులు 30 లోగా అందజేయాలి

ఏఎన్‌యూ, జనవరి 3: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి వర్సిటీ అధికారులు గురువారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను గురువారం నుంచి ఈనెల 25వ తేదీ లోపు పూర్తిచేయాల్సి ఉంటుంది. పూర్తిచేసిన ఆన్‌లైన్ దరఖాస్తులను, అకనాలెడ్జ్‌మెంట్, రిజిస్ట్రేషన్ ఫీజులను డౌన్‌లోడ్ చేసి వర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ లోగా అందజేయాలి. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గతేడాది విడుదల చేసిన జీవో 41 ప్రకారం మొత్తం 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రోస్టర్ పాయింట్లను నిర్ణయించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు గతంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 6 లోగా విశ్వవిద్యాలయాలలో నోటిఫికేషన్ జారీచేయాలనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏఎన్‌యూ ముందస్తుగా ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ జారీచేస్తున్నారు. ఆర్ట్స్ గ్రూపుల్లో -26, సైన్స్ గ్రూపుల్లో -22, ఇంజనీరింగ్ గ్రూపులో -11, పరిశోధనా కేంద్రాల్లో -1 వంతున పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

ప్రభుత్వం సూచించిన మేరకు స్క్రీనింగ్ టెస్టులో రెండు పేపర్లు, అభ్యర్థులు రాయాల్సి ఉంటుంది. పేపర్-1లో 120 మార్కులు, పేపర్ -2లో 180 మార్కులు ఉంటాయి. అబ్జెక్టివ్ విధానంలో జరిగే పరీక్ష పేపర్-1 రెండు గంటలు, పేపర్- 2 మూడు గంటలు వ్యవధిలో పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలు ప్రతి తప్పు జవాబుకు 1/3 వంతు నెగిటివ్ మార్కులు ఉంటాయి. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టుల్లో అర్హత సాధించిన అభ్యర్థులు ఓరల్ ఇంటర్వ్యూలకు ఓసీ అభ్యర్థులు 40 శాతం, బీసీ అభ్యర్థులు 35శాతం, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు 30 శాతం అర్హత మార్కులను సాధించాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూల నిర్వహణ బాధ్యతను వర్సిటీలే తీసుకోనున్నాయి. స్క్రీనింగ్ టెస్టు బాధ్యతను విశ్వవిద్యాలయం లేదా ఏదైనా ఏజెన్సీకి అప్పగించే అవకాశం ఉంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీల వివరాలు

ఆర్ట్స్ గ్రూపులో... కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్-4, ఎకనామిక్స్ -5, ఇంగ్లీష్ -2, లా -3, పొలిటికల్ సైన్స్ - 3, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -4, రూరల్ డెవలప్‌మెంట్ -1, తెలుగు ఓరియంటల్ లాంగ్వేజెస్ -4 వంతున పోస్టులు ఉన్నాయి.

సైన్స్ గ్రూపులో..

బయోటెక్నాలజీ -4, బోటనీ అండ్ మైక్రో బయాలజీ -4, కెమిస్ట్రీ -2, జియాలజీ -2, మ్యాథమెటిక్స్ -3, ఫార్మసీ -2, ఫిజిక్స్ -1, స్టాటిస్టిక్స్ -1, యునిక్ -1, జువాలజీ -2 పోస్టులు

ఇంజనీరింగ్ గ్రూపులో...

ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్‌లో 1, సివిల్ ఇంజనీరింగ్ -2, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ -3, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) -2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ -1, మెకానికల్ ఇంజనీరింగ్ -2, పరిశోధనా కేంద్రాల గ్రూపులో సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజం -1 వంతున పోస్టులు ఉన్నాయి. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www.sche.ap.gov.in నుంచి పొందవలసి ఉంది.

రహదార్ల గ్రావెల్ కోసం
సీఆర్‌డీఏ కమిషనర్ పరిశీలన



లేమల్లెలో గ్రావెల్ నిల్వలను తెలుసుకుంటున్న సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్

అమరావతి, జనవరి 3: రాజధాని నిర్మాణంలో రహదారుల ఏర్పాటుకు అవసరమైన గ్రావెల్‌ను సమకూర్చేందుకు సీఆర్‌డీఏ పరిధిలోని కర్లపూడి, లేమల్లె ప్రాంతాల్లోని కొండ దిగువన ఉన్న భూములను బుధవారం సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ స్వయంగా పరిశీలించారు. కర్లపూడి నుంచి చావపాడు వరకు ఉన్న కొండచుట్టూ 750 మీటర్ల పరిధిలో గ్రావెల్ అందుబాటులో ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించడంతో కమిషనర్ శ్రీధర్, సీఆర్‌డీఏ డైరక్టర్ చెన్నకేశవులు, అదనపు కమిషనర్ శ్రీనివాసులు, షణ్ముగన్‌లు గ్రావెల్ నిల్వలు ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. వీరి వెంట అమరావతి తహసీల్దార్ భాస్కరరావు ఉన్నారు.



సీఐ కాశీనాథ్‌కు ఫిర్యాదు చేస్తున్న న్యాయవాదులు తదితరులు

బదరీనాథ్‌బాబు చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- దుర్గగుడిలో పూజలపై విచారణ జరిపించాలి
- పోలీసులకు తొలి ఫిర్యాదు

విజయవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడి అంతరాలయంలో గతనెల 26వ తేదీ అర్ధరాత్రి జరిగిన భైరవి పూజ విషయంలో ఆలయ ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. దుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్రపతి సతీమణి వస్తున్నందున ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేయడం కోసం అర్ధరాత్రి కార్యక్రమాన్ని నిర్వహించామని చెబుతున్నప్పటికీ, వారి ఉద్దేశం వేరుగా ఉందన్నది స్పష్టమవుతోంది. ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబుతో పాటు ఆయన వదిన మనవడు సుజన్, పిన్నికొడుకు పార్థసారథి అలియాస్ రాజ, ఆలయ అర్చకుడి బంధువు ప్రణవ్ మొత్తం నలుగురితోపాటు మరో ముగ్గురు సిబ్బంది ఆ రోజున ఆలయంలో తంతును నడిపించినట్టు తెలుస్తోంది. పోలీసులు సుమోటోగా స్వీకరించి చేపట్టిన ప్రాథమిక విచారణలో రాత్రి పూజలు జరిగినట్టు చెప్పారు కానీ, ఏ పూజ అన్నది చెప్పలేకపోతున్నారని తేలింది. అయితే పోలీసు విచారణలో తామంతా బదరీనాథ్‌బాబు పిలిస్తే వచ్చామని, ఏదో పూజ ఉంది రమ్మని పిలిపించారని కూడా స్పష్టంచేశారు. తమకు ఏమీ తెలియదని తొలుత బుకాయించినప్పటికీ చివరికి పూజలు జరిగినట్టు అంగీకరించారు. తాము అలంకారం మాత్రమే చేశామని, పూజలు నిర్వహించిందెవరో తమకు తెలియదని స్పష్టం చేశారు. ఆ రోజు అక్కడ రెగ్యులర్‌గా ఉండే సిబ్బందిని బయటకు పంపించినట్టు కూడా పోలీసుల విచారణలో తేలింది. రెగ్యులర్‌గా ఉండే ఎస్‌పీఎఫ్ పోలీసులు మాత్రమే అక్కడ ఉండడం గమనార్హం!

ప్రత్యేక పూజలపై విచారణ జరిపించాలి

దుర్గగుడిలో అర్ధరాత్రి పూజలపై బుధవారం తొలిసారిగా వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సీఐ దాసరి కాశీనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. గుడిలో అర్ధరాత్రి పూజ ఆగమానికి విరుద్ధమని, భైరవి పూజలు పరిచయం ఉన్నవారే చేయాల్సి ఉంటుందని, దీనికి భారీ వ్యయయమవుతుంది, దీని వెనుక ఎవరు ఉన్నారో విచారణ చేయించి దర్యాప్తు చేయించాలని ధర్మ ప్రచార సమితి నాయకులు ఏలేశ్వరపు జగన్మోహనరాజు, బ్రాహ్మణ సంఘం నాయకులు కొప్పరపు బలరామ్, న్యాయవాదులు కోటంరాజు వెంకటేష్ శర్మ, అన్నవరపు వెంకటేశ్వరరావు, కొణిజేటి రమేష్, కొనకళ్ళ విద్యాధరరావు తదితరులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

దర్యాప్తు చేస్తాం

డిసెంబరు 26వ తేదీ అర్ధరాత్రి ఘటనపై ఇద్దరు న్యాయవాదులతో పాటు మరికొందరు కలిసి మొదటిసారిగా ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు ఆధారంగా విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి వారిచ్చే ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తాం. భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లకుండా సున్నితమైన ఈ అంశంపై జాగ్రత్తగా విచారణ చేయాల్సి ఉంది. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటాం.

- సీఐ కాశీనాథ్

అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞానికి
సర్వం సిద్ధం



యజ్ఞశాలలో సిద్ధమైన యజ్ఞ కుండములు



సేదతీరుతున్న దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు



పేర్లు నమోదు చేసుకుంటున్న భక్తులు



ఏర్పాట్ల పర్యవేక్షకులు బ్రిజ్‌మోహన్‌గౌడ్

మంగళగిరి రూరల్, జనవరి 3: మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో ఈ నెల 5వ తేదీ నుంచి జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞానికి సర్వం సిద్ధం చేసినట్లు పర్యవేక్షకులు బ్రిజ్‌మోహన్‌గౌడ్ తెలిపారు. హరిద్వార్ నుంచి వచ్చి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న బ్రిజ్‌మోహన్‌గౌడ్ బుధవారం వివరాలు వెల్లడించారు. వాతావరణ కాలుష్యాన్ని పోగొట్టి దేశాన్ని సమర్థమంతం, శక్తిమంతం, సుసంపన్నం చేయడంతో పాటు, నవ్యాంధ్ర సుభిక్షంగా ఉండి బాలారిష్టాలను తట్టుకుని అభివృద్ధి పథంలో పయనించాలని చేస్తున్న గొప్ప ఆధ్యాత్మిక ప్రయోగం అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ 11 వేల కలశాల శోభాయాత్రతో ప్రారంభమయ్యే అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం 8వ తేదీ మహా పూర్ణాహుతితో పూర్తవుతుందని తెలిపారు. హరిద్వార్ నుంచి ప్రముఖ పూజారి పరమానంద్ ద్వివేది, పండిట్ గాయత్రి కిషోర్, 20 మంది పురోహితుల బృందం యజ్ఞశాలకు చేరుకున్నారని హిమాలయ ప్రదర్శిని బాగా జరుగుతుందన్నారు. యజ్ఞ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని 2500మంది కార్యకర్తలు ఇప్పటికే చేరుకున్నారని తెలిపారు. ఇంగ్లండ్, అమెరికా, రష్యా, నేపాల్ నుంచి గాయత్రి సాధకులు యజ్ఞశాలకు ఇప్పటికే విచ్చేశారని, దేశంలోని 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. మాతా భాగవతీదేవి భోజనాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఏడు ఎకరాల్లో ఆవాసం ఏర్పాటు చేశామన్నారు. జాతి, మత, కుల, లింగ భేదాలు పాటించని విశ్వగాయత్రి పరివార్ మహాసమ్మేళనం దిగ్విజయంగా జరిగేందుకు అందరూ సహకరించాలని, ఈ యజ్ఞంలో అందరు పాల్గొనవచ్చని బ్రిజ్‌మోహన్‌గౌడ్ తెలిపారు.

వీవీఐటీలో స్మార్ట్ ఐడియా బూట్ క్యాంప్

పెదకాకాని, జనవరి 3 : వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంట్రిప్రిన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ఐ2ఈఈ), అమెరికా, బోస్టన్‌కు చెందిన నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీల సంయుక్త సహకారంతో స్మార్ట్ ఐడియా కంటెస్ట్ నిర్వహించామని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో బుధవారం వీవీఐటీలో నిర్వహించిన ఈ పోటీలలో 50 కళాశాలలకు చెందిన 287 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్మార్ట్ ఐడియా కంటెస్ట్‌ను డిసెంబరు 18వ తేదీన విజయవాడలో నిర్వహించగా రాష్ట్ర వ్యాప్తంగా 67 కళాశాలల నుంచి 434 మంది విద్యార్థుల ఐడియాలు (కన్స్యూమర్ సర్వీసెస్, డీప్‌టెక్, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ రంగాలకు చెందిన) ఎంపికయ్యాయి. విద్యార్థుల వినూత్న ఆలోచనలను జనవరి 5వ తేదీ వరకు స్వీకరిస్తారు. ఆ ఐడియాలలోని వినూత్నతను, ఆచరణీయతను గమనించి వాటిలోని కొన్ని ప్రాజెక్టులను జనవరి 9వ తేదీన ఎంపిక చేస్తారు. ఎంపికైన వారు జనవరి 10వ తేదీన శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, తిరుపతిలో విద్యార్థుల, అధ్యాపకుల సమక్షంలో జరిగే 3 నిముషాల స్మార్ట్ ఐడియా పిచ్‌లో పాల్గొంటారు. విజేతలకు రూ.5 లక్షల బహుమతిని అందిస్తారు. స్మార్ట్ ఐడియా బూట్ క్యాంప్ నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ, ఎంట్రిప్రిన్యూర్‌షిప్ సలహాదారు కృష్ణ నంగేగడ్డ తిరుపతి నుంచి ఆన్‌లైన్‌లో విద్యార్థులతో మాట్లాడుతూ భారతీయ విద్యార్థులు వ్యవస్థాపక సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి తగు శిక్షణ ఇవ్వడం ద్వారా విజయవంతమైన ఎంట్రిప్రిన్యూర్స్‌గా తీర్చిదిద్దవచ్చన్నారు. కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ స్మార్ట్ ఐడియా బూట్ క్యాంప్ విద్యార్థులలోని వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, స్మార్ట్ ఐడియా కంటెస్ట్ కో ఆర్డినేటర్ కేవీఎస్ సోముశేఖర్, ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతికి 448 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

● రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు ● అందుబాటులో రిజర్వేషన్ కౌంటర్‌లు ● ఆర్ఎం శ్రీహరి

గుంటూరు, జనవరి 3: రాబోయే మూడు రోజుల సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. పండుగ రద్దీకి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు రీజియన్ వ్యాప్తంగా 448 బస్సులను ఏర్పాటు చేస్తోంది. రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి ఆధ్వర్యంలో ఇప్పటికే రీజియన్ వ్యాప్తంగా డిపోల వారీగా అదనపు బస్సులను సిద్ధం చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ప్రయాణీకులు ముందస్తు టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు బుధవారం నుంచే రిజర్వేషన్‌లు చేసుకునే అవకాశం కల్పించారు. హైదరాబాద్‌కు 350, బెంగళూరుకు 45, చెన్నైకు 70, విశాఖపట్నం మూడు, తిరుపతి ఐదు సర్వీసులు, నెల్లూరు రెండు, కడప రెండు, కర్నూలు రెండు, నంద్యాల ఒక సర్వీసును సిద్ధం చేసినట్లు ఆర్ఎం శ్రీహరి పేర్కొన్నారు. పండుగకు జిల్లాకు వచ్చే ప్రయాణీకుల కోసం ఈనెల 10తేదీ నుంచే రీజియన్‌కు వచ్చే దూర ప్రాంతాలకు బస్సులను పంపిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి గుంటూరు వచ్చేందుకు 330 సర్వీసులు, బెంగళూరు నుంచి గుంటూరుకు 40, చెన్నై నుంచి గుంటూరుకు మరో 60 సర్వీసులు ఏర్పాటు చేశామని అన్నారు. మొత్తం 448 బస్సులను ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేశామన్నారు. అంతేగాక ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులను సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు.



ఆర్ఎం శ్రీహరి

అందుబాటులో రిజర్వేషన్ కౌంటర్‌లు.....

సంక్రాంతి శెలవులకు ఊళ్ళకు వెళ్ళే ప్రయాణికుల కోసం ముందస్తుగా టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఎన్‌టిఆర్ బస్టాండ్‌తో పాటు బస్టాండ్‌లలో కౌంటర్‌లలో రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. అలాగే ఆర్టీసీ అధీకృత డీలర్ల వద్ద కూడా టికెట్ బుక్ చేసుకోవచ్చని ఆర్ఎం శ్రీహరి సూచించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ **గుంటూరులో** Global Plaza, నరసరావుపేటలో Vision Solutions ఆఫీస్ నందు కొత్తవారికి P/F Time అవకాశాలు కలవు. Q: Any Degree, Age: 20+. Ph: 9618681833, 9492939816
AJG-443200

➾ **నకరికల్లులోని టివియస్ షోరూమ్** నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Qulf: Inter ఆపైన. సంప్రః 90106 66299
AJG-442505

➾ **Wanted DTP Operator:** Exp.in Pagemaker, Tel, Eng, Hindi Typing. Own, Two Wheeler Maxmuller Education. Inner Ring Road, Guntur. Ph: 9494161313, 7358335826
AJG-443363

➾ **గుంటూరు ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్, పంప్ గర్ల్స్, సూపర్ వైజర్లు పంప్ క్యాషియర్లు కావలెను. సంప్రః 8686308734, 8074546302
AJG-443050

➾ **కంప్యూటర్ మీద స్పీడ్‌గా** టైప్ చెయ్యగల ఇద్దరు లేడి టైపిస్టులు జయ డయాగ్నోస్టిక్ సెంటర్ గుంటూరులో పని చేయుటకు కావలెను. జీ-6000/- పైన, సంప్ర: 9885690107
AJG-442700

➾ **7th- డిగ్రీ పాస్/ఫెయిల్ ఐన 39 మంది** స్త్రీ/పు కావలెను. జీ.రూ॥ 9500/-+ కమీషన్ + ఫ్రీరూమ్. సంప్రః 26 సం॥లోపు వారు: సింధూప్రమోషన్స్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 93985 40342
IMP-12308

➾ **ప్రముఖ MNC కంపెనీలో** పనిచేయుటకు RTD ఎంప్లాయిస్ & హౌస్ వైఫ్స్ కావలెను. అర్హత: ఇంటర్ Age: 30 సం॥లు. ఫోన్: 7799010111
RK-557

➾ **గుంటూరు అరండల్‌పేట 12/3** అభిన్ డిజిటల్ స్టూడియో నందు పనిచేయుటకు వీడియో మిక్సింగ్ చేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్రః 8522984888
AJG-443039

➾ **శ్రీరామ సిటీ యూనియన్ ఫైనాన్స్ తెనాలి** బ్రాంచి నందు రికవరీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (యువకులు) కావలెను. Q: ఎదైనా డిగ్రీ, 29 సం॥లోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇన్ సెంటివ్స్, TA+DA (ఇంటర్వ్యూ: 10 to 5) సంప్ర : 7995385207, 8978380064
AJG-448083

➾ **గుంటూరులో ఉన్న ప్లాజా** సొల్యూషన్స్‌లో నూతన అవకాశం కలవు. రోజు 2 గ॥ల వర్క్ ఆఫీస్ నందు సంప్రదించగలరు. అ: ఏదైనా డిగ్రీ. ఫోన్: 9030513151, 9441747935
AJG-443174

➾ **పిడుగురాళ్ళ హెచ్‌పి. గ్యాస్ ఆఫీసు నందు** గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేయుటకు బాయ్స్ కావలెను. మరియు డోర్ టు డోర్ తిరిగి గ్యాస్ తనిఖీ చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10వ తరగతి. ఫోన్: 9014106777
AJG-436724

➾ **ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు** బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931
AJY-438657

➾ **Govt. Reg.** గల SRBMC సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన 26 సం॥ లోపు యువకులకు ఉచిత శిక్షణలో స్టైఫండ్ 8000+రూం ఫ్రీ. పర్మినెంట్ చేసి 20,000/- సంపాదన+బైకు సదుపాయం. సెల్ : 9121976459
AJC-439680

➾ **A.P. Govt. Reg** గల Indian H.R.B.M.C. కంపెనీ నందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th to డిగ్రీ P/F అయిన 18 -26 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణ లో స్టైఫండ్ 7000+ ఫ్రీ రూం. శిక్షణ అనంతరం పర్మినెంటు చేసి 20,000 సంపాదన + బైక్ సదుపాయం కలదు. Cont : 9515153289
AJC-439686

➾ **ప్రభుత్వంచే గుర్తించబడిన** AP G.S.T. గల SHRA సంస్థ నందు AM. BMలుగా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అయిన 28 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణ, శిక్షణ లో 6500 to 8000, శిక్షణ అనంతరం 25,000+బైక్ సదుపాయం రూం ఫ్రీ. Cont : 9000449325
AJC-439683

➾ **కేంద్ర ప్రభుత్వ ఆర్మీ, నేవి,** BSF, CRPF, రైల్వే పోలీస్ స్త్రీ / పు 100% శిక్షణతో ఉద్యోగం పొందండి. అ : 8th - డిగ్రీ, జీ : 23000/-లు (ట్రైనింగ్‌లో హాస్టల్) మార్గదర్శి డిఫెన్స్ అకాడమి, హన్మకొండ, వరంగల్. సంప్ర : 9502535428
AJW-961

➾ **రూం ఫ్రీ, ఫీజులు లేని ఉద్యోగాలు** క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో జాబ్ చేయుటకు స్త్రీ / పు.లు కావలెను. Q. 10th to డిగ్రీ, సంప్ర : 95508 99147
AJB-885

➾ **Urgently Required** MBA Graduates with 2years experience in sales of PVC pipes and water tanks Contact: 9866503905, send CV to: pennapolymers@gmail.com
AJH-5282

డిజిటల్ ఇండియా పేమెంట్స్ లిమిటెడ్

➾ **RBL Bank Cash Points (ఆధార్ పేమెంట్స్)** ను జిల్లాలో ప్రతి గ్రామంలో స్థాపించి నిర్వహించుటకు మండల స్థాయి డిస్ట్రిబ్యూటర్‌లు, Agents కావలెను. ఫోన్: 7729997365, 6281175762
AJG-443359

స్థలం అమ్మకము

1016 చ॥గ॥ల కమర్షియల్ స్థలం అమ్మకము

➾ **గుంటూరు సిటీ నందు పొన్నూరు రోడ్‌లో,** శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఎదురు 1016 చ॥గ॥ల స్థలం షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార సముదాయాలకు, కార్ బైక్ షోరూమ్‌లకు అనువైన కమర్షియల్ స్థలం, మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 8అ॥ల కాంక్రీట్ ప్రహరీ, 3ఫేస్ కరెంట్,వాటర్ బోరు, డస్ట్ ఫుల్లింగ్ రెండు కల్వర్టు ర్యాంపులు, రెండు పెద్ద గేట్లతో, అమ్మకానికి కలదు. ఫోన్: 9573268961, 8186814894
AJG-443034

FLAT FOR SALE

➾ **గుంటూరు విద్యానగర్ 1వ లైను** Exten వైశ్యా బ్యాంక్ కాలనీ 3వ లైనులో నూతన Super Lexuary 3BHK, 3 Flats (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకము. ఫోన్: 7702688899
RK-554

➾ **గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన** 1250 SFT గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగిన Bank లోన్ మరియు తీయని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ & డెవలపర్స్. ఫోన్: 9346441024
RK-523

గోల్డ్ ఫైనాన్స్

➾ సంప్ర॥ **7093920022,** బంగారం బ్యాంకు లలో, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.
AJG-443045

➾ సంప్ర॥ సెల్ : **99515 29962** బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్
AJB-442415

➾ **బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్** సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : 99487 05090, 91605 55654
AJB-442453

➾ **బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సెల్ : 95813 29448
AJB-442410

➾ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సంప్ర॥ 9573944799
AJG-GNT1

➾ **బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 91606 90477
AJB-442476

➾ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421
AJO-433414

ఎడ్యుకేషన్

➾ **జనవరి 18కే డిగ్రీ (Dis) తో ఆంధ్రా** యూనివర్శిటీ One Sitting/ పూర్వవిద్య లేకుండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Tech లను ఒకే సం॥లో ఇంటర్ 10th ల పాస్‌తో పొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య. ఫోన్: 9346446079
AJG-443043

➾ **డాక్టర్ కోర్సు: ఇంటర్** Bipc పాసైన వారికి ఫిజియోథెరఫి, డాక్టర్ కోర్సు (BPT,MPT) గుంటూరు కుగ్లర్ కాలేజి నందు సీట్లు కలవు. ఫోన్: 9959129755, 8712100333
AJG-442596

పోయినవి

➾ **కోట వెంకట సుబ్బారావు** S/o రామయ్య గారి తాలూకు Doc. No: 1742/1981 చీరాల నందు రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ ఒరిజినల్స్ 03-01-185 Inner Ring Road న సినిప్లెక్స్ దగ్గర జిరాక్సు తీసుకొని వచ్చుచున్నపుడు పోయినవి. కావున పైన తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంటు ఎవరికైన దొరికిన యెడల ఈ దిగువన వారికి అందజేయగలరు. కోట శ్రీనివాసరావు, గుంటూరు. ఫోన్: 9848367705
AJG-443362

బహిరంగ ప్రకటన

➾ **మా క్లయింటు గుంటూరు టౌన్,** చౌత్రాసెంటర్, డి.నెం. 77-5-337 వాస్తవ్యురాలు విమలాదేవి వారి వల్ల సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ ఆస్తులను గుంటూరు టౌన్, కన్నావారితోట వాస్తవ్యులు నూనె వెంకటేశ్వరరావు మరియు వెంకట నాగరత్నమ్మల విక్రయ దస్తావేజు నెం. 4721/1987 మరియు 4722/1987 ద్వారా క్రయం పొంది సదరు ఆస్థిని సర్వ హక్కులతో అనుభవించున్నంతలో, ది.10-12-2017న సదరు ఒరిజినల్ దస్తావేజులను జిరాక్స్ నిమిత్తము ఇంటి నుంచి తీసుకొని వస్తుండగా మార్గమధ్యములో పూల మార్కెట్ వద్ద పోయినట్లుగా గ్రహించినాను, తదుపరి ఆ ప్రాంతములో ఎంత వెతికినను దొరికియుండనందున ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికి యుండిన యెడల మా క్లయింటుకు గాని మాకు గాని తెలియపరచగలరు.
AJG-443364

మ్యారేజ్ సర్వీసెస్

➾ **సప్తపది మ్యారేజెస్ వారి ఆహ్వానం** జిల్లాలోని అన్ని కులముల మీడియేటర్స్ మరియు తల్లి, తండ్రులు మీ పిల్లల ప్రొఫైల్స్‌తో రండి మీకు కావల్సిన ప్రొఫైల్స్ సెలక్ట్ చేసుకోండి, 9/1 అరండల్‌పేట గుంటూరు. ఫోన్: 7680902457, 9494470164
RK-555

➾ **మధువర్షిణి మ్యారేజ్ బ్యూరో:** గత 15 సం॥ల నుండి అన్ని కులముల వారికి నమ్మకంగా 1వ, 2వ వివాహ సంబందాలు కుదుర్చుచున్న సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు(టీచర్), ఒంగోలు, 93921 92193
AJO-433516

ఆయుర్వేద వైద్యం

➾ **అల్సర్ పేగుపూత** ఎంత తీవ్రంగా ఉన్నఆపరేషన్ లేకుండా తగ్గించబడును వారం రోజులు మందు ఉచితం డా॥ V.R.K మూర్తి B-26 SVN కాలనీ మెయిన్ రోడ్ గుంటూరు. ఫోన్: 9290018792
AA-512

సినిమా ఛాన్స్

➾ **మా బ్యానర్‌లో నిర్మిస్తున్న** వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238
AJI-15934

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



రంగులు వేయండి

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.కొంగ
2.CRANE
3 बगुला

పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. పార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్ లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు





చుక్కలు కలపండి

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD


జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : ఉయ్యాల

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..





బొమ్మ గీయండి

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యూబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

మల్లవరం చెరువకు టెయిల్‌పాండ్ డ్యాం నీరు

● నీటమునిగిన పొలాలు, విద్యుత్ స్తంభాలు ● భయాందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు




గ్రామానికి చేరువలో టెయిల్‌పాండ్ జలాశయం నీరు.. నీటమునిగిన పత్తి పొలాన్ని చూపుతున్న రైతు

రెంటచింతల, జనవరి 3: కృష్ణానదిపై సత్రశాల వద్ద నిర్మించిన టెయిల్ పాండ్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుతుండడంతో నీరు మల్లవరం గ్రామ పొలిమేరల్లోకి చేరింది. దీంతో గ్రామస్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పంట పొలాలు నీట మునిగాయి. ముఖ్యంగా పత్తి పొలాల నిండా నీరు చేరింది. విద్యుత్ స్తంభాలు నీట మునిగాయి.ఇంకో మీటర్ మేర నీరు రిజర్వాయర్‌లోకి వస్తే ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలంలో ఎలా ఉంటుందోనన్న భయాందోళన లు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా గ్రామ పొలిమేరల్లోకి నీరు రావడంతో రాత్రికి రాత్రి గ్రామస్తులను ఖాళీ చేయించి జెట్టిపాలెంకు తరలించారు. ఈ విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విజన్ ఉన్న ఏకైక సీఎం చంద్రబాబు

● పలనాడుకు గోదావరి జలాలు..
● ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న మాణిక్య వరప్రసాద్

దుర్గి, జనవరి 3: రాష్ట్రాభివృద్ధికి విజన్‌తో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రపంచస్థాయి టెక్నాలజీతో రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయించేందుకు సీఎం అహర్నిశలు పాటుపడుతున్నారని ప్రశంసించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన దుర్గి మిర్చి యార్డు ఏర్పాటుకు బీజం వేసింది తానేనని గుర్తు చేశారు. గురజాల కేంద్రంగా పల్నాడును జిల్లాగా చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. పల్నాడు ప్రాంత ప్రజలు భూములు అమ్ముకోవద్దని, నదుల అనుసంధానంతో భవిష్యత్‌లో గోదావరి జలాలు ఇక్కడకు వస్తాయని, భూముల ధర కూడా పదిరెట్లు పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 125 సీట్లు సాధించి మళ్లీ అధికారంలోకి వస్తుందని మాణిక్య వరప్రసాద్ జోస్యం చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు, రైతు రథం పథకం కింద ట్రాక్టర్లను లాంఛనంగా పంపిణీ చేశారు. డిప్యూటీ కలెక్టర్ ఏసురత్నం అధ్యక్షతన జరిగిన ఈ సభలో టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, పార్టీ నేతలు యేచూరి రవి, శెట్టిపల్లి యలమంద, జడ్పీటీసీ కొనకంచి హైమావతి, ఎంపీపీ హసీబాయి, ఉపాధ్యక్షురాలు భీమా లక్ష్మీకుమారి, ఎంపీటీసీ పగడాల గోపాల్, సర్పంచ్ నక్కన బోయిన వెంకటేశ్వర్లు, స్పెషలాఫీసర్ పులి శ్రీనివాస్, జన్మభూమి డివిజనల్ అబ్జర్వర్ నాగేశ్వరరావు, ఎంపీడీవో అజ్మీరాదేవిక, ఎంఈవో గాదె రామకృష్ణారావు, పలువురు అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఓబులేశునిపల్లెలో జరిగిన జన్మభూమి గ్రామసభలో తహసీల్దారు శివన్నారాయణమూర్తి, టీడీపీ నేత మునుగోటి రామలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవతో కార్పొరేట్ వైద్యం

● శాసన మండలి విప్ ఎంఏ షరీఫ్



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంఏ షరీఫ్

నరసరావుపేట, జనవరి 3 : ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే 1,044 రకాల వ్యాధులకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందజేస్తోందని శాసన మండలి విప్ ఎంఏ షరీఫ్ అన్నారు. పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో నిర్వహించిన 3, 4, 5 వార్డుల జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం ఏడాదికి రూ.3,934 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ వార్డులలో 788 మందికి పింఛన్లు, 124 డ్వాక్రా సంఘాలకు పసుపు, కుంకుమ కింద రూ.78.90 లక్షలు, ఆయా సంఘాలకు రూ.3.12 కోట్లు రుణాలు పంపిణీ చేసినట్టు ఆయన వివరించారు. సభలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణంలో రూ.300 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు జరుగుతున్నాయన్నారు. 6, 7, 8 వార్డులలో నిర్వహించిన జన్మభూమి సభల్లో మునిసిపల్ కమిషనర్ భానుప్రతాప్, మునిసిపల్ ఇంజనీరు జి.వెంకటేశ్వరరావు, డీఈ శివరామకృష్ణ, టీపీవో ఎస్.సాంబయ్య, మునిసిపల్ మేనేజర్ శర్మ, ఆర్‌వో ఏ.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు షేక్ మస్తాన్‌వలి, డి.నాగేంద్రం, లాం సోమయ్య, గేరా అగస్టీన్, షేక్ అబ్దుల్ సత్తార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సభలో వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. వైద్యారోగ్య శిబిరాన్ని నిర్వహించారు.

ఆరు పళ్ల విభాగంలో సత్తాచాటిన కృష్ణా ఎడ్లు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో రెండు రోజుల నుంచి జరుగుతున్న ఎద్దుల బండలాగుడు పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన ఆరుపళ్ల విభాగం పోటీల్లో కృష్ణా ఘంటసాలకు చెందిన మేకా కృష్ణమోహన్, వేమూరి మౌర్యచంద్రలకు చెందిన ఎడ్ల జత సత్తాచాటి విజేతగా నిలిచాయి. బండను 4723.2 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని గెలుచుకున్నాయి. ప్రకాశం జిల్లా టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావు, టెక్కిలి తేజశ్విని ఎడ్లు ద్వితీయ, కృష్ణా జిల్లా గన్నవరం మండలం యడ్లపల్లికి చెందిన చిలకపాటి రాజీవ్ ఎడ్ల జత తృతీయ, గుంటూరుకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు, కృష్ణా జిల్లా డోకిపర్రుకు చెందిన బొందలపాటి కోటేశ్వరరావుల ఎడ్లు నాలుగు, గుంటూరు జిల్లా రాజుపాలెం గ్రామానికి చెందిన దగ్గుపాటి అనిల్‌కుమార్ చౌదరి ఎడ్లు ఐదో స్థానంలో నిలిచాయి. పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే శివరాంలు ప్రారంభించారు. నూతలపాటి పరమేశ్వరరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ భాగ్యారావు పాల్గొన్నారు.

రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ధన్యజీవి

● పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ సభలో మంత్రి ఆనందబాబు



పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు

తెనాలి టౌన్, జనవరి 3 : ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. స్థానిక మారీసుపేట ఓవర్ బ్రిడ్జి వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తదితరులతో కలిసి ఆయన బుధవారం ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ నేడు కుట్రలు కుతంత్రాలతో రాష్ట్ర విభజన జరిగి నానా ఇబ్బందులు పడుతున్నామని, అమరజీవి స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ తెలుగు జాతిలో పుట్టిన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో కూడా పేదలు ఉన్నారని, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా పేదలకు కొంత ఆర్థిక సాయం అందే అవకాశం ఉందన్నారు. ఆర్యవైశ్యులు టీడీపీ తోనే ఉన్నారని అన్నారు. అనంతరం అతిథులను ఆర్యవైశ్య సంఘం ప్రతనిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్తమాసు హేమశ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు, కొత్తమాసు వెంకటమల్లికార్జునరావు, పెండేల సుబ్బారావు, కొల్లిపర శ్రీనివాసరావు, సత్యనారాయణశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లోకి వెళ్లేముందు ఫిర్యాదులన్నీ పరిష్కరించాలి

● మున్సిపల్ అధికారులకు డీఎంఏ కన్నబాబు ఆదేశం



మున్సిపాలిటీకి వచ్చిన ఫిర్యాదులు పరిశీలిస్తున్న కన్నబాబు

చిలకలూరిపేట టౌన్, జనవరి 3 : వార్డుల్లో జన్మభూమి-మాఊరు సభలకు వెళ్లేముందు ఆయా వార్డుల పరిధిలోని ఆర్థికేతర ఫిర్యాదులన్నీ పరిష్కరించాలని డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(డీఎంఏ) కె.కన్నబాబు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో జన్మభూమి సభలకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులకు కారణాలను కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. ఇతర శాఖల ఫిర్యాదులు ఆయా శాఖలకు పంపించాలని సూచించారు. ఫిర్యాదులు పరిష్కారం కాకుంటే దానికి గల కారణాలు, ఫిర్యాదుదారునికి ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు. సభల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సంబంధిత నోడల్ ఆఫీసర్లు సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి మున్సిపాలిటీకి 9 అంశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలని మార్కులు కేటాయించామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి పౌరుడితో పురసేవా యాప్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. స్వచ్ఛతకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజూ వస్తున్న ఫిర్యాదులను కూడా ఆన్‌లైన్ చేసి, వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో కమిషనర్ నామా కనకారావు, అధికారులు పాల్గొన్నారు.

తపాల బీమా ఏజెంట్ల నియామకానికి ఇంటర్వ్యూలు

తెనాలి కొత్తపేట, జనవరి 3 : తెనాలి డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా బీమా, డైరెక్టు ఏజెంట్లుగా కమిషన్ ప్రాతిపదికన పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు 8వ తేదీ ఉదయం 11 గంటలకు తెనాలిలోని తపాల ప్రాంగణంలో జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని పోస్టల్ సూపరింటెండెంట్ హరికృష్ణప్రసాద్ తెలిపారు. జనాభా 500 కన్నా తక్కువ పరిధిలోని వారు 10వ తరగతి, 5 వేలకు మించి జనాభా ఉన్న పరిధిలోని వారు 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని చెప్పారు. వివరాలకు 995967358లో సంప్రదించాలన్నారు.

సెయింట్ జాన్స్ విద్యార్థికి బంగారు పతకం

తెనాలి కొత్తపేట, జనవరి 3 : ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్రం, భార్, భూటాన్, శ్రీరామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నాజరుపేట సెయింట్ జాన్స్ పాఠశాల పదో తరగతి విద్యార్థి నాగఅరవింద్ తెలుగు విభాగంలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించినట్లు రామచంద్రమిషన్ వ్యాస సమన్వయకర్త రమాదేవి బుధవారం తెలిపారు. కంటికి కనపించని దానిని హృదయం గుర్తిస్తుంది అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో నాగఅరవింద్ ప్రతిభ చూపి బంగారు పతకానికి ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఆటలు దోహదం : ఎంఈవో

దాచేపల్లి, జనవరి 3: ఆటలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడతాయని ఎంఈవో గోపాలరావు అన్నారు. బుధవారం మండలంలోని గామాలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ , ముగ్గులు, ఫొటోల ప్రదర్శనం, ఆడపిల్లలకు నృత్యాలు, పాటల పోటీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ప్రతిభను చాటడంతో అందకీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చడమడ వెంకటేశ్వర్లు, సుంకర కృష్ణమూర్తి, చిమటా వెంకట్రావ్, సోము వెంకటరమణారావు తదితరులు పాల్గొన్నారు.


భవ్య ఫ్యాక్టరీ సమీపంలోని మలుపులు


తంగెడ గ్రామం వద్ద ఉన్న మలుపు

ప్రాణాంతకమైన మలుపులు.. కానరాని సూచిక బోర్డులు

దాచేపల్లి, జనవరి 3: రహదారులపై పరిధిని మించిన వేగంతో ప్రయాణం చేయడంతో వాహన చోదకుల ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయి. దాచేపల్లి నుంచి తంగెడ కృష్ణానది వరకు రెండు లైన్ల, అద్దంకి నుంచి మేదరమెట్ల వరకు నాలుగు వరుసల, దాచేపల్లి నుంచి మాచర్లకు రెండు లైన్ల రహదారులు నిర్మించారు. కానీ, ఎస్, యూ టర్నింగ్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటుచేయలేదు. దాంతో వాహనదారులు మలుపుల వద్ద వేగం తగ్గించలేక ప్రమాదం బారిన పడుతున్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఇకనైనా అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

త్వరలో చంద్రన్న పెళ్లి కానుక

- జన్మభూమి సభలో నేతల వెల్లడి


భట్టువారిపల్లెలో స్కాలర్‌షిప్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు

కారంపూడి, జనవరి 3: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వివాహ కానుకగా రూ.50 వేలను రెండు విడతలుగా త్వరలో అందజేయనున్నట్టు ఎంపీపీ రామావత్ నాగులునాయక్, జడ్పీటీసీ వలపా బాలస్వామి తెలిపారు. మండలంలోని భట్టువారిపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి సర్పంచ్ పయ్యావుల సోమయ్య అధ్యక్షత వహించారు. ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ బీసీలకు మాత్రం రూ.30వేలు అంజేస్తారన్నారు. పెళ్లి కుమార్తెకు 18ఏళ్లు, పెళ్లికుమారుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. లగ్నప్రతిక రాసిన రోజున సగం, పెళ్లిరోజున మరో సగం అకౌంట్‌లో జమపడతాయన్నారు. కులాంతర వివాహం చేసుకున్నా ఈ పథకం వర్తిస్తుందన్నారు. వికలాంగులను వివాహం చేసుకుంటే లక్ష రూపాయల నగదు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంపీడీవో కె.హీరాలాల్ మాట్లాడుతూ, ఒక సాధికార మిత్ర ద్వారా 35 కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. అనంతరం రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్నబీమా, పింఛన్లు, సంక్రాంతి కానుక అందజేశారు.

మండలంలోని గాదెవారిపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి సర్పంచ్ దోర్నాల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని ఈవోపీఆర్డీ బత్తుల శంకరరావు చదివి వినిపించారు. టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యాక్షుడు పంగులూరి అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలలో మొదటి కాన్పు అయిన మహిళకు రూ.6వేలను ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ప్రసవించిన మహిళకు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నగదు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రకృతిపరంగా తయారుచేసిన తినుబండారాలను ఉప ఎంపీపీ వీరాంజనేయులు, మాజీ ఉప ఎంపీపీ పుల్లయ్య అందరికి పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్జీలు స్వీకరించారు. గ్రామసభలో తహసీల్దార్ లక్ష్మీప్రసూన, ఎంఈవో కె.వేరయ్యచౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఉన్నం లక్ష్మీనారాయణ,సాక్షర భారతి కో ఆర్డినేటర్ కె.సుబ్బారావు, ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, పీఆర్ఏఈ శ్రీలత, తెలుగు యువత గోళ్ల సురేష్, ఉపాధిహామీ, వెలుగు పథకం అధికారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పథకాలు

- జన్మభూమితో ఎంతో మేలు
- ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనంద్

పిడుగురాళ్ల టౌన్, జనవరి 3: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే చేర్చేందుకు ప్రతి అధికారి పనిచేస్తున్నారని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనందకుమార్ అన్నారు. తుమ్మలచెరువు, వీరాపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు ఐదో విడత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనందకుమార్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోను అభివృద్ధి కనపడే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మునగా నిమ్మయ్య మాట్లాడుతూ, నియెజకవర్గంలో గడిచిన మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. ఎంపీపీ చంద్రమ్మ మాట్లాడుతూ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎంపీడీవో పాండు, ప్రత్యేక అధికారి మధు జన్మభూమి లక్ష్యాలను వివరించారు. వీరాపురం జన్మభూమిలో తహసీల్దార్ రవిబాబు మాట్లాడుతూ, అర్హులను గుర్తించి, రేషన్ కార్డులు, పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. సభల్లో ఆర్డీవో మురళి, సర్పంచ్‌లు సత్యావతి, కుమారి, మేకల సాంబశివరావు, వరప్రసాదు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.


తుమ్మలచెరువు గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న శామ్యూల్ ఆనందకుమార్, ఆర్డీవో మురళి, ఎంపీపీ చంద్రమ్మ తదితరులు

అభివృద్ధికి సహకరించండి : చైర్‌పర్సన్

పిడుగురాళ్ల టౌన్, జనవరి 3: పిడుగురాళ్ల పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని చైర్‌పర్సన్ హైమవతి అన్నారు. బుధవారం 2,3,4 వార్డుల్లో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టణం అభివృద్ధిలో వెనకపడిందని, టీడీపీ పాలనలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కమిషనర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని పట్టణాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించాలన్నారు. అనంతరం పలువురికి రేషన్‌కార్డుల పంపిణీ చంద్రన్న భీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రత్నాకరరావు, భవనాశి యల్లారావు, వైద్యాధికారులు శ్యామలా, వెంకటరెడ్డి, సయ్యద్ అమీర్ అలీ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

పిడుగురాళ్ల టౌన్, మాచవరం, జనవరి 3: పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లోని జానపాడు, వేమవరం హైస్కూల్ విద్యార్థులకు బుధవారం చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను అభివృద్ధి కమిటీ చైర్మన్ రామ్మూర్తి, హెచ్‌ఎమ్ నరసింహరావు, జడ్పీటీసీ లాలీబాయి అందజేశారు. కార్యక్రమాల్లో ఎస్ఎంసీ చైర్మన్‌శ్రీను, వడ్లమూడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ షేక్ మాబుసుభాని, హెచ్‌ఎం శివబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టి తీసుకురావాలి : మోహన్‌రావు

రాజుపాలెం, జనవరి 3: ప్రజలు సమస్యలను అధికారుల దృష్టి తీసుకురావాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్‌రావు అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతోందన్నారు. బుధవారం మండలంలోని రెడ్డిగూడెం, నెమలిపురిల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. మోహన్‌రావు మాట్లాడుతూ, అన్ని శాఖలకు చెందిన అధికారులు 2 నుంచి 11వ తేదీ వరకు మీ గ్రామాల్లో ఉంటారని, మీరు సమస్యలను వారి దృష్టికి తీసుకొస్తే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. గతంలో మాదిరి కాకుండా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని చెప్పారు. జన్మభూమి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. గ్రామ సభల్లో ఎంపీపీ నర్రా సంధ్యారాణి, మండల ప్రత్యేక అధికారి అమలకుమారి, తహసీల్దార్ నగేష్, ఎంపీడీవో రాజేష్, ఏఎంసీ చైర్మన్ భూజల చినవెంకటకోటయ్య, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ ప్రభుదాసు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాబూ రావు, సర్పంచ్‌లు సత్యం, అల్లాబి, ఎంపీటీసీ నాగుల్‌మీరా, గంగవరపు రామలక్ష్మణరావు, శనగపూల నరసింహారావు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావ్, మాజీ ఎంపీపీ గుత్త వెంకట్రావు, సీఆర్పీ కనదరపు మల్లికార్జునరావు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.


రెడ్డిగూడెం సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్‌రావు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

చంద్రన్న బీమా నగదు అందజేత

పిడుగురాళ్ల టౌన్, జనవరి 3: గుత్తికొండ గ్రామానికి చెందిన మీరాసాహెబ్ మృతిచెందడంతో భార్య జాన్‌బీకి చంద్రన్న బీమా కింద బుధవారం రూ.5వేలను అందజేశారు. వారిలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శివ, సుభాని, ఎంపీటీసీ దరియాబి, వెలుగు సీసీ రవి, బీమా మిత్ర నాగమణి, సైదాబి పాల్గొన్నారు.

రామాపురంలో...

రామాపురం(దాచేపల్లి), జనవరి 3: మండలంలోని రామాపురంలో బుధవారం అనారోగ్యంతో మృతిచెందిన ఆకూరి రామలింగారెడ్డి(41) కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు రూ.ఐదు వేలు అందజేశారు. వారిలో దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు చిట్టి, వేముల కోటిరెడ్డి, వీఓఏ ప్రమీల, ఓబీ నాగేశ్వరమ్మ, కనిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా మదర్సా వార్షికోత్సవం

బెల్లంకొండ, జనవరి 3: బెల్లంకొండలో బుధవారం మదర్సా మూడో వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలానా అబ్దుల్ రహీం హాజరై మాట్లాడుతూ, నిరుపేద ముస్లింల పిల్లల కోసం మదర్సాల ఏర్పాటు గర్వించదగ్గ విషయమన్నారు. ఈ మదర్సాలో 150మంది విద్యార్థులకు ఖురాన్‌ను నేర్పుతున్నారని ఆయన తెలిపారు. 8మంది చదువు పూర్తికావడంతో పట్టాలిచ్చామన్నారు. కార్యక్రమంలో హైదరాబాదు, నరసరావుపేట, పిడుగురాళ్ల, గుంటూరు, మదర్సాల మౌలానాలు, సర్పంచ్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.





పిల్లుట్ల గ్రామసభలో మహిళలకు డ్వాక్రా రుణాల మంజూరు పత్రాలు అందజేస్తున్న శామ్యూల్ ఆనందకుమార్ తదితరులు

చెన్నాయపాలెం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మం చౌదరి తదితరులు

సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకే 'జన్మభూమి'

మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనందకుమార్

మాచవరం, జనవరి 3: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరుపుతున్నట్టు రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ కమిషనర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనందకుమార్ తెలిపారు. మాచవరం మండలంలోని పిల్లుట్ల పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ నందిపాటి షర్మిళ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆనందకుమార్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకునేందుకే అధికారులను గ్రామాలకు పంపిస్తున్నారన్నారు. పిల్లుట్ల, చెన్నాయపాలెంలో జరిగిన గ్రామసభల్లో రేషన్‌కార్డు, డ్వాక్రా రుణాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరుపత్రాలు అందజేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేసి, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కత్తి సరోజిని, ఆర్డీవో మురళి, టీడీపీ మండల అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, నాయకులు దున్న కన్నయ్యచౌదరి, వై. రామారావు, బండ్ల నరసింహారావు, బి.అంజయ్య, మండల ప్రత్యేక అధికారి పాల్, హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం, తహసీల్దార్ మస్తాన్, ఎంపీడీవో రాంబాబు, శేషగిరిరావు పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5వ విడత జన్మభూమి గ్రామసభలను పురస్కరించుకొని మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో గురజాల ఆర్డీవో మురళి, మాచవరం ఎంపీడీవో రాంబాబు విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. బుధవారం పిల్లుట్ల గ్రామంలో జన్మభూమి కార్యక్రమానికి హాజరైన మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనందకుమార్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జి.వి.సి.కె ఆర్.ఓ. స్టేట్ ఈవో సూర్యనారాయణ, పలిశెట్టి హనుమంతరావు, బాహటం సత్యన్నారాయణరాజు, బడుగుల శ్రీను, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దతివ్వండి

● టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మం

సీఎం చంద్రబాబునాయుడు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ రకాల పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. జన్మభూమి కార్యక్రమానికి ప్రజలు మద్దతివ్వాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్య క్షుడు బ్రహ్మం చౌదరి అన్నారు. బుధవారం మండలంలోని చెన్నాయపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు ఏపీ రాజధాని అమరావతి వైపు చూసేలా నిర్మించేందుకు కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పాటుపడుతున్నారు. సభలో స్థానిక సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య, తహసీల్దార్ తుపాకుల మస్తాన్, మండల అధికార ప్రతినిధి జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండ్ల రమాదేవి నరసింహారావు, ఈవోపీఆర్డీ శేషగిరిరావు, హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీనగర్ గ్రామంలోని జన్మభూమి కార్యక్రమంకు హాజరైన అధికారులు

చుక్కల భూముల రైతులు సమాచారం ఇవ్వాలి : ఎంపీపీ

శ్రీనగర్, గామాలపాడు (దాచేపల్లి) : రామాపురం, శ్రీనగర్ గ్రామాల్లో చుక్కల భూముల రైతులు తహసీల్దార్ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని ఎంపీపీ అంబటి నవకుమార్, తహసీల్దార్ మల్లికార్జునరావు, డీటీ నెర్రూరాబాబు తెలిపారు. మండలంలోని గామాలపాడు, శ్రీనగర్ గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభలను అధికారులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ, గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం రేషన్ కార్డులు, దీపం గ్యాస్ కనెక్షన్లు, చంద్రన్నబీమా బాండ్లు, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. సభలో టీడీపీ సీనియర్ నాయకుడు కుర్రి శంకరరెడ్డి, సర్పంచ్‌లు హేమారామారావు, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మరియదాసు, మాశెట్టి పుల్లారావు, వేముల వినోద్‌రెడ్డి, తంగెళ్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ప్రజల సౌకర్యార్థమే గ్రామసభల ఏర్పాటు

● మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు



జన్మభూమి కార్యక్రమానికి హాజరైన మండలస్థాయి అధికారులు

బెల్లంకొండ, జనవరి 3: ప్రజల సౌకర్యార్థమే అధికారులు గ్రామసభలు జరుపుతున్నారని జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మన్నెసుల్తానుపాలెంలో జన్మభూమి సభ జరిగింది. పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గ్రామాల్లోని ప్రజల సౌకర్యార్థం అధికారులను గ్రామాలకు పంపించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారమార్గాన్ని చూపించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. టీడీపీ జిల్లా నాయకుడు అక్కల వెంటకరామిరెడ్డి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు ఇస్తున్న ఘనత తెలుగు దేశం ప్రభుత్వందే అన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సహకారంతో మారుమూల గ్రామాలకు సైతం సీసీ రోడ్లు, బెరల్ గ్రౌండ్ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో తహసీల్దార్ కుటుంబరావు, ఎంపీడీవో భ్రమరాంబ, విద్యుత్ ఏఈ నాయక్, ఏవో పావకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మున్ని, కుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, డాక్టర్ హనుమంతరావు, అక్కల బలరామిరెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో జీవాలకు టీకాలు



మండలంలోని భట్లువారిపల్లెలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా 4వందల గొర్రెలకు పశువైద్యాధికారులు వెంకటేశ్వర్లు, పద్మావతి, వెటర్నరీ అసిస్టెంట్ బ్రహ్మం టీకాలు వేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ పయ్యావుల సోమయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు. **(కారంపూడి)**

సామూహిక సీమంతాలు



మండలంలోని రెడ్డిగూడెం, నెమలిపూరి గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మన ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ నర్రా సంధ్యారాణి, మండల ప్రత్యేక అధికారి అమలకుమారి, ఐసీడీఎస్ అధికారి మాధురిలు గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. **(రాజుపాలెం)**

సావిత్రిబాయి పూలే జయంతి

పిడుగురాళ్ల టౌన్, దాచేపల్లి, బెల్లంకొండ, జనవరి 3: పిడుగురాళ్ల జడ్పీ పాఠశాలలో బుధవారం తొలి ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. హెచ్ఎం రామతులశమ్మ, ఉపాధ్యాయులు ఆయె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఆమె చేసిన సేవలను గుర్తుచేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దాచేపల్లి మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. మండలంలోని ఎస్టీయూ, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో సామాజిక న్యాయసమితి నాయకురాలు వేముల నాగేంద్రం, వట్టెపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, బండ్ల ప్రసాదరావు, పప్పుల పెరల్సన్, చెట్టిపోగు ఏసురత్నం, సోము వెంకటరమణారావు తదితరులు పాల్గొన్నారు. బెల్లంకొండలో ఎంఈవో రాజకుమారి, మరో ఇద్దరు మహిళలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిషోర్, నరసింహారావు, రంగారావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్ఎం రామతులశమ్మ, తదితరులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు(సాయంత్రం 6 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం: జనవరి 9, 10, 11, 19, 21, 22, 29, 30తేదీలు, ఫిబ్రవరి1 నుంచి మార్చి 31 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,

సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 5వ తేదీకి గురువారం జారీ చేస్తారు.

కాటేజీలు: మార్చి 1 నుంచి మార్చి 31వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు: సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

సామర్థ్యానికి చేరువలో రిజర్వాయర్



టెయిల్‌పాండ్

సత్రశాల(రెంటచింతల), జనవరి 3: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్ నీటితో కళకళలాడుతోంది. దాదాపుగా డ్యాం కెపాసిటీకి చేరువలో ఉన్నట్లు ధికారులు పేర్కొన్నారు. రిజర్వాయర్‌లో నీటి నిల్వ సామర్థ్యం 7.01 టీఎంసీలు కాగా బుధవారం సాయంత్రానికి 6.96 టీఎంసీలు నీరు నిల్వ వున్నట్లు ఎస్ఈ శేషారెడ్డి, డీఈ వై భీమదనరావు చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిని పూర్తిగా నిలిపి వేశామన్నారు. ఈ ప్రాజెక్టును రూ.1050 కోట్లతో నిర్మించారు. 20 క్రస్ట్‌గేట్లను ఏర్పాటు చేశారు.

10 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

విజయపురిసౌత్, జనవరి 3: ఈనెల 10 నుంచి స్థానిక జింఖానా గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గ్రౌండ్ కమిటీ బుధవారం తెలిపింది. ఉమ, సుదర్శన్‌ల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ టోర్నీలో ఆంధ్ర, తెలంగాణ క్రీడాకారులు పాల్గొనవచ్చన్నారు. మొదటి బహుమతి రూ.50 వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.25 వేల నగదుతోపాటు షీల్డ్‌ను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 8లోపు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 9494462400, 9490762990ను సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	89.00, 96.00, 106.00
చికెన్ విత్ స్కిన్	172.00
చికెన్ స్కిన్‌లెస్	182.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	86.00
రిటైల్ లైవ్	108.00
విత్‌స్కిన్	157.00
స్కిన్‌లెస్	178.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, జనవరి 3: జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 14 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-15, తెనాలి 31-15, మాచర్ల 32-15, బాపట్ల 30-17, నరసరావుపేట 31-14 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 3: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి గురువారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్‌ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-39, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-0, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-36, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-37, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-32 అని తెలిపారు.

సాగర్‌లో 540.50 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 3: నాగార్జున సాగర్ నీటిమట్టం బుధవారం నాటికి 540.50 అడుగులుంది. ఇది 189.37 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2200 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9072 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7089 క్యూసెక్కులు, డైవర్షన్ టన్నెల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్స్‌బుల్ పంపు ద్వారా 3358 క్యూసెక్కులు, లాసెస్ ద్వారా 143 క్యూసెక్కుల మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 21876 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 2479 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 869.70 అడుగులుంది. ఇది 140.31 టీఎంసీలకు సమానం.

పులిచింతలలో 5.44 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 3: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 5.44 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 309 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 2 వేల 247 క్యూసెక్కుల నీటిని స్లూయిజ్‌ల ద్వారా దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 3: కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 1016 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.2 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 766 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 50 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

52,041 టిక్కీల మిర్చి విక్రయం

గుంటూరు, జనవరి 3: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం 53,328 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 52,041 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 4,701 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో బుధవారం నాన్ ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్.334కి క్వింటాల్ ధర కనిష్టంగా రూ.1,600, గరిష్టంగా రూ.8,800, నెంబర్.5కు రూ.3,000, రూ.8,000, నెంబర్. 273కి రూ.5,200, రూ.8,600, నెంబర్ 341కి రూ.2,000, రూ.9,500 ధర లభించింది. నాన్ ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,000, రూ.10,000, బ్యాడిగికి రూ.2,400, రూ.9,800, దేవనూరు డీలక్స్‌కి రూ. 5,000, రూ.9,600, తెల్లకాయలు రూ.1000, రూ.5,000 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి రూ.3,000, రూ.8.300, నెంబర్.5కి రూ.3,800, రూ.8,800, నెంబర్. 273కి రూ.5,000,రూ.7,100, నెంబర్ 341కి రూ.4,000, రూ.9,000, సూపర్ 10కి రూ.6,300, రూ. 6,400 ధర లభించింది. ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ. 3,000, రూ. 9,300, బ్యాడిగికి రూ. 3,100, రూ. 8,700, దేవనూరు డీలక్స్‌కి రూ. 4,500, రూ. 9,000, తెల్లకాయలకు రూ.1,500, రూ.5,200 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి నిమ్మ మార్కెట్ ధరలు

తుళ్లూరు, జనవరి 3: రాయపూడి నిమ్మకాయల మార్కెట్ బుధవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ, లావురకం టిక్కీ రూ.550నుంచి 600 వరకు ఉంది. పండు కాయ, సన్నరకం రూ.400 నుంచి 450 వరకు ధరలు పలికాయి.

7న సిరి ధాన్య పంటల సాగుపై రైతులకు శిక్షణ

గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని రైతు శిక్షణ కేంద్రంలో ఈ నెల 7న ప్రకృతి వ్యవసాయ విధానంలో రబీలో సిరి ధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. రైతులు 0863-2286255, 9705383666, 9676797777కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

నేడు అత్తోటకు లోకేష్ రాక

▸▸ జన్మభూమి సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఆలపాటి



అత్తోటలో జన్మభూమి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, జనవరి 3: రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మండల పరిధిలోని అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరగనున్న జన్మభూమి సభకు హాజరవుతున్నట్లు సమాచారం రావటంతో జిల్లాస్థాయి అధికారులు, స్థానిక అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు. హైస్కూల్ అవరణను పరిశీలించారు. కిందిస్థాయి అధికారులకు, సిబ్బందికి ఏర్పాట్లపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. జన్మభూమి సభకు వచ్చే ఉన్నతస్థాయి అధికారులు, గ్రామస్థులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెనాలి శాసనసభ్యుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సాయంత్రం అత్తోట హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిపారు. అన్ని శాఖల సంబంధిత అధికారులతో మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమానికి అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు. ఏలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన యంత్ర పరికరాలు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన స్టాల్స్, వైద్యశిబిరాలు, ఆధార్ కార్డులు, మీసేవా సెంటర్, పౌష్టికాహారం, చంద్రన్న బీమా పథకం స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో డీపీవో డాక్టర్ జె. అరుణ, సీఈవో వి.నాగార్జునసాగర్, ఆర్డీవో నరసింహులు, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాదే కొండవీటి ఉత్సవాలు

● రూ.60 కోట్లతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం ● జన్మభూమి-మా ఊరు సభలో మంత్రి ప్రత్తిపాటి

చెంఘీజ్‌ఖాన్‌పేట (యడ్లపాడు), జనవరి 3 : ప్రపంచ పర్యాటక కేంద్రంగా కొండవీడుకోటను తీర్చిదిద్దుతున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చెంఘీజ్‌ఖాన్‌పేటలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో మంత్రి ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కొండవీడుకోట అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.60 కోట్లు కేటాయించారని చెప్పారు. ఘాట్‌రోడ్డు పనులు పూర్తికావచ్చాయని, ఈ ఏడాదే కొండవీడు ఉత్సవాలు జరిపి తీరుతామన్నారు. మెట్ల మార్గాన్ని రూ.1.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. చారిత్రక వెన్నముద్దల వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోని భక్తులతోపాటు, దేశం నలుమూల నుంచి భక్తులు దర్శించుకునేలా ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. అందుకు అవసరమైన అంచనాలు, ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించామన్నారు.



జన్మభూమి- మా ఊరు సభలో బాలింతలకు చీర, సారె అందజేస్తున్న మంత్రి ప్రత్తిపాటి

మహిళల అభ్యున్నతికి చంద్రబాబు కృషి

ప్రతి నిమిషం మహిళల అభ్యున్నతి గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు అని, డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి వారి సాధికారతకు కృషిచేశారని ప్రత్తిపాటి అన్నారు. అవినీతిపరులు, దొంగలు ఎన్ని అబద్ధాలు చెప్పినా మహిళలు చంద్రబాబు పక్షాన నిలవాలని ఆయన కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్, రేషన్, ఇళ్ళు అందిస్తున్నామన్నారు. తొలుత ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంత్రి ప్రత్తిపాటి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధాయులను సత్కరించారు. అనంతరం రేషన్‌కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీచేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు చీర సారెలను మంత్రి అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో జన్మభూమి-మా ఊరు డివిజన్ ప్రత్యేక అధికారిని హేమామునియప్ప, ఎంపీడీవో స్వరూపరాణి, తహసీల్దార్ రామాంజనేయులు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలోకం సత్యనారాయణ, ఉద్యాన యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు పోపూరి శివరామకృష్ణ, సర్పంచ్ చుండూరి పేరయ్య, ఉపసర్పంచ్ పూజల సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో ముందంజ

స్పీకర్ డాక్టర్ కోడెల

నరసరావుపేట రూరల్, జనవరి 3: ప్రజలు అధికారం ఇచ్చింది చలాయించడానికి కాదని, సేవ చేయడానికని ప్రభుత్వం చేసి చూపించిందని శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో బుధవారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ డాక్టర్ కోడెల మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో మొదటి స్థానంలో దూసుకుపోతుందని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా ఆర్థిక లోటులో సైతం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి వుందన్నారు. కేవలం రూ.15తో రూ.5 లక్షల ప్రమాద బీమాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హన్ పథకం కింద ప్రభుత్వం చేయూత నిచ్చిందని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను పాఠశాలకు పంపించటం, మొక్కలు నాటడం, కట్టుకున్న మరుగుదొడ్లువాడటం, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కొత్తగా ఇళ్ళు, రేషన్, పింఛన్ కావాల్సిన పేదలు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని విధంగా, ఆదర్శంగా తీసుకొనే విధంగా శ్మశాన వాటికలు, మరుగుదొడ్ల నిర్మాణంలో రికార్డు సృష్టించారన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. చంద్రన్న కానుకలు, కొత్త రేషన్ కార్డులు, పిల్లలకు ఉపకార వేతనాలు, పశువులకు వ్యాక్సిన్‌లు, గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో జి.శివప్రసాదరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గంగుల పెద్దిరెడ్డి, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, ఎంపీపీ కొమ్మాలపాటి

తెలుగు రాష్ట్రాల కవితల పోటీల్లో విజేతలు వీరే

బాపట్ల టౌన్, జనవరి 3: తెలుగు రాష్ట్రాల కవితల పోటీల్లో గెలుపొందిన విజేతల పేర్లను సాహితి భారతి ఉపాధ్యక్షుడు ఎం.మాల్యాద్రిరావు వెల్లడించారు. స్థానిక రామానుజకూటమిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలోని మేడ్చల్‌కు చెందిన శ్రీవాణి రచించిన అభ్యాసిని కవితకు ప్రథమ బహుమతి, గుంటూరుకు చెందిన తోటకూర పద్మావతి రచించిన ఓ యువత మేలుకో కవితకు ద్వితీయ బహుమతి, చిలకలూరిపేటకు చెందిన రామశెట్టి సుబ్రహ్మణ్యం రచించిన నేనే రాజు, నేనే మంత్రిని కవితకు తృతీయ బహుమతి పొందారు. ప్రత్యేక బహుమతులు యెనుమల సుందర్ (ఫిరంగిపురం), పింగళి భాగ్యలక్ష్మీ (గుంటూరు), రమణ (బాపట్ల), పి.సత్యనారాయణ (మరుప్రోలువారిపాలెం, బాపట్ల), సీహెచ్.మహేశ్వరరావు (పొన్నూరు), కె.శ్రావణి (గణపవరం), అయ్యన్న (సత్తెనపల్లి)లకు లభించాయి. వీరికి ఈనెల 27వ తేదీ సాయంత్రం రామానుజకూటమిలో జరిగే సాహిత్యసభలో బహుమతులు అందజేస్తారు. ఈ సభలో ప్రముఖ రంగస్థల నటులు ఊట్ల బుడ్డయ్యచౌదరి, కథా రచయిత శ్యామ్‌సుందర్, పౌరాణిక నటులు డి.ధర్మారావులను సన్మానించనున్నట్లు సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ తెలిపారు.

రాష్ట్రంలో సుభిక్ష పాలన

జన్మభూమి గ్రామసభలో మంత్రి ఆనందబాబు

చుండూరు, జనవరి 3: రాష్ట్రంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అవేమీ రాష్ట్ర ప్రజలకు తెలియనివ్వకుండా వారి అవసరాలను ప్రాధాన్యతాక్రమంలో తీర్చుకుంటూ వస్తున్న తెదేపా ప్రభుత్వం సుభిక్ష పాలనను అందిస్తున్నదని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. మండలంలోని వలివేరులో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన ప్రసంగించారు. ఈ తరుణంలో అన్నిటికీ అడ్డుతగులుతూ, ఆటంకాలు కలిగించే ప్రతిపక్ష పాత్ర అవసరం ఉందా అని ప్రశ్నించారు. సంతృప్తికరమైన పాలన సాగుతుందని సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. రూ.1300 కోట్లతో ఐదున్నర నెలల్లో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని డెల్టాలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం వల్ల పండిన ధాన్యంతో రాష్ట్రం ధాన్యాగారంగా మారిందన్నారు. రైతు కష్టాలను, సాగు సంక్షోభాన్ని నివారించేందుకు రూ.13 కోట్లతో అంగలకుదురు-దండమూడి రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. వలివేరు పరిధిలో సీసీ రోడ్డుగా నిర్మాణం జరుగుతుందని, సర్పంచ్ గాదె శివరామకృష్ణారెడ్డి కోరిన మీదట మరో రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు మాజీ అధ్యక్షుడు ప్రసాద్, కూచివూడి డీసీ అధ్యక్షులు కంఠంనేని రాహుల్, ఎల్లారెడ్డి, తహసీల్దార్ ఎడ్వర్డ్, ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీపీ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఈసీ వచ్చేసింది!

జిల్లాలో మొదటిసారిగా పిడుగురాళ్లలో జారీ

పిడుగురాళ్ల, జనవరి 3: రాష్ట్రప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రవేశ పెట్టిన ఉచిత ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్) అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోనే మొదటి ఉచిత ఈసీని బుధవారం పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జారీ చేశారు. వాస్తవానికి జనవరి 1 నుంచి ఉచిత ఈసీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సాంకేతికంగా నెలకొన్న సమస్యల వల్ల దరఖాస్తులు అప్‌లోడ్ చేయటం సాధ్యపడలేదు. దాంతో రిజిస్ట్రేషన్ శాఖలోని ఉన్నతాధికారులు ఈ పరిస్థితిపై మల్లగుల్లాలు పడ్డారు. ఎట్టకేలకు సాంకేతిక సమస్యలను అధిగమిస్తూ పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేష్‌బాబు ఉచిత ఈసీని ఆస్తిదారుడికి అందజేశారు. పిడుగురాళ్లకు చెందిన వ్యక్తి జిల్లాలోనే మొదట ఉచిత ఈసీని పొందారు.

నగదు ఇవ్వక్కర్లేదు..

వాస్తవానికి ఆస్తి విషయాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునే ఈసీ పొందాలంటే ఇప్పటి వరకు ఈసేవా కేంద్రాల్లో నగదు చెల్లించాల్సి ఉంది. ఒక్కొక్క ఈసీకి రూ.220 నుంచి రూ.250 వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ప్రజలు ఏవిధమైన నగదు చెల్లించకుండానే ఈసీని పొందవచ్చు. అందుకోసం ఆన్‌లైన్‌లో సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

దరఖాస్తు ఎలా చేయాలో తెలియజేస్తాం..



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఈసీ విధానాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు ఏర్పాట్లుచేశాం. ఉచితంగా ఈసీ పొందటం ఎలానో ప్రజలకు అవగాహన కల్పిస్తాం. దరఖాస్తు ఎలా చేసుకోవాలో కూడా తెలియజేస్తాం. 1997లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈసీ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో మొదటి ఈసీని సరూర్‌నగర్ (హైదరాబాద్) ఆఫీస్‌లో తీయటం జరిగింది. ఇప్పుడు మళ్లీ ఉచిత ఈసీ మొదటిసారి ఇచ్చే అవకాశం నాకు దక్కటం ఆనందంగా ఉంది.

- సురేష్‌బాబు, సబ్ రిజిస్ట్రార్, పిడుగురాళ్ల

ఆక్రమణల చెరలో ఏబీఎం భూములు

- 457 ఎకరాలు అన్యాక్రాంతం
- సున్నంరాయి తీసుకునేందుకు 'సరస్వతి' కన్ను
- సొసైటీ రద్దు కాకుండానే పట్టాలిప్పించిన నాయకులు

పిడుగురాళ్ల, జనవరి 3: మాచవరం మండలం పిన్నెల్లి, వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 792 నుంచి 834వరకు 457.73 ఎకరాల భూమిని 1910లో నాటి బ్రిటీష్ ప్రభుత్వం ఏబీఎం సొసైటీకి కేటాయించింది. అప్పటి గవర్నమెంట్‌లో కీలకంగా ఉన్న సుగ్రీవ్‌దొర పిన్నెల్లి, వేమవరం, ముత్యాలంపాడు గ్రామాల పరిధిలోని క్రైస్తవుల దుస్థితి చూసి చలించిపోయారు. వారి ఆర్థికాభివృద్ధికోసం, జీవనం కోసం 457 ఎకరాల భూమిని ఏబీఎం సొసైటీ ఏర్పాటు చేసి దానికి కేటాయించారు.

సొసైటీ నియమనిబంధనల ప్రకారం మూడు గ్రామాలకు చెందిన క్రైస్తవుల మాత్రమే వాటిని అనుభవించాల్సి ఉంది. అమ్ముకునే హక్కు ఎవరికీ లేదు. అందుకు అనుగుణంగా ఆర్ఎస్ఆర్ (రెవెన్యూ రీసెటిల్‌మెంట్ రికార్డు)తోపాటు, 1బి, అడంగల్ లోనూ మార్పులు చేశారు. ఈ రోజుకు కూడా ఆయా సర్వే నంబర్లలోని 457.73 ఎకరాలకు పిన్నెల్లి ఏబీఎం సొసైటీనే యజమానిగా ఉన్నట్లు రికార్డులు చెప్తున్నాయి.

2008లోనే కన్ను ..!

వంద సంవత్సరాల పాటు పిన్నెల్లి దళితుల చే తుల్లో ఉన్న ఏబీఎం సొసైటీ భూములపై 2008లో అప్పటి అధికార కాంగ్రెస్ నాయకుల కన్ను పడింది. సొసైటీ భూముల పక్కనే సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ కోసమని జగన్మోహనరెడ్డి భూములు కొనుగోలు చేసేందుకు మైనింగ్ సర్వే జరిపించారు. సదరు సర్వేలో ఏబీఎం భూముల్లోనూ కోట్లు విలువ చేసే సున్నపురాయి నిక్షేపాలు ఉన్నట్లు తేలింది. దాంతో సరస్వతి యాజమాన్యం ఈ భూములపై కూడా కన్నేసింది. సొసైటీ పేరుతో ఉన్న భూములను 2008లో జరిగిన నాల్గో విడత భూ పంపిణీ పేరుతో కాంగ్రెస్ నాయకులు ఇష్టమైన వారికి పట్టాలు ఇప్పించారు. ఆయా గ్రామాల పరిధిలో వారి మాట వినేవారికి సుమారు 147 ఎకరాల భూమిని ధారాదత్తం చేశారు.

పట్టాలిప్పించి... కొనుగోలు చేశారు

2008లో నాల్గో విడత భూ పంపిణీ కింద ఏబీఎం భూములకు పట్టాలు ఇప్పించటంలోనే భారీ ఆలోచన దాగి వుంది. పట్టాలు ఇప్పించినట్లే ఇప్పించి వారి వద్ద నుంచి సరస్వతి యాజమాన్యం వాటిని కారుచౌక ధరకు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏబీఎం సొసైటీ భూములకు పట్టాలు ఇప్పించటంలో దురుద్దేశం ఉన్నట్లుగా పిన్నెల్లి దళితులు హైకోర్టులో కేసు కూడా వేశారు. మిగిలిన 310 ఎకరాల భూమిని తమకు కేటాయించాలని పిన్నెల్లి దళితులు నాటి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు.

రంగంలోకి దిగిన ఏపీఎండీసీ

ఎప్పుడైతే తమ భూములు తమకు కావాలంటూ పిన్నెల్లి దళితులు ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారో ఆ ప్రభుత్వంలోని పెద్దల జోక్యంతో ఏపీఎండీసీ (ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) రంగంలోకి దిగింది. ఏబీఎం సొసైటీకి చెందిన భూముల్లో కోట్లు విలువ చేసే సున్నపురాయి నిక్షేపాలు ఉన్నందున మైనింగ్ లీజు కోసం నిరభ్యంతర పత్రం (నో అబ్జక్షన్ సర్టిఫికెట్) ఇవ్వాలంటూ తహశీల్దారుకు లేఖలు పంపటం జరిగింది.

స్థానిక దళితులు ఎదురుతిరగటంతో ఏబీఎం సొసైటీకి చెందిన భూముల్లో వ్యవసాయం తప్ప, మైనింగ్ చేయటం కుదరదని తహసీల్దారు నివేదిక పంపటంతో ఏపీఎండీసీ ప్రయత్నాలకు అప్పట్లో గండిపడింది. అంతటితో ఆగని అప్పటి కాంగ్రెస్ నాయకులు పిన్నెల్లి దళితులకు ఏబీఎం సొసైటీ భూములు కేటాయించవద్దని హైకోర్టులో డబ్ల్యూపి నెంబర్: 33524/2012లో పిటిషన్ వేశారు. ఇలా కేసులు వేసి తమకు అన్యాయం చేస్తున్నారంటూ దళితులు ఎదురుతిరగటంతో సదరు కేసును 2016లో హైకోర్టులో ఉపసంహరించుకున్నారు.

బీడు బారిన భూములు

ఏబీఎం సొసైటీకి చెందిన భూములు చాలా సారవంతమైనవి. ఒక్కొక్క ఎకరం రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పలుకుతుంది. వాటిల్లో పత్తి, మిర్చి, పొగాకు వంటి వాణిజ్య పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం సదరు భూములను కొంతమంది రాజకీయ, సామాజిక పలుకుబడి ఉన్న వ్యక్తులు ఆక్రమించుకున్నారు. దళితులను భూముల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారు. ఏబీఎం సొసైటీ భూములు తమకు కేటాయించబడినందున ఆక్రమణ దారుల చెర నుంచి విడిపించి తమకు పట్టాలివ్వాలని పిన్నెలి, వేమవరం దళితులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.

పట్టణ ప్రాంత పేదలకు 9,190 ఇళ్లు

- 12 పురాలకు దామాషా ప్రకారం కేటాయింపు
- బ్యాంకు రుణంతో కలిపి ఒక్కో యూనిట్‌కు రూ.3.50లక్షలు మంజూరు
- టాయిలెట్‌తో కలిపి కనీస కార్పెట్ ఏరియా 323 చ.అ.గా నిర్ణయం

గుంటూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఈ (2017-18) ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 12 మునిసిపాలిటీలకు మరిన్ని పక్కాఇళ్లు మంజూరయ్యాయి. ఎన్‌టీఆర్ అర్బన్ హౌసింగ్ కార్యక్రమం కింద వీటిని జిల్లాకు కేటాయిస్తూ ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఉత్తర్వులు వెలువరించింది. మొత్తం 9,190 ఇళ్లను ఆయా మునిసిపాలిటీలకు జనాభా ప్రాతిపదికన పంపిణీ చేసింది. ఒక్కో యూనిట్‌కు ఖర్చు రూ.3.50 లక్షలుగా నిర్ణయించింది. ఇందులో కేంద్రప్రభుత్వ సబ్సిడీ రూ. లక్షన్నర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ. లక్ష, లబ్ధిదారుని పెట్టుబడి రూ. 25వేలు, బ్యాంకు రుణం రూ. 75 వేలుగా నిర్ణయించారు. ఈ మేరకు కొన్ని మార్గదర్శకాలను నిర్దేశిస్తూ జిల్లా కేంద్రానికి ప్రభుత్వం ఆదేశాలు పంపించింది. ప్రస్తుతం జరుగుతున్న ఐదో విడత జన్మభూమి గ్రామసభల్లో లబ్ధిదారులకు హౌసింగ్ మంజూరు పత్రాలను కూడా అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

కేంద్రప్రభుత్వం ఇటీవలే రెండు దఫాలు సమావేశమై పట్టణ ప్రాంతాల్లో పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాల కింద పక్కా ఇళ్లు మంజూరుచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మాచర్లలో 1,208, పిడుగురాళ్లలో 1,257, రేపల్లెలో 240, వినుకొండలో 558, మంగళగిరిలో 163, తాడేపల్లిలో 27, బాపట్లలో 2,231, చిలకలూరిపేటలో 1,017, నరసరావుపేటలో 379, పొన్నూరులో 975, తెనాలిలో 719, సత్తెనపల్లిలో 416 ఇళ్లకు కేంద్రం పీఎంఏవై కింద సహకరించేందుకు అంగీకరించింది. దీని వలన ఒక్కో లబ్ధిదారుడికి ఇల్లు కట్టేకొనేందుకు 3.50 లక్షల నిధులు మంజూరు అవుతాయి. ఇందులో రూ. 2.50 లక్షలు సబ్సిడీ కావడం విశేషం! రూ. 75 వేలుగా నిర్ణయించిన బ్యాంకు రుణాన్ని ఇప్పించేందుకు బ్యాంకర్లతో కలెక్టర్ కోన శశిధర్ సమావేశమై ఒప్పిస్తారు.

పురపాలక సంఘాలు నిర్వహించిన డిమాండ్ సర్వేలో దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తూ సొంత భూమి లేక ప్రభుత్వం కేటాయించిన భూమిని కలిగి ఉండి అందులో ఎలాంటి పక్కా ఇల్లు లేకపోతేనే మంజూరుచేస్తారు. మునిసిపల్ కమిషనర్లు ప్రతిపాదించిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ పరిశీలించి పరిపాలన అనుమతి ఇస్తారు. బెడ్‌రూం, కిచెన్‌తో కలిపిన హాల్, బాత్‌రూం, టాయిలెట్‌తో కలిసి కనీసం 323 చదరపు అడుగులు ఉండాలి. ఒకవేళ అంత విస్తీర్ణంలో స్థలం లేకపోతే జీ+1 వరకు మాత్రమే డిజైన్‌ను అనుమతిస్తారు. మంజూరైన ఇళ్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైనది

టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 3: సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైనదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. బుధవారం అరండల్‌పేటలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో 250 మంది కార్యకర్తలకు సోషల్ మీడియాపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు చేసిన దోపిడీని ప్రజలకు తెలియజేయడంలో 2014 ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందన్నారు. లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ గడచిన మూడున్నరేళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్లు ఉండేలా చేపట్టిన చంద్రన్నబాట, తక్కువ రేటుకే ఇంటర్‌నెట్, టెలిఫోన్, కేబుల్ అందించే ఫైబర్‌గ్రిడ్, వృద్ధులకు రూ.వెయ్యి పించన్, నదుల అనుసంధానం వంటి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడంలో మంత్రి నారా లోకేష్ ముందంజలో ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెల్లాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ గుంటూరు అర్బన్ అధ్యక్షుడు చందు సాంబశివరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, సోషల్ మీడియా బృందం వీర, మహేష్, నారాయణ, అనిల్, సాంబిరెడ్డి, సద్దాం హుస్సేన్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీవీ ఆంజనేయులు, సాంబశివరావు తదితరులు

స్ట్రాంగ్ గరల్ ఆఫ్ ఇండియా టైటిల్ విజేత సాదియా

మంగళగిరి, జనవరి 3: పట్టణానికి చెందిన పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మస్ హైదరాబాద్‌లో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయపోటీల్లో సత్తా చాటి స్ట్రాంగ్ గరల్ ఆఫ్ ఇండియా టైటిల్‌ను సొంతం చేసుకుంది. సాదియాతోపాటు మంగళగిరి ఫిట్‌జోన్‌లో శిక్షణ పొందిన లిఫ్టర్లు ఈ పోటీల్లో అద్భుతంగా రాణించి మొత్తం రెండు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలను సాధించారు. ఈ పోటీలు గత నెల 23 నుంచి 28వ తేదీ వరకు జరిగాయి. విజేతలను బుధవారం మునిసిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి అభినందించారు. అండర్-17 బాలికల 52 కిలోల విభాగంలో షేక్ సాదియా అల్మస్ మొత్తం 297.5 కిలోల బరువును ఎత్తి బంగారు పతకాన్ని సాధించడంతో పాటు స్ట్రాంగ్ గరల్ ఆఫ్ ఇండియా టైటిల్‌ను దక్కించుకుంది. బాలుర శ్రేణిలో పి.భరత్ 53 కిలోల విభాగంలో మొత్తం 330 కిలోల బరువును ఎత్తి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అండర్-19 పురుషుల శ్రేణిలో చినకాకానికి చెందిన గండికోట కృష్ణబాబు 73 కిలోల విభాగంలో 465 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని సాధించగా, అదే గ్రామానికి చెందిన గండికోట శ్రీహరి 93 కిలోల విభాగంలో 465 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నారు. వీరికి అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సంధాని శిక్షణను ఇచ్చారు. విజేతలను చిరంజీవితోపాటు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి గుమ్మడి పుల్లేశ్వరరావు, అండర్-17 స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి వైవీ చిరంజీవి, అండర్-19 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి టీటీకె ప్రసాద్ ప్రభృతులు అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న మునిసిపల్ ఛైర్మన్ చిరంజీవి

జిల్లాలో 596 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి

- పీఆర్‌టీయూ నేతల వెల్లడి
- పీడీ పోస్టులు పదోన్నతులతోనే భర్తీచేయాలని డిమాండ్

గుంటూరు (విద్య), జనవరి 3: జిల్లాలో డీఎస్సీ ద్వారా 596 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అంగీకారం తెలిపినట్లు పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సీవీఎస్ మణి, జీవీఎస్ రామకృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఎస్జీటీ తెలుగు 254, ఉర్దూ 29, పీఈటీ 32, లాంగ్వేజ్ పండిట్ (తెలుగు) 4, హింది 22, ఉర్దూ 1, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 42, హిందీ 28, సంస్కృతం 1 , ఉర్దూ 3, ఆంగ్లం 10, గణితం 15, గణితం (ఉర్దూ) 1, భౌతికశాస్త్రం 6, జీవశాస్త్రం 42, జీవశాస్త్రం (ఉర్దూ) 1, సాంఘిక శాస్త్రం 69, ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్ -2 పోస్టులు 30 వంతున మొత్తం 596 పోస్టులు భర్తీచేయనున్నట్లు తెలిపారు.అయితే ఇందులో ఫిజకల్ డైరెక్టర్ పోస్టులు నూరు శాతం పదోన్నతుల ద్వారానే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీచేయవద్దని ప్రభుత్వానికి సూచించారు.

గొట్టిపాడు దళితులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్

చిలకలూరిపేట, జనవరి 3 : ప్రత్తిపాడు మండలం పెద్ద గొట్టిపాడులో జరిగిన సంఘటనలకు సంబంధించి దళితులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని ప్రజా, దళిత, బిసి సంఘాల నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. దళితులపై దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలని, దళితులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. రాజీ పడనందుకే దళితులపై కౌంటర్ కేసులు నమోదు చేయడాన్ని వారు ఖండించారు. కె కృష్ణ, వై వెంకటేశ్వరరావు, పొనుగుపాటి పూర్ణచంద్రరావు, నల్లపాటి రామారావు, టి సాంబశివరావు, జి జాన్‌పాల్, ఉన్నవ నాగేశ్వరరావు, వి బుల్లెబ్బాయ్, కె స్వరూప్ కుమార్ తదితరులు ఈ మేరకు ప్రకటన చేశారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ గల్లంతు

- పోటీచేసినా డిపాజిట్లు రావు
- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- పట్టణంలోని వార్డుల్లో పాల్గొన్న ప్రత్యేకాధికారి హేమమునివెంకటప్ప

యడ్లపాడు, జనవరి 3 : వచ్చే ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని, పోటీచేసినా డిపాజిట్లు కూడా రావని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని చంఘీజ్‌ఖాన్‌పేట, సంగం గోపాలపురం గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనుక్షణం ప్రజలకోసం తపించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, ఆయనకు అందరూ అండగా నిలవాలన్నారు. దోపిడీదొంగలు, అవినీతి పరులు, అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజల మద్దతు ఉండకూడదన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. మూడో విడత రుణమాఫీ నగదును పదో తేదీలోగా జమచేయడంతో పాటు 4, 5వ విడత మొత్తాలను 10శాతం వడ్డీతో కలిపి ఏడాది చివరికి జమచేయనున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవలో 100 రకాల జబ్బులను చేర్చి ప్రతి పేదవానికి రూ.2.50లక్షల విలువైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారికి తిరుపతిలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఉగాది నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు చంద్రన్న పెళ్లి కానుకలు అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో గంధం రవీందర్, సర్పంచి ముండూరి పేరయ్య, ఎంపీటీసీ మాదా వీరయ్య, ఉపసర్పంచి పూజల సుబ్బారావు, ఎంపీపీ కరుణాకర్, జడ్పీటీసీ సాయిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ, ఏలూరి నరసింహారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



యడ్లపాడు మండలంలోని గోపాలపురంలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి

పట్టణంలో 6, 7, 8, 9 వార్డుల్లో..

చిలకలూరిపేట టౌన్, జనవరి 3 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించి న్యాయం జరిగేలా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని జన్మభూమి-మాఊరు ప్రత్యేకాధికారి హేమమునివెంకటప్ప అన్నారు. పట్టణంలో బుధవారం 6, 7, 8, 9 వార్డుల్లో జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. 8, 9 వార్డుల సభలో పాల్గొన్న హేమముని మాట్లాడుతూ కుటుంబ వికాసానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. సాధికారమిత్రలు 42 రకాల పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. తమ పరిధిలోని కుటుంబాలకు ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందా లేదా అనేది గమనించి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు మాట్లాడుతూ 34 వార్డుల్లో పింఛన్ల కోరుతూ దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయన్నారు. మున్సిపాలిటీకి 728 కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ చేసిన దరఖాస్తుదారులకు ప్రాధాన్య క్రమంలో ఇస్తామన్నారు. రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహమాన్ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో 8, 9 వార్డుల కౌన్సిలర్లు షేక్ బాజిబేగం, షేక్ కాలేషావలి, ఆర్వో ఫణికుమార్, టీపీవో రవికుమార్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, మాజీ కార్యదర్శి తోట బ్రహ్మస్వాములు, ఉపతహసీల్దార్లు చంద్రారెడ్డి, నాగేశ్వరరావు, వీఆర్వో అనిల్, సాధికారమిత్రలు, జన్మభూమి కమిటీ సభ్యులు, వార్డు నాయకులు పాల్గొన్నారు. కాగా 6వవార్డులో డీఈ శ్రీనివాసరెడ్డి, 7వ వార్డులో మేనేజర్ అమర్‌నాథ్‌ల అధ్యక్షతన సభలు జరిగాయి. కౌన్సిలర్లు బొల్లెద్దు కృష్ణమ్మ, సాతులూరి దేవికుమారి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి హేమమునివెంకటప్ప, కమిషనర్ తదితరులు

సమస్యల పరిష్కారానికే.. : ఆర్డీవో

నాదెండ్ల, జనవరి 3 : సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం దోహదం చేస్తుందని ఆర్డీవో గంధం రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని చిరుమామిళ్లలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అర్హులకు అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు అర్హత కలిగిన వారందరికీ అందించాలన్నారు. చందవరం సభలో పాల్గొన్న తహసీల్దార్ మేడూరి శిరీష మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అదేవిధంగా చంద్రన్న కానుక, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మేకతోటి జ్యోతి, ఎస్ఐ చంద్రశేఖర్, ఉపతహసీల్దార్ సురేష్, ఎంపీడీవో కాశయ్య, ఏవో సునీల్‌కుమార్, ఏఈలు స్వామి, బాబూరావు, జడ్పీటీసీ నాగలక్ష్మి వెంకయ్యచౌదరి, ఎంఈవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చిరుమామిళ్ల సభలో మాట్లాడుతున్న ఆర్డీవో గంధం రవీందర్

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

నాదెండ్ల మండలం

తహసీల్దార్	:	9949096532
నాదెండ్ల ఎస్ఐ	:	9440900881
పోలీస్‌స్టేషన్	:	08647-274333
ఎంపీడీవో	:	7032983503
ఎంఈవో	:	9949510729
ఐసీడీఎస్ సీడీపీవో	:	9491051609
ఏఈ, విద్యుత్ శాఖ	:	9440812331
ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	:	9100121478
వ్యవసాయాధికారి	:	8886614173
గణపవరం వైద్యాధికారి	:	9493808653

సినిమా గైడ్

కృష్ణమహల్	రాజా ది గ్రేట్
విజయభాస్కర్	ఒక్క క్షణం
కేఆర్ మినీ	టైగర్ జిందాహై
భాస్కర్	ఎంసీఏ
మంగాడీలక్స్	ఖాకీ
శ్రీనివాసా	జవాన్
విజయలక్ష్మి	ఆక్సిజన్
విశ్వనాథ్	నేస్తమవ్వే
రామకృష్ణ	మాతంగి
కళామందిర్	హలో
వెంకటేశ్వర	అదిరింది
సిటి సెంటర్‌స్క్రీన్-1	జుమాంజి 3డి తెలుగు
సిటి సెంటర్‌స్క్రీన్-2	2 కంట్రీస్
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	హలో/ఎంసీఏ

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం గురువారం యడ్లపాడు పీహెచ్‌సీ పరిధిలో ఉదయం కోట, చంఘీజ్‌ఖాన్‌పేట, మధ్యాహ్నం కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో సేవలు అందిస్తుంది.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా-రూ.10, వంకాయ-రూ.30, బెండకాయలు-రూ.30, పచ్చిమిర్చి-రూ.24, కాకరకాయలు-రూ.30, బీరకాయలు- రూ.20, దొండకాయలు-రూ.24, గోరుచిక్కుళ్ల-రూ.20, చిక్కుళ్ళు-రూ.40, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- రూ.20, సొరకాయ -1రూ.20, మునగకాయ-1రూ.10, అరటి- 1రూ.10, బంగాళదుంప-రూ.18, క్యారెట్- రూ.50, క్యాబేజి-రూ.20, క్యాలీఫ్లవర్- రూ.24, బీట్‌రూట్-రూ.40, ముల్లంగి-రూ.40, చేమదుంప-రూ.40, ఉల్లిపాయలు- రూ.45

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే ఉద్యమం

చిలకలూరిపేట అర్బన్, జనవరి 3 : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకుల కోటా సుబ్బు మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోరు తూ మందాకృష్ణమాదిగ చేపట్టిన దీక్షకు మద్దతుగా చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం కూడా కొనసాగాయి. 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించకపోతే మాదిగల ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పాలెపోగు వీరయ్య, ప్రత్తిపాటి మునలయ్య, మల్లవరపు పున్నయ్య, ముట్లూరు శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీగా విద్యాబోధన

- పురపరిపాలనశాఖ సంచాలకులు కన్నబాబు

చిలకలూరిపేట టౌన్, జనవరి 3 : రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలతో పోటీపడేలా విద్యాబోధన చేయనున్నట్లు పురపరిపాలనశాఖ సంచాలకులు కె .కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం రాత్రి చిలకలూరిపేట మున్సిపాలిటీకి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ ఏడాది పదో తరగతిలో 500 మంది విద్యార్థులకు పదికి పది జీపీఏ వచ్చేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు కింద కూర్చునే పనిలేకుండా అన్ని పాఠశాలలకు బల్లలు అందించడంతోపాటు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పన పూర్తిస్థాయిలో చేస్తామన్నారు. త్వరలోనే కార్యరూపంలోకి తీసుకువస్తామన్నారు. ఎన్ని కోట్లు ఖర్చయినా ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థి మెరుగైన పురోగతి సాధించేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. విద్యార్థులను మూడు గ్రేడులుగా విభజించి వారిలో పురోగతి ఉండేలా బోధన పద్ధతులు పాటిస్తున్నామన్నారు.

రేషన్ డీలర్ల అక్రమాలు అరికట్టాలి: ఏఐవైఎఫ్

నరసరావుపేట టౌన్, జనవరి 3: పట్టణంలో రేషన్ డీలర్ల అక్రమాలు అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో ఏవో లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్లు 3వ తేదీ దాటితే బియ్యం లేవని, కావాలంటే డబ్బులు ఇస్తామని వారి వేలి ముద్రలు వేయించుకుంటూ నిలువు దోపిడీ చేస్తున్నారని వివరించారు. నరసరావుపేటలోని ప్రతి డీలర్ పరిస్థితి ఇదేనని, అదేమని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని చెప్పారు. అధికారులు తక్షణమే రేషన్ డీలర్ల దుకాణాలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కోరల్లో కాలనీలు

- వ్యర్థాల నిర్వహణలో పురపాలక సంఘం విఫలం
- తగలబడుతున్న మునిసిపల్ కంపోస్టు యార్డు
- నిలిచిపోయిన వ్యర్థాల తరలింపు
- నిర్లక్ష్యం ఖరీదు రూ.5 లక్షలు

ఆంధ్రజ్యోతి ఫోకస్



నాలుగు రోజులుగా తగలబడుతున్న మునిసిపల్ కంపోస్టు యార్డు

నరసరావుపేట, జనవరి 3: వ్యర్థాల నిర్వహణలో పురపాలక సంఘం విఫలమవుతున్నది. పురపాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. వివిధ కాలనీలు కాలుష్యపు కోరల్లో చిక్కుకుంటున్నాయి. నాలుగు రోజులుగా మునిసిపల్ కంపోస్టు యార్డు తగలబడుతుండటంతో దట్టమైన పొగ గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిని కప్పేస్తున్నది. వాహనాల రాకపోకలకు ప్రాణ సంకటంగా మారింది. కంపోస్టు యార్డు తగలబడుతుండటంతో పట్టణంలో సేకరిస్తున్న చెత్తను కర్నూలు జాతీయ రహదారిపై పడేస్తున్నారు. ఈ రహదారిని మునిసిపాలిటీ కంపోస్టు యార్డుగా వినియోగించుకుంటున్నది. కాగా కంపోస్టు యార్డులో మంటలు అదుపులోకి రాలేదు. ఈ నేపథ్యంలో పట్టణంలో సేకరించే చెత్తాచెదారం తరలింపు బుధవారం పాక్షికంగా నిలిచిపోయింది. దీంతో వివిధ రహదారుల్లో చెత్తాచెదారం భారీగా పేరుకుపోయింది.

నాలుగు రోజులుగా మునిసిపల్ కంపోస్టు యార్డు తగలబడుతుండటంతో, కంపోస్టు యార్డు నుంచి వెలువడుతున్న పొగ పక్కనే ఉన్న ఎస్ఆర్‌కేటీ కాలనీ, శివ సంజీవ నగర్, క్రిష్టియన్‌పాలెం, గుంటూరు రోడ్డు ప్రాంతాలను కప్పేస్తున్నది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. సమస్య రోజురోజుకు జటిలంగా మారుతున్నా పురపాలకులు సరైన రీతిలో స్పందించ కుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కంపోస్టు యార్డులో చెత్తాచెదారం తగల బెట్టడం ఆనవాయితీగా మారుతున్నది. ప్రజల ఇబ్బందులను మునిసిపాలిటీ గుర్తించటం లేదు. మంటలను ఆర్పేందుకు మునిసిపల్ ట్యాంకర్ల ద్వారా రోజుల తరబడి నీరు తరలిస్తున్నా ప్రయోజనం శూన్యంగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం ఖరీదు రూ.5 లక్షలు. మంటలను ఆర్పేందుకు లక్షల రూపాయలు మునిసిపాలిటీ డబ్బును ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకుంది.

తరచూ కంపోస్టు యార్డు తగల బడుతున్నా స్పష్టమైన చర్యలు తీసుకొనేందుకు పురపాలకులు పని చేయటం లేదు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మునిసిపాలిటీ చర్యలు ప్రజలను సమస్యల్లోకి నెట్టి వేస్తున్నాయి. కర్నూలు జాతీయ రహదారిపై పడవేసిన వ్యర్థాలను వెను వెంటనే తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు. కంపోస్టు యార్డు నుంచి వెలువడుతున్న పొగను నిరోధించాలని కాలనీల వాసులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.మునిసిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



ఎన్‌జీవో కాలనీ ప్రధాన రహదారిలో పేరుకు పోయిన చెత్తాచెదారం



డంపింగ్ యార్డుగా మారిన కర్నూలు జాతీయ రహదారి

చంద్రన్న విద్యా జ్యోతి మెటీరియల్ పంపిణీ

రొంపిచర్ల, జనవరి 3: స్థానిక జడ్పీ పాఠశాలలో ఇంగ్లీషు, తెలుగు మీడియం విద్యార్థులకు బుధవారం మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, సర్పంచ్ గెల్లి చిన కోటి రెడ్డి, యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 89 మంది విద్యార్థులకు వీటిని పాఠశాలలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్పీ మొహిద్దీన్ సాహెబ్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, పీడీ తిరుమలాబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సంతగుడిపాడు జడ్పీ పాఠశాలలో మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ రామారావు హాజరయ్యారు. స్థానిక జడ్పీ పాఠశాలలో జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు జరిగాయి. ఎంపీపీ ఎం రామారావు, సర్పంచ్ గెల్లి చిన కోటిరెడ్డి కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్తేజపరిచారు. యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు వాలీబాల్ ఆట ఆడారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్‌పీ మొహిద్దీన్ సాహెబ్, పీడీ తిరుమలాబాయిలు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న ఎంపీపీ ఎం రామారావు



చంద్రన్న విద్యా జ్యోతి పుస్తకాలను పంపిణీ చేస్తున్న జడ్పీసీటీ సునీత

అల్లంవారిపాలెంలో...

ఫిరంగిపురం, జనవరి 3: చంద్రన్న విద్యా జ్యోతి పుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులకు జడ్పీటీసీ నన్నం సునీత పంపిణీ చేశారు. బుధవారం ఫిరంగిపురంలోని అల్లంవారిపాలెం జడ్పీ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పాఠశాలలో పని చేస్తున్న హెచ్‌ఎం ఎం డానియేలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువాలు కప్పి జడ్పీటీసీ సన్మానించారు. విద్యారంగంలో మహిళలు సాధిస్తున్న ప్రగతిని ఆమె కొనియాడారు.

9న కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట లీగల్, జనవరి 3: న్యాయ స్థాన భవనాల ఆవరణలో ఈ నెల 9న న్యాయవాదులకు, న్యాయాధికారులకు, న్యాయ శాఖ సిబ్బందికి, న్యాయవాద గుమస్తాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు న్యాయవాద సంఘ అధ్యక్షుడు, 13వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ పంగులూరి ఆంజనేయులు చౌదరి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్ హెల్త్ సంస్థకు చెందిన వైద్యులు, ఫిజియో థెరపిస్టులు, లేబోరేటరీ సిబ్బంది శిబిరంలో పాల్గొంటారని, అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. అనారోగ్యం పాలవ్వకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను కూడా వివరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు.

ప్రగతి పనులను పరిశీలించిన కోడెల



కోటప్పకొండలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

నరసరావుపేట, జనవరి 3: కోటప్పకొండ పర్యాటక కేంద్రంలో జరుగుతున్న ప్రగతి పనులను శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు బుధవారం పరిశీలించారు. పర్యాటక కేంద్రం స్వాగత ద్వారం, పార్కింగ్ స్థలాల అభివృద్ధి, అక్వేరియం తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోటప్పకొండకు వచ్చే అవకాశం వుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కోడెల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యుడు అనుమోలు వెంకయ్య చౌదరి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కడియాల రమేష్ బాబు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	జవాన్
విజేత	ఎంసీఏ
చిత్రాలయ	2 కంట్రీస్
శారదాంబ	ఒక్క క్షణం
రవికళామందిర్	హలో
లక్ష్మీనరసింహ	ప్రోజెక్ట్‌జెడ్

నరసరావుపేట

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:10, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:40, పచ్చిమిర్చి:30, క్యారెట్:50, బంగాళదుంప:25, దోస:25, దొండ:30, క్యాబేజీ:25, కాకర:30, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:50, క్యాలీఫ్లవర్:20, కీరదోస:30, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8



శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

విద్యార్థులు చదువుతో పాటు
సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి
స్పీకర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట రూరల్, జనవరి 3: విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. బుధవారం శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళా వేదిక నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇతర అంశాలపై కూడా దృష్టి పెడితే శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉంటారన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన బీ సునీత, పీడీ రూస్లీలను ఆయన ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం బీవీఏఎల్ వరప్రసాదు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగుల పెద్దిరెడ్డి, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, బాలశౌరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

నరసరావుపేట లీగల్, జనవరి 3: చెల్లని చెక్కు కేసులో నేరం రుజువవ్వటంతో వేర్వేరు కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలులోని కరుణా కాలనీకి చెందిన కుక్కమళ్ళ ఇస్సాక్‌కు పట్టణంలోని షాలెంనగర్‌కు చెందిన గాలి జీవరత్నం వద్ద 2014 ఆగస్టు 19న రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకుని 2015 జూలై 27న చెక్కు ఇచ్చాడు. జీవరత్నం దానిని తన బ్యాంక్ ఖాతాలో వసూలుకు వేసుకోగా సరిపడ నిధులు లేక అది చెల్లలేదు. ఈ మేరకు జీవరత్నం కేసు దాఖలు చేశాడు. విచారణలో నేరం రుజువవ్వటంతో కుక్కమళ్ళ ఇస్సాక్‌కు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌పీడీ వెన్నెల బుధవారం తీర్పు ఇచ్చారు. మరో కేసులో బాల బాలాజీ డైరీ ప్రొడక్ట్స్ నిర్వాహకుడు వెంకటేశ్వరరెడ్డి పట్టణానికి చెందిన ఆరాధ్యుల అరుణ కుమారి నుంచి డెయిరీకి పాలు పోయించుకుని రూ.6,79,454 మేరకు బాకీపడ్డాడు. ఇందులో రూ.6,71,945 చెల్లించాడు. మిగతా వాటికి చెక్కు ఇవ్వగా అది చెల్లలేదు. ఈ మేరకు ఆమె కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతో నిందితుడు వెంకటేశ్వరరెడ్డికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ జడ్జి ఎస్‌పీడీ వెన్నెల బుధవారం తీర్పు వెలువరించారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ కే నాగేశ్వరరావు, సిబ్బంది

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

నరసరావుపేట లీగల్, జనవరి 3: పట్టణంలో మొదటి పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం డీఎస్పీ కే నాగేశ్వరరావు ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలపై ఎలాంటి రాతలు ఉండకూడదన్నారు. పోలీసు శాఖ ఆటోలకు ఇచ్చిన నెంబర్లు ఖచ్చితంగా ఆటోలో కనపడేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నిబంధలను ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మొదటి పట్టణ సీఐ ఏవీ శివ ప్రసాదు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి
స్పీకర్ కోడెల శివప్రసాదరావు

రొంపిచర్ల, జనవరి 3: ప్రజా సమస్యలను పరిష్కరించుకోవటానికి ప్రధాన వేదిక జన్మభూమి, మా ఊరు అని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. మండలంలోని వీరవట్నం గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, రెండు శ్మశాన వాటికలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ సారి నిర్వహిస్తున్న జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరవుతారన్నారు. గ్రామాలను బాగు చేసుకోవాలన్నారు. ప్రపంచంలో ఎవ్వరూ ఆలోచించని విధంగా శ్మశాన వాటికలకు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తి గత మరుగు దొడ్డి నిర్మించుకొని వాడకపోతే డబ్బులు వెనక్కి తీసుకుంటామన్నారు. తంగేడుమల్లి మేజర్ ద్వారా గ్రామంలో పొలాలకు సాగునీరు రావటం లేదని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఎన్ఎస్‌పీ అధికారులతో శాసన సభాపతి మాట్లాడారు.



వీరవట్నంలో సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

తనను నరసరావుపేట నియోజక వర్గ ప్రజలు డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, స్పీకర్‌గా ఆదరించారన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం రామారావు, సర్పంచ్ బి సమాధానం, యార్డు ఛైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, సీ బ్రహ్మయ్య, డీసీ ఛైర్మన్ కే కొండలు, కే శ్రీనివాసరావు, సాగు నీటి సంఘం అధ్యక్షుడు వీవీనారాయణ, జాష్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని సరైన మార్గంలో వినియోగించు కోవాలి: యండమూరి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నవలా రచయిత యండమూరి తదితరులు

నరసరావుపేట రూరల్, జనవరి 3: విద్యార్థులు చక్కటి భవిష్యత్ కోసం సమయాన్ని సరైన మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం యాక్సిస్ బ్యాంక సౌజన్యంతో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్ర నాథ్ మాట్లాడుతూ చదువుకు కావాల్సిన అన్ని ప్రయోగాలు చేయాలన్నారు. గురువులు పట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవ భావంతో ఉంటూ కలలను నిజం చేసుకోవాలని చెప్పారు. ఆటలు, ధ్యానం తదితర అంశాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ, యాక్సిస్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, నరసరావుపేట బ్రాంచ్ మేనేజర్ పవన్ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



అలరించిన ఈశ్వర విద్యార్థుల నృత్యాలు

'ఈశ్వర్' విద్యార్థుల ఫ్లాష్ మాబ్

నరసరావుపేట రూరల్, జనవరి 3: ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫెస్ట్- 2018 కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, పల్నాడు రోడ్డు, మోర్ సెంటర్‌లలో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ ఫెస్ట్‌లో భాగంగా రంగోలి ముగ్గుల పోటీలు, డ్యాన్స్ పోటీలు, లఘు చిత్రాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలు 5వ తేదీన కళాశాలలో జరుగుతాయని చెప్పారు. 6వ తేదీన జాతీయ స్థాయి టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ జరుగుతుందని చెప్పారు. కేవల్ విశ్వ విద్యాలయానికి చెందిన డైరెక్టర్ డాక్టర్ వైవీ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి

నరసరావుపేట టౌన్, జనవరి 3: దేశంలో మొదటి మహిళా విద్యా వేత్త, సంస్కరణ వేత్త సావిత్రి పూలే జయంతిని నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్ అలెగ్జాండర్, మైనార్టీ సెల్ నాయకుడు ఎస్ఎం బాషా, అన్వర్, జాకీర్, రెహ్మాన్, నాగేంద్ర, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అరండల్‌పేటలో మాల మహానాడు కార్యాలయంలో గోదాజాన్‌పాల్, పీ రమాదేవి, ఎస్‌కే షహీన, పీ కృష్ణకుమారి, ఆర్ కుమారి, యూ బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు. దళిత బహుజన హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో గోదా రమేష్ కుమార్, గుంటి ప్రశాంత్, జీ మనోహర్, జీ గాబ్రియేలు, జిలానీ, శ్రీను సింగ్, ఎస్ కోటేశ్వరరావు, రాజు, వసంత బాబు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్, అధ్యాపకులు

సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో...

మండలంలోని జొన్నలగడ్డలో ఉన్న సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, రచయిత సావిత్రి బాయి పూలే అన్నారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బీ శౌరిరాజు, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'జన్మభూమి - మా ఊరు' అవగాహన ర్యాలీలు

నరసరావుపేట రూరల్, జనవరి 3: మండలంలోని కేసానుపల్లిలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పీఎన్‌సీ కేఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లింగాల నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీ వెంకటేశ్వరరావు, ఎన్ రాధాకృష్ణ, నోడల్ అధికారి షేక్ మహమ్మద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎస్ గోపాలకృష్ణ, ఎం అనీల్ కుమార్, కే శ్రీదేవి, లింగా లక్ష్మీనారాయణ, వైవీడీ ప్రసాద్, సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎన్ కళాశాల ఆధ్వర్యంలో...

రావిపాడులో ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎస్ కోటేశ్వరరావు, రావిపాడు సెక్రటరీ కే భార్గవ్ శ్యామ్, సర్పంచ్ కన్యదార మానస, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ - 2 ఆధ్వర్యంలో మండలంలోని పాలపాడులో జన్మభూమి మా ఊరు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలవాల మాణిక్యం, సెక్రటరీ వీ సోమనాథ్, ఎంపీపీ కే ప్రభాకర రావు, డాక్టర్ ఏ సరళాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

నరసరావుపేట టౌన్, జనవరి 3: మండలంలోని లింగంగుంట్ల కాలనీలో ఉన్న నవ భారత్ స్కూల్‌లో దంత వైద్య శిబిరం బుధవారం జరిగింది. సిబార్ దంత వైద్య కళాశాల సహకారంతో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చల్లా జానకి రామిరెడ్డి, గడ్డం భూపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎన్‌సీ కేఆర్‌లో ఉచిత శిక్షణ తరగతులు

నరసరావుపేట టౌన్, జనవరి 3: పీఎన్‌సీ కేఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 4, 5, 6 తేదీలలో స్వయం ఉపాధి అవకాశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ప్రిన్సిపల్ జీ వెంకటేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వున్న యువతకు శిక్షణ, అవగాహన సదస్సు జరుగుతుందన్నారు. అదనపు సమాచారం కోసం 9160031006 నెంబర్లను సంప్రదించాలన్నారు.

చాగల్లు స్కూల్‌కు బీరువా బహూకరణ

నకరికల్లు, జనవరి 3: మండలంలోని చాగల్లు ప్రాథమికోన్నత పాఠశాలకు ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కండ్లగుంట శ్రీనివాస రావు బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కండ్లగుంట జడ్పీ ప్రధానోపాధ్యాయుడు కే కోటేశ్వర రావు పాల్గొన్నారు.

పరసలో వైద్య శిబిరం

పెదకూరపాడు, జనవరి 3: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పరస, 75 తాళ్ళూరు గ్రామాల్లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పలువురికి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. శిబిరంలో డీఆర్‌డీఏ పీడీ షేక్ హబీబ్‌బాషా వైద్యులచే బీపీ చూపించుకొని ఆపరేటర్ పనిచేస్తుందోలేదో పరిశీలించారు. వైద్య శిబిరాల ద్వారా కూడా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గంటా విజయలక్ష్మీ, టీడీపీ నాయకులు రాంబాబు, మద్ధిరాల గంగాధర్, సరిపూడి కృష్ణకుమారి, గంగినేని లీలావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి భూమిపూజ



పెదకూరపాడు, జనవరి 3: పేదవారికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌భాషా అన్నారు. మండలంలోని పరసలో బుధవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణానికి డీఆర్‌డీఏ పీడీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి గంటా విజయలక్ష్మీ రాంబాబు, ఎంపీడీవో కావూరి గీతారాణి, గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగినేని లీలావతి, ఉపాధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా

పెదకూరపాడు, జనవరి 3: సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ హబీబ్ బాషా అన్నారు. మండలంలోని పరస గ్రామంలో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో గీతారాణి, సర్పంచి విజయలక్ష్మీ రాంబాబు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, సరిపూడి వెంకటకృష్ణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అచ్చంపేట, జనవరి 3: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందెపోగు నాగేశ్వరరావు, కొంపెల్లి బాలస్వామి, సందెపోగు శ్రీనివాసరావు, ఎం నాగయ్య, కోటా వెంకటరావు, మేదర లక్ష్మయ్య, దుద్దుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పుట్లగూడెంలో అభివృద్ధి నూరుశాతం

- పింఛన్లు, హౌసింగ్, మరుగుదొడ్లు పూర్తి
- రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు నిధుల కేటాయింపు
- టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు



పుట్లగూడెంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు

అచ్చంపేట, జనవరి 3 : మండలంలోని పుట్లగూడెంలో వందశాతం పింఛన్లు, హౌసింగ్, వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేసినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని పుట్లగూడెం, తాడువాయి గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి గ్రామసర్పంచి మర్రి పద్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్లగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరై సిద్ధంగా ఉన్నాయని, దీంతో సీసీ రోడ్లు వందశాతం పూర్తికానున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్ధార్ జి.కరుణకుమార్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని, నివేశన స్థలాలు, రేషన్‌కార్డులు కావాల్సిన వారు దరఖాస్తులు అందించాలని కోరారు. గ్రామంలో 631 మంది జనాభా నివసిస్తున్నారన్నారు. 20 రేషన్‌కార్డులకు క్రిస్మస్ కానుకలు అందించామని, 192 రేషన్‌కార్డులకు సంక్రాంతి సరుకులు అందిస్తున్నామని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో జరిగిన పశువైద్య శిబిరంలో 1860 గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించినట్లు పశువైద్యాధికారి ఎం.సునీత తెలిపారు. పీహెచ్‌సీ డాక్టర్ ఎం.రవిబాబు వైద్య పరీక్షలు నిర్వహించారు.

సండ్రతండా పాఠశాలకి రూ.21.22 లక్షలు

మండలంలోని తాడువాయి పంచాయతీ పరిధిలోని సండ్రతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి 21 లక్షల 22 వేల రూపాయలు మంజూరయ్యాయని మండల విద్యాశాఖ అధికారి వేల్పుల రాజశేఖర్ తెలిపారు. తాడువాయిలో జరిగిన గ్రామసభకు సర్పంచ్ అనుమోలు చందూరాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ యూపీ పాఠశాల అభివృద్ధికి లక్షా 22 వేల రూపాయలు మంజూరయ్యాయన్నారు. తాడువాయిలో ఎన్‌టీఆర్ హౌసింగ్ పథకంలో భాగంగా 35 గృహాలు మంజూరుకాగా 30 పూర్తిచేశామని, మరో ఐదు నిర్మాణంలో ఉన్నాయని హౌసింగ్ ఏఈ మాన్‌సింగ్ నాయక్ తెలిపారు. 2014 నుంచి 2018 వరకు గృహాలు ఆన్‌లైన్ చేసుకుని మంజూరుకాని గృహాలకు వాటి నిర్మాణం నిమిత్తం రూ.90 వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు.

గర్భిణులకు నగదు

తాడువాయి గ్రామంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు 8 మంది గర్భిణులకు నగదును అందజేశారు. సామూహిక సీమంతాల్లో భాగంగా పూలు, పండ్లు, గాజులు తదితర వాటిని వీరికి అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్ సుమతి, వై మెర్సీరాణి, ఎస్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు. అనంతరం పశువైద్యాధికారులు 20 పశువులకు గర్భకోశ వ్యాధులకు మందులు, 91 దూడలకు నట్టల నివారణ మందులు, 1833 గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేటి మార్తమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, చల్లా అనూపకళ, ఎంపీడీవో డీజీ నాయక్, ఎంపీటీసీ ఏసురత్నం, ఈఓపీఆర్‌డీ ప్రసాద్‌బాబు, క్రోసూరు ఏఎంసీ వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, తాళ్ళూరి సుబ్బారావు, ఎస్‌కే రసూల్, చిమటా శ్రీనివాసరావు, నెల్లూరి శ్రీనివాసరావు, సందెపోగు శ్రీనివాసరావు, యంపరాల మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రామగోపాలరావు



తాళ్ళూరులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు

పెదకూరపాడు, జనవరి 3 : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మండల టీడీపీ అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. మండలంలోని 75 తాళ్ళూరులో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందింస్తుందన్నారు. టీడీపీ నాయకులు కొల్లి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగురైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మండల నాయకులు మద్దిరాల గంగాధర్, ఒంటిపులి అంకమ్మరావు, జంగాల ప్రసాద్, చెన్నారెడ్డి జయరామిరెడ్డి, మునగా కోటిరెడ్డి, నాదెండ్ల అమరారెడ్డి, వ్యవసాయ శాఖ ఏవో కె.అంజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహ మంజూరు పత్రాలు, బాలామృతంను పంపిణీ చేశారు. రేషన్‌కార్డులకు 75 మంది, 41 మంది గృహాల కోసం, 52 మంది పింఛన్ల కోసం, 14 మంది ఇళ్ల స్థలాల కోసం జన్మభూమి గ్రామసభలో దరఖాస్తులను అందించారు.

నేడు ఎమ్మెల్యే చెరుకుంపాలెం రాక

అచ్చంపేట, జనవరి 3 : మండలంలోని చెరుకుంపాలెం, చింతపల్లిలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం గురువారం జరగనున్నట్లు ఎంపీడీవో డీజీ నాయక్ తెలిపారు. చెరుకుంపాలెంలో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

అచ్చంపేట, జనవరి 3: మండల పరిషత్ కార్యాలయంలో ఎస్టీయూ డైరీని ఎంపీపీ గుడేటి మార్తమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, ఎంపీడీవో డీజీ నాయక్, ఎంఈఓ రాజశేఖర్, ఎస్టీయూ మండల అధ్యక్షుడు పి.గంగయ్య, ప్రధాన కార్యదర్శి ఆరుద్ర వీరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

క్రోసూరు, జనవరి 3: మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలు, జీఓల పుస్తకాలను ఎంఈఓ బి.పాములు ఆవిష్కరించారు. యూటీఎఫ్ ప్రచురించిన పుస్తకాల్లో విలువైన సమాచారం ఉందని, ఆ సమాచారాన్ని ఉపాధ్యాయులు ఆకళింపు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బొళ్ళ నరసింహారెడ్డి, కొనకంచి లక్ష్మణరావు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటలపాటలతో కూడిన విద్య



చిన్నారులకు భోగిపండ్లు వేస్తున్న ఎంపీడీవో తదితరులు

పెదకూరపాడు, జనవరి 3: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తుందని ఎంపీడీవో కావూరి గీతారాణి అన్నారు. మండలంలోని పరసలో బుధవారం అంగన్‌వాడీ చిన్నారులకు భోగిపండ్లను వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయటంలో ముందుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, గల్లా బాబురావు, గంటా విజయలక్ష్మీ రాంబాబు, వడ్లమూడి అప్పారావు, బాష్యం ఆంజనేయులు, మద్దిరాల గంగాధర్, గంగినేని లీలావతి, సరిపూడి వెంకట కృష్ణకుమారి పాల్గొన్నారు.

తన కుమారుడిది హత్యేనని ఫిర్యాదు

పెదకూరపాడు, జనవరి 3 : తన కుమారుడిది ఆత్మహత్య కాదు హత్య చేశారంటూ ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెద కూరపాడు ఎస్ఐ జి.నాగేశ్వరరావు కథనం ప్రకారం వివరాలు మండలంలోని లింగంగుంట్లకు చెందిన సారెకుక్క వీరబాబు (18) గత నెల 28వ తేదీన గృహంలో ఉరివేసుకుని మృతిచెందాడు. 29వ తేదీ మృతదేహాన్ని సమాధి చేశారు. అయితే తన కుమారుడు ఆత్మహత్య చేసుకోడని, ప్రేమ వ్యవహారంలో తన కుమారుణ్ని ఇంటిలోనే చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని, కుమారుడి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించాలని, తనకు కొందరిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో వివరించినట్లు ఆయన తెలిపారు.

సీపీఎస్ రద్దు కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం

క్రోసూరు, జనవరి 3: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు కోరుతూ ఉపాధ్యాయులు బుధవారం శాసనసభ్యుడు కొమ్మాలపాటి శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగులకు సాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీఎస్ జిల్లా కార్యదర్శి శరత్‌కుమార్, సదాశివరెడ్డి, అమీర్, రాంబాబు, యూనస్, నరసింహానాయక్‌లతో పాటు దొడ్లేరు సర్పంచి ఒర్సు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అర్జీల వెల్లువ తగ్గటం శుభపరిణామం

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



హసానాబాద్‌లోని జన్మభూమి- గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 1: జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీల వెల్లువ తగ్గటం శుభపరిణామని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని హసానాబాద్‌లో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మొదటి విడత జన్మభూమి కార్యక్రమంలో గ్రామాల్లో అర్జీలు కట్టలు, కట్టలుగా వచ్చేవని, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి వచ్చేదని, ఐదో విడత జన్మభూమి నాటికి సమస్యలన్నీ పరిష్కారమై అర్జీలు తగ్గటం సంతోషదాయకమన్నారు. హసానాబాద్‌లో గడిచిన నాలుగేళ్లలో సమస్యలన్నింటిని పరిష్కరించామన్నారు. సుమారు 200 మందికి గ్రామం లో పింఛన్లు వస్తున్నాయని, మరో 20 మందికి అందజేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొత్తగా 40 రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. సుమారు 50 మందికి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు. గ్రామంలో 1362 మంది చంద్రన్న బీమా సభ్యులు ఉండటం చైతన్యానికి నిదర్శనమన్నారు. గ్రామంలో సాగు, తాగునీరు సమస్యలను పరిష్కరించామన్నారు. 95 శాతం అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇచ్చామన్నారు. పెండింగ్ పనులన్నింటిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కరించటానికే అధి కారుల బృందం ప్రజల వద్దకు వచ్చిందన్నా రు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.20 లక్షల ఖర్చుతో నిర్మాణం కానున్న సిమెంట్ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. పలు కాలనీల్లో పర్యటించి సమస్యల గురించి విచారించారు.


దొడ్లేరులో నీటికుళాయి ప్రారంభిస్తున్న కొమ్మాలపాటి

దొడ్లేరు గ్రామసభలో కొమ్మాలపాటి

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం దొడ్లేరులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగించారు. దొడ్లేరులో తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించామన్నారు. గడిచిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో ప్రజల వినతులను, సమస్యలను అన్నీ నెరవేర్చామన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇచ్చామన్నారు. ఎన్‌టీఆర్ వైద్యసేవ కార్యక్రమం ద్వారా గ్రామంలో పలువురికి వైద్యసేవలు అందించామన్నారు. ఇటీవల జరిగిన వైద్య శిబిరంలో 1000 మందికి వైద్య సౌకర్యం కల్పించామన్నారు. 40 రేషన్‌కార్డులు కొత్తగా ఇస్తున్నామని, 67 మందికి నూతనంగా పింఛన్లు ఇస్తున్నామన్నారు. గర్భిణులకు పోషకాహారాన్ని అందించటంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచినీటి కుళాయిని ఆయన ప్రారంభించారు. ఆయనతోపాటు డీఆర్ డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హబీబ్‌బాషా, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఎంపీపీ వల్లాల సుభాషిణి, సర్పంచి చంద్రశేఖర్, జడ్పీటీసీ చిలకా విల్సన్ గ్రేసీ, ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ దుర్గేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

క్రోసూరు మండలంలోని దొడ్లేరులో ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన పక్కా గృహాలకు ఆయన శంకుస్థాపన చేశారు.



పశువైద్య శిబిరం ప్రారంభం


పశువైద్య శిబిరంలో దూడలకు వ్యాక్సిన్ వేస్తున్నఎమ్మెల్యే

క్రోసూరు, జనవరి 3 : దొడ్లేరులో బుధవారం పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లేగ దూడలకు, పశువులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ కీర్తి, టీడీపీ నాయకులు తోకా వెంకటరావు, మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, పార్టీ నాయకులు దుద్దుల యోహాన్, నలజాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీనివాసరావు, కొండవీటి శ్రీనివాసరావు, ఊటుకూరు సర్పంచ్ వేగుంట రాణి పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పత్రాల పంపిణీ



మండలంలోని గారపాడులో ఇటీవల మృతిచెందిన కె.వెంకటేశ్వర్లు కుటుంబానికి చంద్రన్న బీమా ప్రొసీడింగ్ పత్రాన్ని బుధవారం అందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గణేష్‌మాధవరావు, మాజీ ఎంపిటిసీ గోలీయలమందయ్య, బీమామిత్ర వేమవరపు సుమలత ఉన్నారు. - పెదకూరపాడు

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అచ్చంపేట, జనవరి 3 : పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శిఖా నరసింహారావు ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా తిరువాయిపాటి ఆంజనేయులు జ్యోతిని వెలిగించారు. గ్రామసర్పంచి సందెపోగు వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. లీఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శిఖా నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చిలుకా చంద్రయ్య, తుడుం ఇమ్మానియేలు, చిలుకా వెంకటరావు, కె ప్రసాద్, బి రవీంద్రారెడ్డి, ఈఈ ఏవి సుబ్బారావు పాల్గొన్నారు.

మొదటి మహిళా ఉపాధ్యాయిని

18వ శతాబ్దంలో దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయిపూలే అని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ నాగకుసుమకుమారి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. యూటీఎఫ్ మండల సహ అధ్యక్షురాలు విజయకుమారి అధ్యక్షత వహించింది. కార్యక్రమంలోజి రాజశేఖర్, మండల కోశాధికారి వినీల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మదర్సా వార్షికోత్సవం

బెల్లంకొండ, జనవరి 3: బెల్లంకొండలో బుధవారం మదర్సా మూడో వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలానా అబ్దుల్ రహీం హాజరై మాట్లాడుతూ, నిరుపేద ముస్లిం పిల్లల కోసం మదర్సాల ఏర్పాటు గర్వించదగ్గ విషయమన్నారు. ఈ మదర్సాలో 150మంది విద్యార్థులకు ఖురాన్‌ను నేర్పుతున్నారని ఆయన తెలిపారు. 8మంది చదువు పూర్తికావడంతో పట్టాలిచ్చామ న్నారు. కార్యక్రమంలో హైదరాబాదు, నరసరావుపేట, పిడుగురాళ్ల, గుంటూరు, మదర్సాల మౌలానాలు, సర్పంచ్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

పిడుగురాళ్ల టౌన్, మాచవరం, జనవరి 3: పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లోని జానపాడు, వేమవరం హైస్కూల్ విద్యార్థులకు బుధవారం చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను అభివృద్ధి కమిటీ చైర్మన్ రామ్మూర్తి, హెచ్ఎమ్ నరసింహారావు, జడ్పీటీసీ లాలీబాయి అందజేశారు. కార్యక్రమాల్లో ఎస్ఎంసీ చైర్మన్‌శ్రీను, వడ్లమూడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ షేక్ మాబుసుభాని, హెచ్ఎం శివబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చుక్కల భూముల రైతులు సమాచారం ఇవ్వాలి : ఎంపీపీ

శ్రీనగర్, గామాలపాడు (దాచేపల్లి) : రామాపురం, శ్రీనగర్ గ్రామాల్లో చుక్కల భూముల రైతులు తహసీల్దార్ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని ఎంపీపీ అంబటి నవకుమార్, తహసీల్దార్ మల్లికార్జునరావు, డీటీ నెహ్రూబాబు తెలిపారు. మండలంలోని గామాలపాడు, శ్రీనగర్ గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభలను అధికారులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ, గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం రేషన్ కార్డులు, దీపం గ్యాస్ కనెక్షన్లు, చంద్రన్నబీమా బాండ్లు, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు.

పది పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమవ్వాలి : ఎమ్మెల్యే

క్రోసూరు, జనవరి 3: విద్యార్థులు పరీక్షల కోసం ప్రణాళికాబద్ధంగా శిక్షణ పొందాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం క్రోసూరు మోడల్ స్కూల్లో జరిగిన పదో తరగతి విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ యూనస్‌వాణి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు చదువులో ప్రావీణ్యం చూపటం సంతోషకరమన్నారు. 10 తరగతి పరీక్షలంటే విద్యార్థుల భవిష్యత్‌కు తొలిమెట్టు వంటిదని, ఈ పరీక్షల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావటానికి విద్యార్థులు తీవ్రంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు సర్పంచ్ చిలకా లీలావతి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఎంపీపీ, కూరపాటి సైదా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మోడల్ స్కూల్లో ప్రసంగిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

నేడు రైతు సదస్సు

పొన్నూరుటౌన్, జనవరి 3: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్‌యార్డులో రైతు సదస్సు గురువారం నిర్వహిస్తున్నట్లు ఏఎంసి చైర్మన్ నన్నపనేని ప్రభాకరరావు తెలిపారు. బుధవారం ఏఎంసిలో జరిగిన విలేకర్ల సమావేశంలో చైర్మన్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ గురువారం ఉదయం 10.30 గంటలకు మార్కెట్ యార్డు ఆవరణలో రైతు సదస్సు జరగనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరవను న్నట్లు తెలిపారు. మొక్కజొన్న, మినుము, పెసర పంటల్లో చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించేందుకు లాంఫాం శాస్త్రవేత్తలు మద్దినేని ఆదినారాయణ, ఈదర వెంకటేశ్వర్లు సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు.

టీడీపీ ప్రభుత్వంతోనే ఆరోగ్యం, ఆనందం

జన్మభూమి వార్డు సభల్లో చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత



జన్మభూమిలో సీమంతాలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత

పొన్నూరు, జనవరి 3: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల ఆరోగ్యం, ఆనందం కోసం అనేక పథకాలు అమలుచేస్తూ ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. పట్టణంలోని 8, 9, 10 వార్డుల్లో బుధవారం జరిగిన జన్మభూమి - మా ఊరు సభకు మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన ఆరోగ్యానికి ప్రధాన శత్రువు అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి జూటుబ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. పట్టణంలోని నిరుద్యోగ యువతకు జూటు బ్యాగుల తయారీలో శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలులో అవినీతి అక్రమాలకు తావు లేకుండా జియోట్యాగింగ్ ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడు ప్రజల అండదండలు అందించి ఆశీర్వదించాలన్నారు. అనంతరం కొత్తరేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను చైర్‌పర్సన్ హేమలత పంపిణీ చేశారు. తొలుత మహిళలకు సీమంతాలు చేసి ఆశీస్సులు అందించారు. కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఆయా వార్డుల ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని ప్రభాకరరావు, వార్డు కౌన్సిలర్లు దాసరి శ్రీనివాసరావు, పాలపర్తి విజయకుమార్, షేక్ మహమ్మద్‌గౌస్, అనిశెట్టి వీరబాబు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, పట్టణ టీడీపీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, నీటి సంఘం అధ్యక్షుడు పొన్నగంటి సుబ్బారావు, మున్సిపల్ డీఈఈ పి.సాంబశివరావుచౌదరి, సీడీపీవో సుజాతదేవి, టీడీపీ నాయకులు, ఆర్‌పిలు, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

టీడీపీ నేత వెంకటసుబ్బయ్య ఆకస్మిక మృతి



టీడీపీ నేత వెంకటసుబ్బయ్య భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, తదితరులు ఇన్‌సెట్‌లో ఫైల్‌ఫోటో

పొన్నూరుటౌన్, జనవరి 3: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ రాచర్ల వెంకటసుబ్బయ్య (65) బుధవారం ఆకస్మికంగా మృతిచెందారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక నాయకుడిగా పనిచేస్తున్నారు. వెంకటసుబ్బయ్య మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. వెంకటసుబ్బయ్య మృతివార్త తెలుసుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ 19వ వార్డు వీవర్స్‌కాలనీకి విచ్చేసి వెంకటసుబ్బయ్య భౌతిక కాయానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వెంకటసుబ్బయ్యకు నివాళులు అర్పించినవారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, కౌన్సిల్ అనిశెట్టి వీరబాబు తదితరులున్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి : ఎంపీపీ



యంత్ర పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ నగరాజకుమారి, జడ్పీటీసీ శారద

పుసులూరు (పెదనందిపాడు), జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి మా ఊరు అని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. మండల పరిధిలోని పుసులూరు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలను పరిశీలించారు. విద్యార్థులకు దాతలు అందించిన క్రీడా దుస్తులను అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన యంత్రపరికరాలు పంపిణీ చేశారు. తొలుత ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బత్తిని శారద, సర్పంచి పొంతని లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ శీలా సువర్ణకమలకుమారి, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, ఈవోపీర్డీ శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ పెద్ది రమేష్, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దన రాఘవయ్య, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

జీజీపాలెం(పెదనందిపాడు), జనవరి 3: నాలుగు సంవత్సరాలుగా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు జీజీపాలెం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు గ్రామస్తులు పలు సమస్యలపై మొర పెట్టుకున్నారు. వంకాయలపాడు మేజర్ మల్లాయపాలెం మేజర్ కాల్వ నుండి నీళ్ళు రావటం లేదని తెలుపగా, ప్రత్యేకాధికారి నాగమణి మాట్లాడుతూ తాగునీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

గ్రంథాలయాలకు పుస్తకాలు సరఫరా చేయాలి

పొన్నూరు, జనవరి 3: రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో పుస్తకాల సరఫరా రెండేళ్ళ నుంచి జరగటం లేదని నవ్యాంధ్ర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కత్తి పద్మారావు ఆరోపించారు. పొన్నూరులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయటం లేదని, అందువల్ల రాష్ట్రంలో గ్రంథాలయాలన్నీ మూతపడేదశలో ఉన్నాయన్నారు. గ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బందికి జీతభత్యాలు, బకాయిలు అందటం లేదన్నారు. గ్రంథాలయాలకు కొత్త పుస్తక ప్రచురణలు జరగటం లేదన్నారు. రాష్ట్రంలో 250 మంది ఔట్‌సోర్సింగ్ లైబ్రేరియన్లు పనిచేస్తున్నారని, 2016 ఆగస్టు నుంచి జీతాలు పెంచలేదని విమర్శించారు.

బంగారు వర్తకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు

పొన్నూరుటౌన్, జనవరి 3: బంగారు వర్తకుల సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులను బుధవారం వర్తక సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని షరాఫ్‌బజార్‌లో పొన్నూరు బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఆలపాటి ఓంకార్‌నాథ్, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్‌లను వర్తక సంఘం నాయకులు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బంగారు వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు షేక్ బాబ్జీ, ఎస్.ఎ.ఖయ్యూం, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, పులికొండ రఘు, చినబక్కి, సుధీర్, షేక్ హుస్సేన్ బాజీబాబు, ఆదిల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



నూతన సంఘ అధ్యక్ష, కార్యదర్శులను సత్కరిస్తున్న బంగారు వర్తకులు

మహిళా విద్యకు సావిత్రిబాయిపూలే కృషి

పొన్నూరుటౌన్, జనవరి 3: స్వాతంత్రానికి పూర్వమే మహిళల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి పాటుపడిన మహనీయురాలు తొలితరం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కొనియాడారు. పట్టణంలోని 19వ వార్డులో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. శాంతినగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మేళం దీవెన కుమారి, యర్రంశెట్టి మేరీసౌరమ్మ ఉపాధ్యాయురాళ్ళను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత కార్యక్రమంలో పాల్గొని కేక్‌ను కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బీసీ నాయకులు మాకాని రమేష్, పెదపూడి సుధాకర్, వై.వెంకటేశ్వర్‌రావు, మురుగుల సాంబయ్య, అల్లాబక్షు, షేక్ మొహిద్దీన్, ఏలూరి అంజయ్య, మేళం కృపానందం తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందాలి

చేబ్రోలు, జనవరి 3: జన్మభూమి - మా ఊరు గ్రామ సభల ద్వారా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నూరు ఎమ్మెల్యే, సంగండెయిరీచైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని వడ్లమూడి గ్రామంలో బుధవారం ఐదవ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభ స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి అని, జన్మభూమిలో పాల్గొనే ప్రజలు అర్జీ పూర్వకంగా తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుర్తుచేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో డొంకరోడ్లు, బిటి రోడ్లు ఆధునీకరణకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతం సిసి రోడ్లు మండలంలో పూర్తిచేశామన్నారు. అధికారులు ప్రజా సమస్యలను గమనిస్తూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వెంటనే తమ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. బాలింతలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ ఖాదర్‌బాషా, ఎంపీడీవో బి.శివనారాయణ, గ్రామసర్పంచి కుంచాల విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి మాకినేని రవిశంకర్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	హలో
వీవీఎస్	ఎంసీఏ - మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీనివాస	టు కంట్రీస్
సుబ్బరాయ	ఒక క్షణం

ప్రత్తిపాడు వార్తలు

చంద్రబాబు హయాంలో రాష్ట్రం సుభిక్షం : రావెల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు, జనవరి 3: చంద్రబాబు హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు అన్నారు. మండల పరిధిలోని తిక్కిరెడ్డిపాలెంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటీ ఏ మాత్రం వెనకడుగు వేయకుండా మరెన్నో ప్రజా రంజక పథకాలను ప్రవేశ పెట్టి పక్కాగా అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానన్నారు. వందల కోట్ల రూపాయల నిధులతో ప్రతి గ్రామంలోనూ సీపీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకు అండగా వుండాలని ఆయన కోరారు. చంద్రన్న సంక్రాతి కానుకను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రేషన్ కార్డుల కోసం అధిక సంఖ్యలో ధరకాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీ శివరాం, జీడీసీసీబీ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీపీ పద్మావతి, జడ్‌పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, నియోజక వర్గ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, మండల ప్రత్యేకాధికారి సత్యవతి, ఎంపీడీవో పావులూరి బాలమ్మ, మండల తెలుగేదేశం పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరామప్రసాద్, అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్మభూమి సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

వట్టిచెరుకూరు, జనవరి 3 : జన్మభూమి - మన ఊరు గ్రామ సభల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వట్టిచెరుకూరు తహసీల్దార్ రాములు నాయక్ తెలిపారు. మండలంలోని అనంతవరప్పాడు, లేమల్లెపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి, మన ఊరు కార్యక్రమాల సందర్భంగా గ్రామ సభలు నిర్వహించారు. సభలకు సర్పంచ్‌లు ముప్పా మోహన మురళి (అనంతవరప్పాడు), కాకుమాను మరియ రాణి (లేమల్లెపాడు) అధ్యక్షత వహించారు. తహశీల్దార్ రాములు నాయక్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మండల జన్మభూమి ప్రత్యేక అధికారి రజని ప్రియ మాట్లాడుతూ పేద వర్గాలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి, ఎంపిడివో సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ సీతామహాలక్ష్మి, ఇవోపిఆర్‌డి సాయి లీల, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, చిగురుపాటి నరసింహరావు, ఎంఇవో ఆదినారాయణ, బి భాస్కరరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అనంతవరప్పాడు, లేమల్లెపాడులో గర్భిణీలకు సీమంతం చేశారు. వివిధ పథకాలలోని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. జన్మభూమి సందర్భంగా అధికారులు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

వ్యానును ఢీకొట్టిన టిప్పర్ - ప్రత్తిపాడు వాసి మృతి



మృతుడు తోడేటి భాగ్యారావు

అశ్వాపురం జనవరి 3 : ఆగిఉన్న వ్యానును బొగ్గులోడుతో వెళుతున్న టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట వద్ద జరిగింది. ఘటన వివరాలిలా ఉన్నాయి... బీఎస్ఎన్ఎల్ కేబుల్ పనులు నిర్వహించే కూలీలు తెల్లవారుజామున కొత్తగూడెం-మణుగూరు జాతీయ రహదారి పక్కన డీసీఎం వ్యాన్‌ను నిలిపి ఉంచి.. కేబుల్ బండిళ్లు దించుతుండగా మణుగూరు నుంచి కొత్తగూడెం వైపుబొగ్గు లోడు తో వెళుతున్న టిప్పర్ ఢీ కొట్టింది. కేబుల్ దించుతున్న పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన శివరాత్రి గోపయ్య (45)అనే కూలీ, వ్యాన్‌డ్రైవర్ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యలమదల గ్రామానికి చెందిన తొడేటి భాగ్యారావు(25) అక్కడికక్కడే మృతి చెందగా, జంగారెడ్డిగూడేనికి చెందిన మరో కూలీ సన్నాసిపేట కనకారావు(46) భద్రాచలం ప్రభు త్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సంఘటనలో మరో ఆరుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి.

మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయిపూలేకు నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

పొన్నూరుటౌన్, జనవరి 3: మహిళా విద్యకు పునాదివేసిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయినులగా ఎంపికైన వారిని సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత హాజరై పలువురు మహిళా ఉపాధ్యాయునులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్.శోభాచంద్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సిపిఐ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షుడు టి.రాజేంద్రప్రసాద్, ఎస్‌కె.రహీంసాహెబ్, నిమ్మకూరు రమేష్‌బాబు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సభలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, యేషయ్య, పివి.శ్రీనివాస్. పి.సత్యనారాయణ, జితేంద్ర పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో....

పొన్నూరు, జనవరి 3: మహాత్మాజ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయిపూలే విద్యారంగానికి, స్త్రీ విద్యను ప్రోత్సహించిన విధూషీమణి అని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.రూత్‌రాణి కొనియాడారు. భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిరావుపూలే జయంతిని నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు బొద్దులూరి రంగారావు అధ్యక్షత వహించారు. జిల్లా వైసీపీ స్థానిక సంస్థల జిల్లా అధ్యక్షుడు బొనిగల వేణుప్రసాద్ మాట్లాడుతూ మహిళా బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వైసీపీ నాయకులు సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ షేక్ సుఫియా, కౌన్సిలర్లు గేరా కుమారి, ఎండి.సలీమాబేగం, షేక్ గౌసియా, షేక్ షర్మిల, మోపర్తి కమలమ్మ, మూకిరి అనీల్‌కుమారి, ఎం.విజయబాబులతో పాటు వైసీపీ నాయకులు షేక్ సుల్తాన్, ఎన్.సురేందర్‌రెడ్డి, అమిరినేని సాంబశివరావు, జెవిఆర్.సుబ్బారావు, బి.వి.ఎస్.కృష్ణ, ఆరేటి మధు, యర్రంశెట్టి రామకృష్ణ, షేక్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో.....

పెదనందిపాడు, జనవరి 3: భారత మొదటి మహిళా ఉపాధ్యాయినీ, మహిళలకు మొదటి పాఠశాలను స్థాపించిన సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే అని ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి గేరా మోహన్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం నిర్వహించారు. కొప్పర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీపీ నగరాజకుమారి, జడ్పీటీసీ శారదలు పెదనందిపాడులో సర్పంచి కొలగాని కోటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి జొన్నకూటి సుబ్బారావు, విశ్రాంత హెచ్ఎం గుగ్గిలం సాయిబాబా, గ్రంథాలయ అధికారిణి బి.అరుణ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు టివి.సుబ్బమ్మ, హెచ్ఎం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి జీఈసీలో యువజనోత్సవాలు

ప్రత్తిపాడు, జనవరి 3: మండల పరిధిలోని యనమదల వద్ద గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో జాన్ 2కే 18 జాతీయ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ఆచార్య కేవీజీ మురళీకృష్ణ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ విభాగంలో మోడల్ ఎక్స్‌పో, ఈఈఈ విభాగంలో ప్రాజెక్టు ఎక్స్‌పో, సీఎస్‌ఈ విభాగంలో కోడింగ్, మెకానికల్ విభాగంలో టెక్నికల్ క్విజ్, ఈసీఈ విభాగంలో సర్క్యూట్ డీ బగ్గింగ్, ఎంబీఏ విభాగంలో బిజినెస్ స్కిల్స్ అండ్ డిజైన్ పోటీ లు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికలను జీఈసీ చైర్మన్ మిరియాల నరహరిరావు ఆవిష్కరించారు.

ఉద్యమంతోనే సమస్య పరిష్కారం

పెదనందిపాడు, జనవరి 3 : ఉద్యమం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని జిల్లా నల్లమడ రైతుసంఘం నాయకులు కొల్లా రాజమోహన్ అన్నారు. స్థానిక కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో బుధవారం రాత్రి నల్లమడ రైతు సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పొడిగిస్తామని మంత్రులు మాట ఇచ్చి తప్పారని త్వరలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మచౌదరి, నాగేశ్వరరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి ద్వారా ప్రజల ముందుకే ప్రభుత్వం

పొన్నూరుటౌన్, జనవరి 3: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకే ప్రభుత్వం వస్తుందని జన్మభూమి కార్యక్రమ నియోజకవర్గ ప్రత్యేకాధికారి జె.మురళి అన్నారు. మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు, బ్రాహ్మణకోడూరు, జూపూడి గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరిగాయి. బ్రాహ్మణకోడూరు సభలో ప్రత్యేకాధికారి జె.మురళి పాల్గొని మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం జరిగే పదకొండు రోజుల పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆ గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల అధికారులు ఉండి స్థానిక ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించాలన్నారు. 11వ రోజున పింఛన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొర్రు సీతమ్మ, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు బొర్రు రామారావు, ఉప ఎంపిపి గుళ్ళపల్లి సునీత, గ్రామసర్పంచులు రామినేని శ్రీనివాసరావు, పెరుగు వెంకటలక్ష్మి, కల్లూరి సూర్యకుమారి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఆర్‌వి.రమణానాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా : ఎంపీపీ శైలజ

కాకమాను, జనవరి 3: కాకుమాను మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధి కొండబాలవారిపాలెంలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అర్హులైన వారికి రేషన్, పింఛన్, చంద్రన్న కానుక, స్కాలర్‌షిప్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి పెద్ది లక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోపీఆర్డీ వరప్రసాద్; సంగండెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, పిహెచ్‌సి చైర్మన్ అగస్టీన్, బొందలపాటి హరిబాబు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అన్నారు. మండల పరిధి వల్లూరులో బుధవారం 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన జానీమూన్ అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని విభజించిన తీరును ఎండగట్టారు.

6న ఏపీసీపీఎస్ ఉద్యోగుల శాంతి ర్యాలీ

పొన్నూరు, జనవరి 3: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం కంటే నూతన పెన్షన్ విధానంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొనటం ద్వంద్వ నీతికి నిదర్శనమని ఎపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.దయానందకుమార్ ఆరోపించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన సిపిఎస్ ఉద్యోగుల కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు నిడుబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి శాంతి ర్యాలీ జరుగుతుందన్నారు.

రైతు బజార్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రతిపాదనలు

చేబ్రోలు, జనవరి 3 : మండల కేంద్రం చేబ్రోలులో కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరింది. అదే స్థానంలో శిథిలావస్థకు చేరిన మార్కెట్‌ను తొలగించి రైతు బజార్ ఏర్పాటుచేయాలని స్థానికులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను కోరటంతో ఆయన జేసీ కృతి కాసుక్లాను కలిసి మండల కేంద్రమైన చేబ్రోలులో రైతు బజార్ ఆవశ్యకతను వివరించి నిధుల మంజూరు చేయాలని కోరారు. రైతు బజార్ నిర్మాణానికి అవసరమైన రూ. 50 లక్షల ప్రతిపాదనలు తయారుచేసి జేసీకి అందచేశారు.

8వ తేదీ నుంచి వాలీబాల్ పోటీలు

రేపల్లె, జనవరి 3: ఆప్తా అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్, గూడపాటి శ్రీనివాసరావు సంయుక్త ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను 8, 9, 10 తేదీల్లో జూనియర్ కళాశాల ఆవరణలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అండర్-17 బాలుర, పురుషులకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు 6వ తేదీ సాయంత్రంలోపు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. వివరాలకు 9848503116, 8500067604 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

పెదపల్లి(నగరం), జనవరి 3: పెదపల్లి గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని చదువుతోపాటు ఇంగ్లీషులో సంభాషించటం, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, శౌరి శివయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.4.8 కోట్లు: ఎంపీపీ



జన్మభూమి సభలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఎంపీపీ వీరయ్య

కారంకివారిపాలెం(నగరం): రోడ్ల నిర్మాణానికి కారంకివారిపాలెంకు రూ.4.6 కోట్లు మంజూరయ్యాయని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కూలీలుగా నమోదు చేసుకుని జాబ్‌కార్డులు పొందిన కూలీలకు 8775 పని దినాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నిరుపేదల సొంత ఇంటికలను నిజం చేస్తూ 28 ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి మంజూరు లభించిందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న పేదలకు తాజాగా మంజూరైన 17 పెన్షన్లతో కలిపి 318 మందికి భరోసా పెన్షన్లను అందచేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో ఎంపీడీవో గణేశ్‌బాబు, ఏడీఏ మేకపోతుల వెంకటేశ్వర్లు, ఏడీ యానిమల్ హస్బెండ్రీ ఎ.రమణమ్మ, స్పెషలాఫీసర్ ధనుంజయ, ఎంఈవో కె.హరిబాబు, అనూష, అప్పారావు, శ్రీవిద్యాక ల్యాణి, గ్రామసర్పంచ్ బి.హనుమాయమ్మ, జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ

పెద్దవరం (నగరం), జనవరి 3: జిల్లా పరిషత్ హైస్కూల్ పెద్దవరంలో 30 మంది పేద విద్యార్థులకు నెలకు వంద రూపాయలు చొప్పున ఇవ్వనున్నట్లు మేజర్ వేదాల రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విచారపు శ్రీనివాసరావు, ఆవలి వెంకటేశ్వరరావు, పరమేశ్వరరావు, నరేంద్ర, సుదర్శనం పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకృష్ణ	ఎంసీపీ
రాజ్యలక్ష్మి	హలో

ఏపీలో అద్భుతమైన అభివృద్ధి

- ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, జనవరి 3: చంద్రబాబునాయుడు నాయకత్వంలో వైద్య, ఆరోగ్య రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని 4,5,6 వార్డుల్లో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి స్పెషలాఫీసర్ ఆర్‌కే ఉజాల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీ, సీహెచ్‌సీల అభివృద్ధికి కృషి చేశామన్నారు. రూ.9 కోట్లతో నిజాంపట్నం, నగరం, ధూళిపూడి వైద్యశాలలను అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు మాట్లాడుతూ రేషన్‌కార్డులు, వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తులు చేసుకున్న వారందరికీ కార్డులు, పింఛన్లు మంజూరు చేయటం జరిగిందన్నారు.

కావూరులో...

చెరుకుపల్లి, జనవరి 3: కుటుంబ వికాసంతోనే సమాజ వికాసం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కావూరు గ్రామంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి ధనుంజయరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతోపాటు వైద్యరంగానికి పెద్ద పీట వేసిందన్నారు. జీడీసీసీబీ చైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం పార్వతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, బి.శరాబంది, సర్పంచ్ పి ఉర్మిళమ్మ, ఎంపీటీసీ వై తిరుమలరాణి, ఉపసర్పంచ్ మండవ తాతాజీ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ టి నరేంద్రనాథ్ ఎంపీడీవో సుభాని తదితరులు పాల్గొన్నారు.

పోటుమెరకలో...

రేపల్లె, జనవరి 3: జన్మభూమి మా ఊరు గ్రామ సభల ద్వారానే గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి దోహదపడుతుందని జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు అన్నారు. బుధవారం మండలంలోని పోటుమెరక, రాజుకాల్వ గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అర్హులకు మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. వివిధ సమస్యలకు సంబంధించి 46 అర్జీలు అందాయి. కార్యక్రమంలో తహసీల్దార్ రమణకుమారి, సీడీపీవో పరిశా రాధాకృష్ణ, సర్పంచ్‌లు రేపల్లె సావిత్రమ్మ, తలశిల పద్మ, రేపల్లె రామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలలో...

జన్మభూమి మాఊరు సభను తుమ్మల గ్రామస్థులు అడ్డుకున్నారు. పశువైద్యాధికారి నెలకు 60 వేలు జీతం తీసుకుంటూ ఒక్కరోజు అయినా వైద్యసేవలు అందించిన దాఖలాలు లేవని, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులకు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని, అలాంటప్పుడు ఈ గ్రామసభలు ఎందుకంటూ గ్రామస్థులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు సమావేశం అరుపులు, కేకలతో స్తంభించింది. ఈవోపీఆర్ఆర్డీ శివశంకరరావు మాట్లాడుతూ పశువైద్యాధికారిని నియమించే విషయమై ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలవటంతో గ్రామస్థులు శాంతించారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు, స్పెషలాఫీసర్ సాయి ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రావు, చోడాయపాలెం ఎస్ఐ సాంబయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని, చైర్మన్ తాడివాక, స్పెషలాఫీసర్ ఉజాల



కావూరులో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని, పక్కన ముమ్మనేని

ఆదర్శ మహిళ సావిత్రీబాయి పూలే: కేసన



సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కేసన శంకరరావు, బీసీ నాయకులు

నిజాంపట్నం, జనవరి 3: వెనుకబడిన వారి అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే ఆదర్శ మహిళ అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. బుధవారం బొర్రావారిపాలెం గ్రామం బీసీ సంఘం ఆధ్వర్యంలో క్రాంతిజ్యోతి సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాది రామస్వామి మాట్లాడుతూ భర్త ప్రోత్సాహంతో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సేవలందించిన సావిత్రీబాయి చిరస్మరణీయురాలన్నారు. అనంతరం అడవులదీవి మేకావారిపాలెం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఆదిశేషు, సూరగాని లక్ష్మి, అరుణ, నాగబాబు, బుచ్చి రామకృష్ణ, మోషే, రిటైర్డు జడ్జి ప్రసాదరావు, న్యాయవాదులు ఐజ్, గోపాలరావు, మేకా వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, యేమినేని రామాంజనేయులు పాల్గొన్నారు.

రేపల్లె 13 వ వార్డులో...

రేపల్లె, జనవరి 3: సావిత్రిబాయి పూలే ఆశయాల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు బెజ్జం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 13వ వార్డులో సావిత్రి భాయ్ పూలే 187వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీహెచ్ సుబ్బులమ్మ, ఆర్.కుమారి, బి.కుమారి, మేకల ప్రసాద్, మువ్వల పల్లవి పాల్గొన్నారు.

ఎంసీపీ ఆధ్వర్యంలో

పట్టణంలోని శివాజీ మున్సిపల్ స్కూల్‌లో బుధవారం మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను ఎంసీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వి.ప్రకాశరావు, హెచ్ఎం సాయి ప్రసాద్‌లు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవగిరి రంగారావు, ఎంసీపీ సభ్యులు జి.బాపారావు, వి.సాంబశివరావు, ఉపాధ్యాయులు ఆంజనేయులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి, జనవరి 3: సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులి లాజర్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సావిత్రిబాయ్ జయంతి వేడుకలు గుళ్ళపల్లి జడ్పీహెచ్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు.



సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న, పీవోడబ్ల్యు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు

గుర్నాథనగర్, హరీస్‌పేటలో జన్మభూమి

నిజాంపట్నం, జనవరి 3: గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి 5వ విడత జన్మభూమి కార్యక్రమం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తహసీల్దార్ అబ్దుల్ వహిద్ అన్నారు. బుధవారం గుర్నాథనగర్, హరీస్‌పేట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న బీమా పరిహారాలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పృథ్వీరాజ్, సర్పంచ్‌లు కోటేశ్వరమ్మ, వెంకటేశ్వరరావు, హెచ్ఓ ఆదాంబాబు, ఏపీయం శ్రీనివాసులరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే అనగాని

చెరుకుపల్లి, జనవరి 3: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన్మభూమి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే అనగాని బుధవారం ప్రారంభించారు. మండల కేంద్రాల్లో మినీస్టేడియం నిర్మాణ ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. గ్రామీణస్థాయిలో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారని, వారంతా జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం అనగాని కబడ్డీ పోటీలను తిలకించారు. అదేవిధంగా విద్యార్థులకు చంద్రన్న విద్యాదీపిక పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధనుంజయరావు, టీడీపీ నాయకులు ఎంఆర్‌కే మూర్తి, ఎం.తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

రెంటపాళ్ళ(సత్తెనపల్లిరూరల్), జనవరి 3: ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుకనుంచి వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనటంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రెంటపాళ్ళలో మంగళవారం జరిగింది. అచ్చంపేట కు చెందిన బత్తుల ప్రవీణ్ ద్విచక్రవాహనంపై అచ్చంపేట వెళుతుండగా గ్రామంలోని పెట్రోల్‌బంకు సమీపంలోకిరాగానే ముందు వెళుతున్న ద్విచక్రవాహనదారులు సడెన్‌గా బైకును రోడ్డు దాటిస్తుండటంతో ఈ వాహనం ఢీకొంది. దీంతో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరో వాహనంపై ఉన్న రాజేష్‌కు కూడా గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రవీణ్ ఫిర్యాదుమేరకు సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు రూరల్ పోలీసులు బుధవారం తెలిపారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు



22వ వార్డులో జరిగిన జన్మభూమి- వార్డు సభలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి, జనవరి 3 : జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి పట్టణంలోని 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ పాతిమా అధ్యక్షతన జన్మభూమి వార్డుసభ జరిగింది. సభలో పాల్గొన్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలలో సత్తెనపల్లి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు తమ పిల్లలను చదివించాలని, మొక్కలు నాటాలని, కట్టుకున్న మరుగుదొడ్ల వాడుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించామన్నారు. వార్డులో నూతన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. రుణ మంజూరు పత్రాలను, పింఛను మంజూరు పత్రాలను అర్హులైనవారికి అందించారు. అర్హులైన వారికి వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు, తెలుగు యువత నేత ఆనంద్‌లు స్పీకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చౌటా శ్రీనివాసరావు, బచ్చు మనోహర్, పున్నయ్యనాయక్, నాయకులు మారెళ్ళ మల్లేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, కౌతరపు శ్రీనివాసరావు, నందం కబ్బయ్య, పట్టణంలోని టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేందుకే జన్మభూమి- మా ఊరు

ప్రజల కష్టాలు తెలుసుకొని వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి సిఎం నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని 2, 12, 22 వార్డుల్లో బుధవారం జన్మభూమి వార్డుసభలు ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన జరిగాయి. సభల్లో పాల్గొన్న రామస్వామి మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని అందరిని ఆదుకోవటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ప్రజల వద్దకు పాలన ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామని, ప్రస్తుతం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్ర ప్రజల మేలుకోరే ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నాయకత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఆయా వార్డుల్లో అర్హులైన వారికి పింఛన్లు, డ్వాక్రా రుణాలు, స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. పిపి యూనిట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి ప్రజలకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. పక్కా గృహాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు కావాలని కోరుతూ పలువురు అర్జీలను అందించారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, డాక్టర్లు రమ్య, రమాదేవి, కౌన్సిలర్లు కేతావత్ పున్నయ్యానాయక్, మార్కెట్ రాజు, నందం ఈశ్వరమ్మ, టిపిఎస్ అనురాధ, టిపిఓ వెంకటేశ్వర్లు, సివ సురేష్‌బాబు, పోట్ల ఆంజనేయులు, మోహన్‌నాయక్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌వలి, భీమానాయక్, పురుషోత్తం నాయక్, పసుపులేటి లింగేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, దర్శి సురేష్, ఎల్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బాలికల వసతి గృహంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సత్తెనపల్లి, జనవరి 3: సావిత్రిపూలే జయంతిని బుధవారం పట్టణంలోని పార్కు ఏరియాలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ నేటితరం విద్యార్థినులు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 120 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి ఉపాధ్యాయురాలై మహిళల కోసం పాఠశాల స్థాపించిందన్నారు. ముందుగా విద్యార్థినులు కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంజి విజయకుమార్, కంటు వెంకటరామయ్య, శివరామకృష్ణగౌడ్, గుంటూరు గోవింద్, ఏడుకొండలు, బూసిరాజు అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, నీలం సుబ్బలక్ష్మి, రామనాథం, వరలక్ష్మి, మదనమోహన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సుగాలీకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోడెల రామకృష్ణారావు, ఇతర ఉపాధ్యాయులు సన్మానించారు.

జేఏసీ ఆధ్వర్యంలో....

జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పూలే పోరాడారన్నారు. మొట్టమొదట ఉపాధ్యాయురాలుగా ఆమె మహిళల విద్యాభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జె పాల్‌రాజ్, ఏకుల విజయకుమార్, ఫ్రాన్సిస్, ఎం రాజశేఖర్, గరికపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

ముప్పాళ్ళ, జనవరి 3: ఐఈడీలో ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రత్యేక అవసరాలు పిల్ల లు వినియోగించుకోవాలని ఐఈడీ ఉపాధ్యాయులు ఆంజనేయులు, అర్జున్ అన్నారు.

కూరగాయల ధరలు

టమాటా : 4-7 వంకాయ-26 బెండకాయ-26, బీరకాయ - 36, కాకరకాయ -22 పచ్చిమిర్చి -29, క్యారెట్ - 52, క్యాబేజి-17 గోరు చిక్కుడు 25-34, దోసకాయ -23, పొట్లకాయ-22, క్యాలీఫ్లవర్-20, బీట్‌రూట్ -31, కీరదోస -20 క్యాప్సికం- 48 బీన్స్ - 44, దొండకాయ- 28, సొరకాయ-10 చిక్కుడుకాయలు- 45, ఉల్లిగడ్డలు - 42, అరటికాయ- 5-6, మునగకాయ-10-15

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	ఒక్క క్షణం
ఈశ్వరసాయి	ప్రాజెక్ట్
శ్రీనివాసా	ఎంసీఏ
సాయికృష్ణ	హలో
నాజ్(పేరేచర్ల)	హలో

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం



పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి మెటీరియల్ అందిస్తున్న శివరాం

భృగుబండ (సత్తెనపల్లిరూరల్), జనవరి 3: జన్మభూమి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. మండలంలోని భృగుబండ, గుండ్లూరు, పాకాలపాడు గ్రామాలలో బుధవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. భృగుబండలో జరిగిన సభలో పాల్గొన్న శివరాం మాట్లాడుతూ గ్రామసభలలో రేషన్‌కార్డులు, పింఛన్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు అన్నారు. ముందుగా ఆయన అధికారులు, ప్రజలచేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు చంద్రన్న స్టడీమెటీరియల్‌ను, సంక్రాంతి సరుకులను చంద్రన్నభీమా ఆర్థిక సహాయాన్ని, ఆటలపోటీల విజేతలకు సర్టిఫికెట్లను అందించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. చిన్నారులచేత సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కట్టా రమేష్, గొట్టిముక్కల వెంకాయమ్మ, ఎంపీటీసీలు గొర్రెపాటి సుశీల, దుగ్గి గంగరత్నం, ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, పార్టీ నాయకులు ఆళ్ళ సాంబయ్య, కోమటినేని శ్రీనివాసరావు, నలజాల కృష్ణప్రసాద్, అన్నదాను వెంకటరామయ్య, శంకరరావు, శివరాఘవరావు, బొజ్జా నాగేశ్వరరావు, అజయ్, ఎంపీడీవో పద్మాకర్, తహసీల్దార్ శంకరబాబు, ఏఓ నరేంద్రబాబు, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి గ్రామకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ముప్పాళ్ళ, జనవరి 3 : మండలంలోని దమ్మాలపాడులో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా దమ్మాలపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు బుధవారం నిర్వహించారు. ముగ్గుల పోటీలో విద్యార్థినులు జన్మభూమి - మాఊరు లోగోను అందంగా వేశారు. దీంతో ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు.

గర్నెపూడిలో వైసీపీ రచ్చబండ, పల్లెనిద్ర

గర్నెపూడి(సత్తెనపల్లిరూరల్), జనవరి 3: మండలంలోని గర్నెపూడిలో బుధవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ నేత అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, ఎంపిటీసీలు వడ్డుల భూలక్ష్మి, కళ్ళం విజయభాస్కరరెడ్డి, నాయకులు కట్టా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాల పరిశీలన

ముప్పాళ్ళ, జనవరి 3 : మండలంలోని తురకపాలెంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట వర్క్‌ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు యద్దనపల్లి రాయన్న తదితరులు ఉన్నారు.

సమగ్ర అభివృద్ధే జన్మభూమి లక్ష్యం

- స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు


జన్మభూమి- మా ఊరు సభలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

ముప్పాళ్ళ, జనవరి 3: గ్రామాలు బాగుపడి, ప్రజలు అభివృద్ధి చెందటమే జన్మభూమి- మా ఊరు ముఖ్య ఉద్ధేశ్యమని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని దమ్మాలపాడులో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మాలపాడు గ్రామంతో తనకు 60 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో దమ్మాలపాడు గ్రామంలో 11 కోట్ల 60 లక్షల రూపాయలను ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఖర్చు పెట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాడని అన్నారు. వృద్ధులకు 200 రూపాయల నుండి 1000 రూపాయలను పించన్ రూపంలో అందజేయటం, క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి కానుకలను అందజేయటం, చంద్రన్న బీమా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యవతులకు వివాహం క్రింద నగదు అందజేయటం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందజేయటం ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు.

ఎన్ఆర్ఐల సహకారాన్ని తీసుకోవాలి

గ్రామంలోని ఎన్ఆర్ఐలందరినీ సంవత్సరానికి ఒకరోజు పిలిపించి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. ముందుగా గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్, 14వ ఆర్థిక సంఘం, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. పంట పొలాలను డ్రోన్ ద్వారా పరిశీలించేందుకు జియో ఫెన్సింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. రైతురథం ట్రాక్టర్‌ను, తైవాన్ పవర్ స్ప్రేయర్లను, ఆయిల్ ఇంజన్లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి, ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, యువత అధ్యక్షుడు గంగారాం ఖాసిం, శిరిగిరి వెంకటరావు, ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ సుజాత, నాయకులు శిరిగిరి శ్రీను, బత్తుల నాగేశ్వరరావు, శిరిగిరి వెంకటేశ్వరరావు, తోడేటి రవి, పాతూరి కోటేశ్వరరావు, రావిపాటి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు యలమందరావు, అప్పారావు, సర్పంచ్ దరువూరి శ్రీను, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొక్కిసం శ్రీనివాసరావు, రాయిడి శ్రీను, రాయిడి పూర్ణయ్య, శ్యాంసన్ తదితరులు ఉన్నారు.

వైద్య సిబ్బంది పనితీరు మార్చుకోవాలి


మందపాడు జన్మభూమి కార్యక్రమంలో వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తాడికొండ ఎమ్మెల్యే శ్రావణకుమార్

మేడికొండూరు, జనవరి 3 : వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో మీరెందుకు అలసత్వం వహించారో చెప్పాలంటూ స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారుపైన, సిబ్బందిపైనా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని మందపాడు గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గర్భిణుల గురించి, పిల్లల ఆరోగ్యంపై ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో 95శాతం మాత్రమే టీకాలు వేశారని, మిగతా వారిని ఎందుకు వదలి వేశారని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో వారు ఉండడం లేదని చెప్పగా ఇటువంటి కబుర్లు చెప్పవద్దని, పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. ఇదే గ్రామంలో ప్రసవం తరువాత ముగ్గురు శిశువులు మృతి చెందారన్న విషయం మీకు తెలుసా అని వైద్యాధికారులను ప్రశ్నించారు. చనిపోయిన మాట వాస్తవమేనని, ఆయితే వారు ఇతర ఆసుపత్రులలో పుట్టారని వివరించారు. మీ పీహెచ్‌సీలో ఎందుకు కాన్పులు చేయడం లేదని ఎమ్మెల్యే శ్రావణకుమార్ ప్రశ్నించగా స్థానిక పీహెచ్‌సీ భవనాలు శిదిలావస్థకు చేరుకోవడంతో ఇక్కడ కాన్పులు చేయడం లేదని వివరించారు. అనంతరం ప్రధాన మంత్రి మాతృత్వవందన యోజన పథకం గురించి ప్రజలందరికి వివరించాలని ఎమ్మెల్యే శ్రావణకుమార్ సూచించారు. ప్రజలందరూ ఆనందం ఉండాలని కుటుంబ వికాసం క్రింద ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, మరుగు దొడ్ల నిర్మాణం వంటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం కోసం వేధిస్తే 1100 నంబరు ఫోన్ చేస్తే ప్రభుత్వమే ముందు డబ్బు ఇచ్చి ఆ తరువాత అధికారులపై చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. పేదల సమస్యలపై వెంటనే స్పందించే ప్రభుత్వం తమదని చెప్పారు. ఇళ్ల మంజూరులోను, బిల్లుల చెల్లింపులలోను ఎవరిని ప్రలోభ పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి గ్యాస్ కనెక్షన్ ఇస్తామని చెప్పారు. మేడికొండూరు జడ్పీటీసీ సాంబశివరావు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తులు భారీగా వచ్చాయి. అప్పట్లో సమస్యలు పరిష్కరించేందుకు తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందని, ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదని, ఎవరికి ఏమి కావాలో చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, నియోజక వర్గ ప్రత్యేకాధికారి మల్లేశ్వర కుమార్, గ్రామ సర్పంచ్ అల్లు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కనకమేడల అరుణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రాన్సిస్ కుటుంబాన్ని ఆదుకుంటాం

భృగుబండ (సత్తెనపల్లిరూరల్), జనవరి 3: బుల్లా ఫ్రాన్సిస్ కుటుంబసభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ నేత బుల్లా ఫ్రాన్సిస్ మృతదేహాన్ని బుధవారం భృగుబండలో ఆయన సందర్శించి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కోడలు పావనికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని, మనుమళ్ళను 10వ తరగతి వరకు డాక్టర్ కోడెల సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా చదివిస్తామన్నారు. ఫ్రాన్సిస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, మండల టీడీపి అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, గ్రామ మాజీ సర్పంచ్ అన్నదాసు వెంకటరామయ్య, యార్డు మాజీ డైరెక్టర్ అన్నదాసు శంకరరావు, దుగ్గి పున్నయ్య, బొజ్జా నాగేశ్వరరావు, అన్నదాసు శివరాఘవరావు ఉన్నారు.

ఆర్యవైశ్య మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

సత్తెనపల్లి, జనవరి 3: ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మద్ది పద్మజ అన్నారు. బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న మద్ది పద్మజ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు గతంలో కంటే నేడు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, రాజకీయ నాయకులుగా రాణిస్తున్నారన్నారు. సంఘం తరపున సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంఘ పట్టణ అధ్యక్షురాలిగా జవ్వాజి లక్ష్మి, కార్యదర్శిగా రంగా రమాదేవి, కోశాధికారిగా నాళం పార్వతిదేవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘ నాయకులు పరిటాల ధనలక్ష్మి, సుబ్బుల రామరత్నం, వెలుగూరి బేబి అంజనీసరోజిని, తూనుగుంట్ల నాగకన్యకుమారి, కొత్త విజయలక్ష్మి, ప్రమీలారాణి, కూకుట్ల లక్ష్మి, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు ఆతుకూరి నాగేశ్వరరావు, నాయకులు కొత్త రామకృష్ణ, కొత్త వెంకటసత్యానారాయణ, జమిలి రాధాకృష్ణమూర్తి, పెరుమళ్ళ లక్ష్మిశివన్నారాయణ, కట్టమూరి అప్పారావు, జవ్వాజి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి : అంబటి

సత్తెనపల్లి, జనవరి 3: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని వైసీసీ నియోజకవర్గ సమన్వయకర్త ఏ రాంబాబు అన్నారు. బుధవారం సాయంత్రం వైసీపీ కార్యాలయంలో వైసీపి ముఖ్య నాయకుల సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల్‌మీరాన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధం కావాలన్నారు. ఇంకా వివిధ అంశాల గురించి సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కళ్ళం వీరభాస్కరరెడ్డి, కట్టా సాంబయ్య, కోడిరెక్క దేవదాసు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ మాబు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చల్లంచర్ల సాంబశివరావు, నాయకులు దుగ్గి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

సత్తెనపల్లి, జనవరి 3: చంద్రన్న విద్యాజ్యోతి పథకం ద్వారా పదో తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని సుగాలీకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చంద్రన్న విద్యాజ్యోతి పథకం కింద 125 మంది విద్యార్థులకు పదో తరగతి స్టడీమెటిరియల్‌ను విద్యార్థులకు అందించారు. అనంతరం 350 మందికి యూనిఫాం పంపిణీ చేశారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

భీమవరం(సత్తెనపల్లిరూరల్), జనవరి 3: మండలంలోని భీమవరం వడ్డెర కాలనీకి చెందిన వేముల ఎల్లమ్మ మంగళవారం మృతిచెందారు. మృతురాలిది బీద కుటుంబం కావటంతో విషయం తెలుసుకున్న గ్రామ టీడీపీ నేత కొల్లు మల్లేశ్వరరావు బుధవారం మృతదేహాన్ని సందర్శించి పూలదండ వేసి నివాళులు అర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 3 వేల రూపాయల నగదును అందించారు. గ్రామ వడ్డెర సంక్షేమ సంఘం ద్వారా కూడా మృతురాలి కుటుంబసభ్యులకు 2 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

ఏఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు



విద్యార్థులతో కరస్పాండెంట్ శివకుమార్ తదితరులు

తెనాలి టౌన్, జనవరి 3 : చెన్నైకు చెందిన ఐటీ సంస్థ సెర్కో డిసెంబర్ 29న ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 55 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. బుధవారం కళాశాలలో విలేకరులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలో 400 మందికి పైగా విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. కళాశాలలో ప్రతి విద్యార్థి ఉద్యోగంతో బయటకు వెళ్లేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ సెర్కో సంస్థలో ఒకేసారి 55 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషకరమన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ శివకుమార్ తదితరులు అభినందించారు.

స్త్రీ విద్యా వ్యాప్తికి సావిత్రిబాయి కృషి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి, తదితరులు

ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, జనవరి 3 : స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే సదా చిరస్మరణీయులని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక 5వ వార్డులోని జన్మభూమి సభా ప్రాంగణం వద్ద టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జన్మభూమి ప్రత్యేక అధికారి కె.ప్రసన్నలక్ష్మి, కమిషనర్ కె.శకుంతల తదితరులు ఘనంగా నివాళులర్పించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయిపూలే మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌసియా బేగం, దనావత్ దుర్గ, దేవినేని రమాదేవి, అన్నం మల్లేశ్వరి, దేవినేని రమణమ్మ, చావా సుమతి, మహ్మద్ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

జన్మభూమి సభలో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్



రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు

తెనాలి టౌన్, జనవరి 3 : ప్రభుత్వ వైద్యశాలలో అత్యాధునిక వసతులు కల్పించి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. జన్మభూమి- మా ఊరు లో భాగంగా 5, 6, 7, 8 వార్డుల గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ, వివిధ అంశాలపై ప్రజలతో నేరుగా చర్చించేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగా ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ప్రజారోగ్యాన్ని సంరక్షించేందుకు పట్టణంలో ప్రతి ఇంటికి మంచి నీటి కనెక్షన్లు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్, ఎమ్మారై, ఎక్స్‌రే, ఉచిత వైద్య పరీక్షలతో పాటు అత్యాధునికమైన ఎన్ఐసీయూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో నిర్మించి మాతా, శిశు వైద్యశాలను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా రూ.2.50 లక్షల వరకు వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. జన్మభూమి ప్రత్యేక అధికారి కె.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలును పరిశీలించేందుకు జన్మభూమి దోహదం చేస్తుందన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆయా కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరుతో పాటు చంద్రన్న బీమాతో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ, అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలిపారు. అనంతరం పెన్షన్లు, రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణ మంజూరు పత్రాలు అందజేశారు. జన్మభూమి-మా ఊరు పురస్కరించుకుని వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార అవగాహన ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, ఎండీ నియాజుద్దీన్, కౌన్సిలర్లు మాదల కోటేశ్వరరావు, లక్ష్మికుమారి, దుర్గ, గాయత్రి, గౌసియాబేగం, డీఈ మన్నే నరసింహారావు, టీడీపీ నాయకులు కొల్లూరు శ్రీధర్, రావి కృష్ణమోహన్, తాడిబోయిన హరిప్రసాద్, నసీమ్, నాసర్, గుమ్మడి ప్రసాద్, సీడీపీవో శైలజ, డాక్టర్ ప్రేమ్ చంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'శశిరేఖా పరిణయం' యక్షగాన ప్రదర్శన రేపు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

తెనాలి టౌన్, జనవరి 3 : తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో 5వ తేదీ సాయంత్రం శశిరేఖా పరిణయం కూచిపూడి యక్షగాన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అర్బన్ బ్యాంకు చైర్మన్ సోమవరపు నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ సౌజన్యంతో రాష్ట్రంలో తొలిసారిగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాఖమూరి చిన్నా, రావినూతల శ్రీరామమూర్తి, కన్నెగంటి శ్రీనివాసరావు, గుమ్మడి శ్రీధర్, అన్నాం పిన్నారావు పాల్గొన్నారు. శశిరేఖా పరిణయ కరపత్రాలను ఆవిష్కరించారు.

టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా మురళి



నియామక పత్రం అందజేస్తున్న హరిప్రసాద్ తదితరులు

తెనాలి టౌన్, జనవరి 3 : టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా మారెళ్ల మురళి నియమిస్తూ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు థామస్ ప్రకటించినట్లు పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్య క్షుడు తాడిబోయిన హరిప్రసాద్ తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీల అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పలు వురు బీసీ నాయకులు మురళిని అభినందించి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జొన్నాదుల మహేష్, చేపూరి సాంబశివరావు, మైలా వెంకటేశ్వరరావు, హైమారావు, సౌపాటి కిరణ్, చెన్ను నాగేశ్వరరావు, శివనాగేశ్వరరావు, అంకమ్మరావు, గణపతి, పిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

తెనాలి టౌన్, జనవరి 3 : స్థానిక మండల వనరుల కేంద్రంలో బుధవారం ఏపీటీఎఫ్ 2018 డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యా శాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవసరమైన జీవోలు సర్వీస్ రూల్స్ డైరీలో పొందుపరచడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, యోహాను, ఉదయభాస్కర్, నాగాంజనేయులు, పూర్ణచంద్రరావు, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

టూ టౌన్ ఎస్ఐగా రామదుర్గారావు



తెనాలి క్రైం, జనవరి 3 : పట్టణ టూ టౌన్ ఎస్ఐగా కిలారి రామదుర్గారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1979లో కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో ఉద్యోగం చేపట్టి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్‌గా పదోన్నతి పొందారు. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా తొలి పోస్టింగ్ తెనాలి టూ టౌన్‌లో చేయడం సంతోషకరంగా ఉందని ఎస్ఐ దుర్గారావు అభి ప్రాయపడ్డారు. డీఎస్పీ స్నేహిత, సీఐ కళ్యాణ్‌రాజ్‌లకు రిపోర్టు చేసి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తన శక్తి వంచన లేకుండా స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ వివరించారు.

కొల్లిపర ఎస్ఐగా శ్రీనివాసరెడ్డి



కొల్లిపర, జనవరి 3 : కొల్లిపర ఎస్ఐగా కె. శ్రీనివాసరెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మూడు రోజుల క్రితం జరిగిన బదిలీలో కొల్లిపర ఎస్ఐగా ఆయన నియమితులయ్యారు. ఇప్పటి వరకు బాపట్ల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బందిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పనితీరు మెరుగు పరచటానికి తగిన కృషి చేస్తానన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించటానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- టు కంట్రీస్, **స్వరాజ్-** సప్తగిరి, **వీనస్-** టెన్, **గెయిటీ** - ఆక్సిజన్, **ప్రియ-** ఎంసీఏ, **శ్రీప్రియ** - హలో, **అలంకార్** - చిరుత, **లక్ష్మి** - ప్రాజెక్ట్, **శ్రీలక్ష్మి** - మిడిల్ క్లాస్ అబ్బాయి, **సంగమేశ్వర-** టైగర్ జిందా హై, **మినీ సంగమేశ్వర-** జూమంజీ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

రైతు బజారులో

కూరగాయల ధరలు : కిలో రూపాయల్లో

టమోటా 9 వంకాయ 20, బెండ 24, మిర్చి 20, కాకర 20, బీర 36, క్యాబేజి 15, క్యారెట్ 48, దొండ 22, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 46, గోరుచిక్కుడు 24, దోస 20, పొట్ల 10, సొర 10, అరటి(1) 5, పెద్దచిక్కుడు 30, చామ 34, ములక్కాయ 12, ఆకుకూర-కట్ట 3, బీట్ రూట్ 26, కీర 18, బీన్స్ 40, క్యాప్సికం 44, నిమ్మకాయలు (డజను) 10

పేదల అభివృద్ధికి ప్రాధాన్యం

తెనాలి క్రైం, జనవరి 3 : పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి బుధవారం మండలంలోని జగ్గడి గుంటపాలెం, పెదరావూరులో నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి, నూతన రేషన్ కార్డులు, విద్యార్థులకు దుస్తులు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, జీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మారౌతు సీతారామయ్య, సర్పంచ్ కుదరవల్లి ఉమాశ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు కావూరి చంద్రమోహన్, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో వాణి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తెనాలి టౌన్, జనవరి 3: మారీసుపేట పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తమాసు హేమశ్రీనివాసరావు, యక్కల శ్రీమన్నారాయణ, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి సీఎం కృషి

ఎమ్మెల్యే ఆలపాటి


రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

పిడపర్రు(కొల్లిపర), జనవరి 3 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం గ్రామంలో జన్మభూమి -మా ఊరులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మండల ప్రత్యేక అధికారి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ప్రభుత్వం పేదరికం నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. జన్మభూమి ఒకపార్టీది కాదని, అందరి వేదిక అన్నారు. ప్రజాసమస్యలను అధికారులకు తెలియజేస్తే వాటిని పరిష్కరించటానికి వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాక్, తహసీల్దార్ వెంకటరమణమూర్తి, పంచాయతీరాజ్ డీఈ తాడిపర్తి బాపిరెడ్డి, ఎంపీడీవో విజయాలక్ష్మణ్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, ఐసీడీఏస్ పీడీ సుఖజీవన్‌బాబు, టీడీపీ నాయకులు తూమాటి రాజశేఖర్, వేమూరి మోహన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తున్న సీఎం

దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సాంబిరెడ్డి

పిడపర్తిపాలెం(కొల్లిపర), జనవరి 3 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో న్మభూమి- మా ఊరు ఆయన ప్రసంగించారు. తహసీల్దార్ వెంకటరమణ మూర్తి అధ్యక్షత వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కృష్ణప్రియ, పంచాయతీరాజ్ డీఈ తాడిపర్తి బాపిరెడ్డి, ఐసీడీఏస్ పీడీ సుఖజీవన్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

రాజకీయాలతో పనిలేదు: ఆనందబాబు

చుండూరు, జనవరి 3: అభివృద్ధి విషయంలో రాజకీయాలతో పనిలేదని మంత్రి ఆనందబాబు బుధవారం అన్నారు. స్థానిక జన్మభూమిలో వైసీపీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎంపీపీ అప్పిరెడ్డి, జడ్పీటీసీ కొండా శివ పార్వతమ్మ, సర్పంచ్ గాదె శివరామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు మంత్రితో మండల సమస్యలు వివరించారు. గ్రామాలకు నిధులివ్వాలని మంత్రి ఆనందబాబును కోరారు. పార్టీ అధికారంలో ఉన్న మండలాల కన్నా చుండూరులోనే అధిక మొత్తం మాఫీ జరిగిందని, పెద్ద రైతులున్నా వారికీ లబ్ధి చేకూరిందని మంత్రి బదులిచ్చారు. సభకు మంచి స్పందన లభించింది.

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

కొల్లూరు, జనవరి 3 : జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఎస్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మండలంలోని రావికంపాడు ఎంపీపీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు చందా నరసింహారావు మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎన్నో సేవలు అందించడంతో మహిళలలో చైతన్యం తీసుకువచ్చారని ఆమెను అందరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ కార్యదర్శి రవిబాబు, సభ్యులు మోహనరావు, రాజు, ఉదయభాస్కర్, శ్రీనివాసరావు, రాజేంద్ర, విశ్వేశ్వరరావు, నాగరాజు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

తూర్పు కాల్వకు నీరు

అమృతలూరు, జనవరి 3 : కృష్ణా పశ్చిమ డెల్టా తూర్పు ప్రధాన కాల్వకు నీరు విడుదల చేశారని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ప్రస్తుతం నీటి మట్టాలు తక్కువగా ఉండడంతో తక్కువ పరిమాణంలో నీటి విడుదల జరుగుతుందని రైతులు గమనించి కాల్వలకు అడ్డుకట్టలు వేయవద్దని సూచించారు. నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.

మందుల వితరణ

ఇంటూరు(అమృతలూరు) జనవరి 3 : స్థానిక పీహెచ్సీలో ఆస్మా రోగులకు మందులను దాత కొరటాల శ్రీరామమూర్తి బుధవారం వైద్యాధికారి కృష్ణకిషోర్‌కు అందజేశారు. కార్యక్రమంలో కొరటాల లీల సత్యసాయి, మైనేని రత్నప్రసాద్, కూచి పూడి మోహనరావు, పాలేటి వినయ్, సజ్జా రమణ, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే స్త్రీకి విముక్తి



దుగ్గిరాల: విద్యతోనే స్త్రీకి విముక్తి సాధ్యమని చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని ఈమని జడ్పీ హైస్కూల్ హెచ్ఎం. ఎం.ఏడు కొండలు పేర్కొన్నారు. జడ్పీ హైస్కూల్లో సావిత్రి బాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే, కులవ్యవస్థకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని వివరించారు. పాణాలను పణంగా పెట్టిన మహనీయురాలని తెలిపారు. ఈసందర్భంగా సీనియర్ ఉపాధ్యాయిని కె. లక్ష్మీకమలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగభూషణం, ధనలక్ష్మి పాల్గొన్నారు.

దాడి కేసులో జైలుశిక్ష

దుగ్గిరాల: భర్తపై దాడి చేసిన కేసులో భార్యతో పాటు సహకరించిన మరో వ్యక్తికి జైలుశిక్ష, జరి మానా విధించారు. పోలీసుల వివరాల ప్రకారం, మండలంలోని పెదకొండూరుకు చెందిన కొలక లూరి రవిబాబుపై దాడికి పాల్పడిన కేసులో భార్య కొలకలూరి స్వర్ణకుమారి, కొండూరు రవిలకు 6 నెలల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు.

మంజూరు పత్రం అందజేత

అమృతలూరు, జనవరి 3: మూల్పూరులో పౌలు తాతయ్య ఇటీవల మరణించాడు. చంద్రన్న బీమా కింద ఆయన కుమారుడు బాలకోటేశ్వరరావుకు రూ.రెండు లక్షల మంజూరు పత్రం ఎంపీడీవో శ్రీనివాసులు, మూల్పూరు మాణిక్యారావు అందజేశారు. కార్యక్రమంలో ఐమళ్ల ప్రమోద్, కొల్లూరు రాజేంద్రప్రసాద్, కృష్ణప్రసాద్, రావి శివాజి, బసవయ్య, ఏపీఎం త్యాగరాజు పాల్గొన్నారు.

ఉగాది నాటికి అర్హులందరికీ పింఛన్లు



బేబీకిట్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మధుసూదన ప్రసాద్

మూల్పూరు, యడవూరు (అమృతలూరు) జనవరి 3 : మండలంలోని మూల్పూరు, యడవూరుల్లో బుధవారం జన్మభూమి-మాఊరు నిర్వహించారు. మూల్పూరులో సర్పంచ్ రోజ్‌మేరీ అధ్యక్షత వహించారు. సభలో ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి మాట్లాడుతూ రానున్న ఉగాది నాటికి అర్హులందరికీ పింఛన్లు అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ కూచిపూడి విజయ మాట్లాడుతూ డెల్టా ప్రాంతం సుభిక్షంగా ఉండేందుకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు పడుతున్న ఎనలేనిదిన్నారు. విద్యార్థులకు స్టడీమెటీరియల్, లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పర్యావరణంపై నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లలితకుమారి, ఆర్ఐ బ్రహ్మం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుచిత్ర, ఈఈ బసవయ్య, యడవూరులో తహసీల్దార్ అజయ్‌కుమార్ రాజు, సర్పంచ్ నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు..

కొల్లూరు, జనవరి 3 : మండలంలో బుధవారం క్రాప, ఈపూరుల్లో జన్మభూమి-మాఊరు సభలో ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, జడ్పీటీసీ కోసూరి అప్పయ్యలు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ అరులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈపూరులో గర్భిణులకు ఎంపీపీ, జడ్పీటీసీ సీమంతం కింద దుస్తులు, పసుపు, కుంకుమ అందజేశారు. జన్మభూమి సభలో నూతన రేషన్ కార్డులు, పింఛన్లు విద్యార్థులకు ఉపకార వేతనాలు, బేబీకిట్‌లు, డ్వాక్రా మహిళలకు మూడో విడత రుణమాఫీ పత్రాలను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, సీడీపీవో అనూరాధ, ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఏపీఎం కృపాసాగర్, డాక్టర్ రవిబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంపీపీ నాగమల్లేశ్వరి

నేడు మంత్రి సునీత పర్యటన

వేమూరు, జనవరి 3 : జన్మభూమి-మా ఊరు లో భాగంగా గురువారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత వేమూరు మండలం జంపనికి విచ్చేయనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు గాజుల కృష్ణమూర్తి తెలిపారు. మంత్రి ఆనందబాబు, జిల్లా అధికారులు హాజరవుతారని, పార్టీశ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వానికి అండగా ఉండాలి



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న విజయబాబు

వేమూరు, జనవరి 3 : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి ప్రతి కుటుంబం అండగా ఉండాలని ఏఎంసీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు కోరారు. జన్మభూమి-మా ఊరులో భాగంగా బుధవారం, కుచ్చెళ్లపాడు, వెల్లబాడులో గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు, తాడికొండ సుధీర్‌బాబు, యల్లమాటి రాజు అధ్యక్షత వహించారు. రేషన్ కార్డులు, గృహ నిర్మాణం మంజూరు పత్రాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సువర్చల, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ సత్యకుమార్, ఏవో విజయబాబు, ఏఈలు సేవానాయక్, చంద్రశేఖరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమాజ వికాసంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



జన్మభూమి-మా ఊరు సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

భట్టిప్రోలు, జనవరి 3: సమాజ వికాసంతోనే రాష్ట్రాభివృద్ధి వైపు పయనించగలుగుతుందనే లక్ష్యంతో పది సూత్రాలతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని డివిజన్ స్పెషలాఫీసర్ రత్నకుమార్ జాహర్ అన్నారు. 5వ విడత జన్మభూమి గ్రామ సభను బుధవారం మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, జీవనోపాధి, అభివృద్ధి, రోడ్లు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా సమాజ వికాసాన్ని సాధించవచ్చని ఆయన వివరించారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేలు ఆదాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా సాధికార మిత్రలను ఏర్పాటు చేశారని తెలిపారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి ఏవైనా సమస్యలుంటే తక్షణం పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నందున తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చీకటి భుజంగరావు, ఎంపీపీ వాకా సుధ, ఎంపీఈవో సాంబశివరావు, తహసీల్దార్ కేఎల్ ప్రసాద్, ఈవోపీఆర్డీ సునీత, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత



వేమూరు, జనవరి 3: మండలంలోని చావలికి చెందిన కత్తి జాలమ్మ అంత్యక్రియల నిమిత్తంగా చంద్రన్న బీమా రూ.5 వేలు ఆమె భర్త మల్లేశ్వరరావుకు బుధవారం బీమా మిత్ర గాయత్రి అందించారు. టీడీపీ నాయకులు శివరామకృష్ణ, పద్దయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

కొల్లూరు, జనవరి 3 : పదో తరగతి విద్యార్థి అదృశ్యం అయినట్లు ఎస్ఐ అశోక్‌కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని చిలుమూరులోని ఓ విద్యా సంస్థకు చెందిన కాటూరి కృష్ణప్రసాద్ కనిపించడం లేదని సంస్థ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి

వేమూరు, జనవరి 3 : జంపని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలోని 12 మంది ఉపాధ్యాయినులను ఇన్‌చార్జి హెచ్ఎం వరలక్ష్మి అధ్యక్షతన సన్మానించారు.

వైభవంగా రామకోటి ఉత్సవాలు

భట్టిప్రోలు, జనవరి 3: శ్రీరామనామస్మరణ కోటి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అద్దేపల్లిలోని రామనామ క్షేత్రం ఆవరణలో బుధవారం శ్రీరామనామ సప్తాక్షరీ పటం నగరోత్సవాలను నిర్వహి ంచారు. భక్తులు లిఖించిన సప్తాక్షరీ గ్రంథాలను కొన్నిపాటి శ్రీనివాసు-నాగలక్ష్మి దంపతులతో బ్రాహ్మణులు పూజలు జరిపించారు. శ్రీరామరామ రజిత పటం, సప్తాక్షరి లిఖిత గ్రంథాలను నగరోత్సవం చేశారు. కార్యక్రమాలను ఆధ్యాత్మిక సంఘం సభ్యులు పర్యవేక్షించారు.

ధర్మారావు మృతి పార్టీకి తీరనిలోటు

భట్టిప్రోలు, జనవరి 3: టీడీపీ సీనియర్ కార్యకర్త వేసంగి ధర్మారావు మృతి పార్టీకి తీరనిలోటని జీడీసీసీబి ఛైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య అన్నారు. మండలంలోని చింత మోటుకి చెందిన ధర్మారావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం ధర్మారావు మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.నాగవీరబసయ్య, జి.శేఖరం, వి.నాగయ్యచౌదరి, వి.వెంకటేశ్వరరావు, డి.రవికుమార్, కె.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

దుగ్గిరాల, జనవరి 3 : విద్యుత్ లైన్‌ను రామచంద్రపురం వైపు నుంచి వీర్లపాలెం వైపునకు మార్చాలని గ్రామస్తులు కోరారు. జన్మభూమికి హాజరయ్యేందుకు వచ్చిన అధికారులను నేరుగా కరకట్టకు వెళ్లే రోడ్డుకు తీసుకువెళ్లి విద్యుత్ స్థంబాల కోసం తీసి వదిలేసిన గుంతలను చూపారు. రైతులకు సమస్యగా మారిందని చెప్పగా, దళితవాడ వైపు విద్యుత్ లైన్ వేసేందుకు అంగీకరించబోమని దళిత మహిళలు స్పష్టం చేశారు. కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.



అధికారులు ప్రభుత్వ పథకాలు వివరించారు. ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, సర్పంచ్ సాంబ శివరావు, టీడీపీ నేత నెమలికంటి దాసు, ఈవోపీఆర్డీ ఎన్. నాగులక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రేషన్ కార్డులకు 17 అర్జీలు, ఎన్టీఆర్ గృహాలకు 7, జాబుకార్డులకు 3, పింఛన్లకు 28 అర్జీలు, నివేశన స్థలాల కోసం 13 అర్జీలు వచ్చినట్లు అధికారులు వివరించారు.

◄ ఏఈ బసవరాజును ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

సీజీజీబీని తనిఖీ చేసిన రీజనల్ విజిలెన్స్ ఆఫీసర్

శావల్యాపురం, జనవరి 3 : స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ను బుధవారం మూడు జిల్లాల రీజనల్ చీఫ్ విజిలెన్స్ అధికారి బీవీఆర్ మూర్తి వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. బ్యాంక్ రుణాలు, వసూళ్లు తదితర వివరాలను బ్యాంక్ మేనేజర్ ఈదూరి చంద్రశేఖర్‌ను అడిగి తెలుకున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న రీజనల్ విజిలెన్స్ ఆఫీసర్ బీవీఆర్ మూర్తి

పాఠశాల తనిఖీ

శావల్యాపురం, జనవరి 3 : మండలంలోని మతుకుమల్లిలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈవో సాంబశివరావు వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

వినుకొండ, జనవరి 3 : నియోజకవర్గ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక తేజా స్టూడియోలో సమావేశం నిర్వహించారు. సంఘం నూతన అధ్యక్షుడు వంగవల్లి బ్రహ్మం ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా పులిపాక నాగమల్లేశ్వరరావు, ట్రెజరర్‌గా ఎస్‌కె. సిరాజ్, ఉపాధ్యక్షుడిగా ఎం.వెంకట్రావు, బి.హనుమంతరావు, లాల్‌హుస్సేన్, సుబ్బారెడ్డిలు, ఉప కార్యదర్శులుగా జి.మల్లికార్జునరావు, రాజేష్, అంకాలు, అంజి, పవన్, ఉప కోశాధికారిగా జి. శ్రీనివాసరావులను నియమించారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

వినుకొండ, జనవరి 3 : ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతిని స్థానిక రవీంద్ర హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.ఆర్.దేవి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు పూలే అని కొనియాడారు.

● శావల్యాపురం, జనవరి 3 : మండలంలోని శానంపూడి ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత సావిత్రీ బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● ఈపూరు, జనవరి 3 : మహిళల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత సావిత్రీబాయి పూలే అని ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో పూలే జయంతిని జరిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



వినుకొండలో... నివాళులు అర్పిస్తున్న చిత్రం

లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ఊరేగింపు



లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహ ఊరేగింపు

వినుకొండరూరల్, జనవరి 3 : ధనుర్మాస సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పాటిమీద బజారు రామాలయం వద్ద నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపును బుధవారం నిర్వహించారు. పాడి పంటలు పండాలని, గ్రామాభివృద్ధికి నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వాహకులు మాల్యాద్రి తెలిపారు.

6న ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

వినుకొండ, జనవరి 3 : ఈనెల 6న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరవుతారని చెప్పారు.

అపరిష్కృతంగా ఉన్న

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

• ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండలో చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు , బొల్లాపల్లిలో.. శ్రీమంతాలు నిర్వహిస్తున్న జీవీ

వినుకొండ, జనవరి 3 : ప్రతి పేదవాడీ కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 4, 5, 6వ వార్డుల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మొత్తం 54 అర్జీలు వచ్చాయి. 4వ వార్డులో 5వ విడతలో మంజూరైన రేషన్ కార్డులు, పెన్షన్లను ఎమ్మెల్యే జీవీ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ నెలకు రూ.10వేలు సంపాదించేలా వారికి ఉపాధి మార్గాలను ప్రభుత్వం ద్వారా చూపుతున్నామని అన్నారు. వినుకొండ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను రూ.102కోట్లను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపి, ఆ ఫైల్‌ను కేంద్రప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ ద్వారా పైపులైన్లు వేసి వినుకొండకు మంచినీటిని తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, ప్రాజెక్టుకు మూడు నెలల్లో శంకుస్థాపన చేసి, 14 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

పట్టణంలోని 4వ వార్డులో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు సంక్రాంతిని పురస్కరించుకొని భోగిపళ్లను పోసి ఎమ్మెల్యే ఆశీర్వదించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కబడ్డీలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ భర్త, టీడీపీ నాయకులు షమీమ్‌ఖాన్, పార్టీ నాయకులు పి.వి.సురేష్, సీఎస్‌డీటీ జాన్‌సైదులు, సిబ్బంది కబడ్డీ ఆడి ఉత్సాహాన్ని నింపారు.

● బొల్లాపల్లి, జనవరి 3 : అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండలంలోని బొల్లాపల్లి, రేమిడిచర్ల గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలో 100 చెక్‌డ్యామ్‌లు నిర్మించామని అన్నారు.ఎమ్మెల్యేకు నంగారాభేరి నాయకులు బాలోజీనాయక్ వినతిపత్రం అందజేశారు.

● వినుకొండరూరల్, జనవరి 3 : మండలంలోని గోకనకొండ, నీలగంగవరం, వెంకుపాలెం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు.

● శావల్యాపురం, జనవరి 3 : మండలంలోని మతుకుమల్లిలో బుధవారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. మరుగుదొడ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు తెలియకుండా డబ్బులు డ్రా చేసుకున్నారని గ్రామానికి చెందిన భీమని శ్రీనివాసరావు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్ తీసుకునే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.300లు వసూళ్లు చేస్తున్నారని కూడా సభ దృష్టికి వచ్చింది. ఈ సమస్యలు అర్జీల రూపంలో సంబంధిత శాఖల అధికారులకు అందజేయాలని నియోజకవర్గ జన్మభూమి-మాఊరు ప్రత్యేక అధికారి, పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ విజయ్‌చందర్ సూచించారు.

మతుకుమల్లి ఎంపీటీసీ కలుపుకూరి మరియబాబు సమావేశం వద్దకు రాగా ఎంపీడీవో చంద్రశేఖర్ వేదికపైకి రావాలని ఆహ్వానించారు. ఎంపీటీసీ గ్రామంలో జరిగే ఏ సమావేశానికీ పిలువడం లేదంటూ కింద కూర్చొని నిరసన తెలిపారు. సర్వసభ్య సమావేశం రోజునే ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపామని ఎంపీడీవో తెలిపారు. దీంతో శాంతించిన మరియబాబు వేదికపైకి వచ్చారు.

● ఈపూరు, జనవరి 3 :మండలంలోని అగ్నిగుండాల, ఊడిజర్ల గ్రామాల్లో జన్మభూమి-మాఊరు జరిగింది. అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞను చేశారు. నూతన రేషన్‌కార్డులు, పెన్షన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఊడిజర్లలో జరిగిన సంక్షేమ పథకాల అవినీతిపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. అధికారులకు, గ్రామస్థులకు వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యంతో వివాదంసద్దుమణిగింది.

● నూజెండ్ల, జనవరి 3 : మండలంలోని పాతజడ్డవారిపాలెంలో ఎంపీడీవో టి.రవికుమార్, పెద్దవరంలో తహసీల్దార్ సీహెచ్. పద్మాదేవి, పువ్వాడ పంచాయతీలో ఈవోపీఆర్‌డీ పి.శ్రీనివాసరావు బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కొండలరాయునిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషలాఫీసర్ పి.ఎన్.ఎన్.మూర్తి, మండల స్పెషలాఫీసర్ ఆదినారాయణ, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని పరిశీలించారు.



స్థానిక నందమూరి అభిమానుల కార్యాలయంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) పాకెట్ డైరీని మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు తన సొంత నిధులతో ఐదు మండలాల తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) టీచర్స్‌కు ఈ డైరీలు అందజేశారు. టీఎన్‌యూఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.వి.నాగేశ్వరరావు, లగడపాటి సుబ్బారావు, జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు, ఐదు మండలాల టీఎన్‌యూఎస్ నాయకులు పాల్గొన్నారు. -వినుకొండ, జనవరి 3

పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు

బొల్లాపల్లి, జనవరి 3 : మండలంలోని కనుమలచెరువు శివారు నెహ్రూనగర్‌తండాలో పిచ్చి కుక్క దాడిలో తండాకు చెందిన వడితే లక్ష్మీబాయి, మేరాజోత్ బాబూరావు నాయక్, భూక్యా కిక్రిబాయి గాయపడ్డారు. మూడు గేదెలూ, నాలుగు ఆవులూ గాయపడ్డాయి. అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'మేళ్లవాగు' విద్యార్థుల ఎంపిక

బొల్లాపల్లి, జనవరి 3 : మండలంలోని మేళ్లవాగు జెడ్పీ హైస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.వెంకటేష్, డి.రాజేష్, జి.వెంకటేష్ ఇటీవల నెల్లూరులో రాష్ట్రస్థాయిలో జరిగిన టెన్నిస్, క్రికెట్ అండర్ -18లో ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం ఎస్.విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ నెల 14 నుంచి 17వ తేదీల్లో జరిగే అంతర్ రాష్ట్రాల పోటీలకు టి.వెంకటేష్ ఎంపికైన సందర్భంగా అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పీఈటీ బి.స్వర్ణరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

బొల్లాపల్లి, జనవరి 3 : మండలంలోని ఆదర్శ పాఠశాలకు రూ.10లక్షలతో సిమెంటు రోడ్డుకు బుధవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ స్కూల్‌లో భోజనవసతులు తదితర గురించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే విద్యార్థులు సరిపడా భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ రాజమ్మ, ఖాశీంబీ, విద్యాకమిటీ చైర్మన్ ఎలిశెట్టి రంగయ్య, ప్రిన్సిపాల్ కె.పాపయ్య, కానాల లక్ష్మారెడ్డి, భాగ్యరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు శ్రీరామయోగిస్వామి తిరునాళ్ల

నూజెండ్ల, జనవరి 3 : మండల కేంద్రంలోని శ్రీరామయోగి స్వామి తిరునాళ్ల గురువారం జరగనుంది. 150 సంవత్సరాల క్రితం గ్రామంలోని ప్రజలు కలరా సమస్యతో బాధపడుతుండగా ప్రకాశం జిల్లా పొట్లపాడు రామయోగి స్వామి గ్రామానికి విచ్చేసి, గ్రామ నాలుగు దిక్కుల పాదులను ఏర్పాటు చేసి, వ్యాధిని నివారించారని ప్రచారంలో ఉంది. నాటి నుంచి సమస్యల పరిష్కారానికి పాదులకు 108 బిందెలతో జలాభిషేకం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం పుష్యమాసం, బహుళ విధియ నాడు తిరునాళ్లను నిర్వహిస్తున్నారు. గ్రామంలోని రాజకీయ పార్టీలు నాలుగు భారీ విద్యుత్తు ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు.

రామయోగిస్వామి దేవాలయం


విద్యార్థులకు 'చంద్రన్న విద్యాజ్యోతి' ఎంతో ఉపయోగకరం : జడ్పీటీసీ

చందోలు(పిట్టలవానిపాలెం) జనవరి 3: మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జడ్పీటీసీ చిరసాని నారపరెడ్డి పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటిరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకుని విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పిస్తున్నాం

• జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల జనవరి 3 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని 24వ వార్డు డ్రైవర్స్‌కాలనీలో బుధవారం జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడానికి ప్రణాళికబద్ధంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. వచ్చే మార్చినాటికి నూరుశాతం రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలకు చంద్రన్న కానుకను అందజేస్తున్నట్లు చెప్పారు. అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్, రేషన్‌కార్డులు జన్మభూమి గ్రామసభల్లో మంజూరు చేసి, ఇస్తున్నామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీఎం నిరంతరం రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం పెన్షన్ మంజూరు పత్రాలు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, వైస్ చైర్మన్ రాంబాబు, వార్డు కౌన్సిలర్ కె.రమేష్ బాబు, కమిషనర్ వెంకటకృష్ణయ్య, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దయాబాబు, శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నారాయణరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 2,12,14 వార్డుల్లో కూడా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు.



కంకటపాలెం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

కంకటపాలెంలో..

మండలంలోని కంకటపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభకు ప్రత్యేకాధికారి ఎస్.వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్, నోడల్‌ఆఫీసర్ కెవి.మోహనరావు, ఎంపీపీ మానం విజేత, తహసీల్దార్ తిరుమలశెట్టివల్లయ్య, సీడీపీవో డి.గీతాంజలి, మండల స్పెషల్‌ఆఫీసర్ ఇ.రత్నావతి, డాక్టర్ గాయత్రి, టీడీపీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగురైతు జిల్లాఅధ్యక్షులు రావిపూడి నాగమల్లేశ్వరరావు, ఉపసర్పంచ్ నన్నపనేని సులోచన, డాక్టర్ గాయత్రి, డాక్టర్ కిరణ్, ఆచంట విజయ్ కుమార్, ఏపీఎం ఐ.లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలుసమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా, పరిష్కారిస్తామని హామీనిచ్చారు. పెన్షన్‌లు, రేషన్‌కార్డులతోపాటు డ్వాక్రా గ్రూపులకు రుణాలు పంపిణీ చేశారు.

కొండుభొట్లపాలెంలో..

మండలంలోని కొండుభొట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జన్మభూమి కార్యక్రమాన్ని ఎంపీడీవో డి.సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. చేయబోయే కార్యక్రమాలను తెలియజేశారు. అనంతరం రేషన్‌కార్డులు, పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. వచ్చేమార్చి నాటికి గ్రామంలో నూరుశాతం రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. వినూత్న కార్యక్రమాలతో ప్రతికుటుంబానికి లబ్ది చేకూర్చటమే అంతిమలక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయనిర్మల, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, కిషోర్, జమ్ములపాలెం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు జి.కె.నాయుడు, ఏడుకొండలు, మంజుల, సుబ్బారావు, సరోజనీ, కె.వి.రత్నకుమార్, గ్రామ కార్యదర్శి శ్రీరాములు, వ్యవసాయాధికారి కె.శారద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

దమ్మనవారిపాలెంలో పశు వైద్యశిబిరం

కర్లపాలెం, జనవరి 2 : గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరాలను నిర్వహించడం ఉపయోగకరంగ ఉందని సర్పంచ్ మాడసాని వెంకయ్య (ముసలయ్య) అన్నారు. దమ్మనవారిపాలెంలో డాక్టర్ తిరుమల తేజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. డాక్టర్ తిరుమల తేజ మాట్లాడుతూ, 25దూడలకు నట్టల నివారణ, గేదెలకు సాధారణ, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేశామన్నారు. కార్యక్రమంలో వాసుదేవరావు, నాగరాజు, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

- కర్లపాలెం పంచాయతీ పరిధిలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో మహాన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.
- బాపటల మండలం మరుప్రోలు వారిపాలెంలో ఉదయం 11.30కి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగహావిష్కరణ జరుగుతుందని దాసరికాలనీ పెద్దలు తెలిపారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం : ఎంపీపీ



రేషన్ కార్డులను అందజేస్తున్న జన్మభూమి ప్రత్యేకాధికారి ఉషారాణి, ఎంపీపీ వెంకటసులోచన



సంగుపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఈవోపీఆర్డీ సుజాత, అధికారులు

గోకరాజునల్లిబోయినవారిపాలెం,(పిట్టలవానిపాలెం) జనవరి 3: పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం, టీడీపీ ప్రభుత్వం సంకల్పమని ఎంపీపీ వెంకటసులోచన అన్నారు. మండలంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో బుదవారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి దక్షత గల పాలనందిస్తున్నారని అన్నారు. జన్మభూమి ప్రత్యేకాధికారి ఉషారాణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లి మైనార్టీలు, కాపు, బ్రాహ్మణ కులాల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, నిధులు కేటాయిస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నిరుద్యోగ యువతను ఎంపీఈలుగా నియమించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం రేషన్‌కార్డు, పించన్లు, సంక్రాంతికి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధారాణి, ఎంఈవో వెంకటేశ్వరరావు, సర్పంచ్ శ్రీనివాసయాదవ్, ఎంపీటీసీ సుందర్‌సింగ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గుడపాటి అన్నపూర్ణ వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంగుపాలెంలో రచ్చరచ్చ

సంగుపాలెం, పిట్టలవానిపాలెం, జనవరి 3: మండలంలోని సంగుపాలెంలో 'జన్మభూమి' రచ్చరచ్చగా మారింది. ముందుగా సీఎం సందేశాన్ని అధికారులు వినిపించి, వీడియో ద్వారా ప్రజలకు చూపించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ నుంచి ఆరోగ్యవిస్తరణాధికారి సాంబయ్య మాట్లాడుతుండగా గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు లేచి, జన్మభూమి కార్యక్రమంద్వారా అధికారులు ఉపన్యాసాలు ఇవ్వడమేతప్ప ప్రజాసమస్యలను ఎప్పుడు పరిష్కరించారు. ఆరోగ్యకేంద్రానికి వైద్యసేవల కోసం వెళితే వైద్యాధికారి పట్టించుకోరు. మందులు కూడా ఇవ్వరంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సభ గందరగోళంగా మారింది. సర్పంచ్ శివశంకర్ కలగజేసుకొని, సర్దిచెప్పడంతో వాతావరణం చల్లబడింది. కార్యక్రమంలో ఇవోపీఆర్డీ సుజాత, ఏపీఎం సుజాత, ఆర్ఐ స్వప్న, ఏవో లోకేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు:30, బీర:40, బెండ:35, టమోట:10 దొండ:20, దోస:20, పెద్ద కాకర:20, చిన్న కాకర:35, క్యారెట్:50, క్యాబేజి:16, పచ్చిమిర్చి:20, చేమ:35, బంగాళదుంప:16, ములక్కాయ:10, సొరకాయ:15, కీరదోస:25, గోరుచిక్కుడు:20, పెద్దచిక్కుడు: 30.

సినిమా గైడ్

విజయకృష్ణ (ఏసీ)	-ఎంసీఏ
అన్నపూర్ణ	- ఒక్క క్షణం
శ్రీనివాస	-గృహం
అలంకార్	- వివేకం
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	- అదిరింది
విజయలక్ష్మి (ఖాజీపాలెం)	- 10(టెన్)
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	- జైలవకుశ

ప్రజలు భాగస్వాములు కావాలి : ఎంపీడీవో

• దమ్మనవారిపాలెం, పేరలిపాడులో 'జన్మభూమి'



దమ్మనవారిపాలెం జన్మభూమి మాఊరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో పులి శరత్‌బాబు

కర్లపాలెం, జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో పులి శరత్‌బాబు అన్నారు. మండలంలోని దమ్మనవారిపాలెం గ్రామసభలో ఎంపీడీవో పాల్గొనగా, పేరలిపాడు సభలో తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ అన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం పై గ్రామాల్లో సభలు నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక, రేషన్ కార్డులు, గృహాల మంజూరు పత్రాలు, 9,10,11 చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడా వెంకటరత్నం, టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఆంజనేయరాజు, ఏడీఏ ఏవీఎస్.శాస్త్రి, డీటీ నరసింహారావు, మాజీ ఎంపీపీ లీలావరప్రసాదరావు, సర్పంచ్‌లు వెంకయ్య(ముసలయ్య), రాహేలమ్మ, ఎంపీటీసీలు సుజాత, వీరయ్య, ఏఈలు కోటేశ్వరరావు, ప్రసాద్, దిలీప్, గోవర్ధన్, శిరీషా, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, వసుంధర, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

బాపట్ల జనవరి 3 : జాతీయ ఒలింపియాడ్ పరీక్షల్లో బాపట్ల శ్రీచైతన్య విద్యార్థులు ఏడుగురు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘునాథగుప్తా తెలిపారు. ఈ విధంగా వరుసగా ఒలింపియాడ్‌లలో చైతన్య విద్యార్థులు ప్రతిభ చూపిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అప్పాజి, సీ బ్యాచ్ ఇన్‌చార్జి అమర్‌నాథ్, డీన్ పోతురాజు తదితరులు బుధవారం జరిగిన సమావేశంలో వారిని అభినందించారు.

ఎల్ఐసీ ఏజెంట్ సుబ్బారావుకు సన్మానం

బాపట్ల, జనవరి 3 : ఎల్ఐసీలో రెండో సారి(వరుసగా) మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించి చరిత్ర సృష్టించిన పసుపులేటి సుబ్బారావును బాపట్ల ఎల్ఐసీ సిబ్బంది, ఏజెంట్లు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది అమెరికాలో జరగనున్న మిలియన్ డాలర్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు సుబ్బారావు అర్హత సాధించినట్లు బాపట్ల శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణయ్య తెలిపారు. అనంతరం ఘనంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎం.రవిశంకర్, దేవ నరేంద్రకుమార్, వి.గోపాల్, శాస్త్రి, హరిబాబు, వెంకటేశ్వరరావు, సాంబయ్య, చంద్రశేఖర్, అంకయ్య, జాన్ వెస్లీ, కొల్లి శ్రీనివాసరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యం-ఆనందం'పై అవగాహన ర్యాలీ: ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఎస్ఎంజీ జూనియర్ కళాశాల సిబ్బంది బుధవారం 'ఆరోగ్యం-ఆనందం'పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కోఆర్డినేట్ బి.జయశీల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు.

స్త్రీవిద్యా సారథి సావిత్రీబాయి పూలే

- జయంతి సభల్లో పలువురు వక్తలు



ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న దళిత మహిళా సభ కన్వీనర్ అడే బుజ్జి తదితరులు



పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పిస్తున్న పట్టణ సీఐ వినయ్‌కుమార్ తదితరులు

బాపట్ల, జనవరి 3 : దేశంలో తొలి సామాజిక ఉద్యమకారిణి, స్త్రీవిద్యా సారథి సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు అన్నారు. సావిత్రీ బాయి పూలే జయంతిని బాపట్ల పట్టణంలో పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అంటరానితనం, కులతత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన మొట్టమొదటి మహిళ అన్నారు. 170 సంవత్సరాల క్రితమే పూనేలో మొట్టమొదటి బాలికా పాఠశాలను ప్రారంభించి, తొలి ఉపాధ్యాయినిగా ఖ్యాతికెక్కారని కొనియాడారు. లింగ వివక్ష అధికంగా ఉన్న ఆ రోజుల్లో బాల్యవివాహాలు, వితంతు దురాచారాలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. మహిళాభ్యుదయానికి ఆమె జీవిత పర్యంతం పాటుపడ్డారన్నారు. పూలే దంపతుల త్యాగం, సేవానిరతి, పోరాటపటిమ నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. వారి ఆశయాల మేరకు కులరహిత సమాజస్థాపనకు నేటి యువత నడుం కట్టాలన్నారు.

◆ **ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో..**

మండలపరిషత్ కార్యాలయం వద్ద సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాల వద్ద ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించారు. ఎంపీడీవో డి.సుబ్బారావు, ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు, బడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని, ఆమె సేవలను కొనియాడారు.

◆ **ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..**

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి, అనంతరం జరిగిన సభలో వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గడ్డం ఏలియా, దళిత మహిళాసభ కన్వీనర్ ఆడే బుజ్జి, గుంటూరు సురేష్, పులివర్తి నాంచారయ్య, ఎన్.వీరబ్రహ్మం, చేగూడి మరియదాసు, ఇనగంటి లక్ష్మీ, దేవిప్రసన్న, ఎం.సుమలత, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఏవీవీ ఉన్నత పాఠశాలలో..**

పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్వీఆర్‌వీ ప్రసాద్ అధ్యక్షతన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటం వద్ద ఉపాధ్యాయులతో కలిసి ఆయన పుష్పాంజలి ఘటించారు. తొలి ఉపాధ్యాయినిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.సత్యవతి, ఎం.ఉమాసుందరి, పి.నాగేశ్వరరావు, డి.బసవరాజు, జె.ఎస్.హెర్బర్ట్, టి.సుమతి, ఎ.రమాకౌసల్య, వరలక్ష్మీ, బిందు, కె.ఆనంద్, కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

◆ **బీజేపీ ఆధ్వర్యంలో..**

భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు, స్వచ్ఛభారత్ కన్వీనర్ షేక్ సమీరా యాస్మిన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళా సంక్షేమం కోసం విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.జాషువా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలో తొలి ఉపాధ్యాయిని : సీఐ

బాపట్లటౌన్ జనవరి 3 : భారతదేశంలో తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని పట్టణ సీఐ కె.వినయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆమె జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉన్న సావిత్రీబాయి, జ్యోతిరావు పూలే విగ్రహాలకు బీసీ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 పాఠశాలలను స్థాపించి విద్యాబోధన చేసిన సావిత్రీబాయి పూలే చదువుల సరస్వతిగా పేరు గాంచిందన్నారు. భారతదేశంలో పేద, బడుగు, బలహీన వర్గాలవారికి విద్యను నేర్పించిన గొప్ప వనిత అని కొనియాడారు. కార్యక్రమంలో ఎ.సాంబయ్య, గండికోట అంకమ్మ, ఉప్పాల మురళి, పి.శ్రీనివాసరావు, పి.వినోద్‌కుమార్, తమలపాకుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

◆ **అఖిల భారత రైతుకూలీ సంఘం ..**

స్త్రీ విద్యను నిషేధించిన రోజుల్లో స్త్రీలకు విద్య నేర్పించేందుకు అనేక పాఠశాలలను సావిత్రీబాయి పూలే ప్రారంభించారని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకలప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వెదుళ్ళపల్లి పంచాయతీలో కొల్లా వెంకయ్య కాలనీలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ తెనాలి డివిజన్ అధ్యక్షురాలు జె.కల్పన, కొండా అన్నమ్మ, పి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

◆ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు యూనిఫాం పంపిణీ



బాపట్ల జనవరి 3 : మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లకు బుధవారం యూనిఫాం పంపిణీ చేశారు. చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, వైస్‌చైర్మన్ లేళ్ల రాంబాబు, కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య తదితరులు కలిసి 44మందికి చీరలు, ఖాకీ యూనిఫాం, టవల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరి సిబ్బంది పాల్గొన్నారు.

◆ విజేతలకు బహుమతుల ప్రదానం



బాపట్ల, జనవరి 3 : మండలంలోని కంకటపాలెం, కొండుభొట్లపాలెంలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గులు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఎంపీపీ విజేత పరిశీలించారు. కొండుభొట్లపాలెంలో ముగ్గుల పోటీలను ఎంపీడీవో డి.సుబ్బారావు, సర్పంచ్ విజయనిర్మలతో కలిసి ఎంపీపీ పరిశీలించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

హైకోర్టు తీర్పు మున్సిపల్ అధికారులకు గుణపాఠం

- వైసీపీ పట్టణాధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ పట్టణాధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు

బాపట్ల జనవరి 3: హైకోర్టు ఇచ్చిన తీర్పు మున్సిపల్ అధికారులకు ఓ గుణపాఠమని వైసీపీ పట్టణాధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంతంలోని డొంక భూమిని వివిధ అసోసియేషన్లకు ఇచ్చేందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడాన్ని సవాల్ చేస్తూ ఎమ్మెల్యే కోన రఘుపతి ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. కోర్టు విచారణ తర్వాత సదరు భూమిని ఇచ్చే అర్హత మున్సిపాలిటీకి లేదని తీర్పు నిచ్చిందన్నారు. ప్రజలకు ఇబ్బందిలేని ప్రాంతాల్లో ఉన్న భూములను అసోసియేషన్లకు కేటాయించాలే తప్ప, రోడ్డు విస్తరణకు అవసరమైన డొంకని ఇవ్వాలను కోవడం సరికాదన్నారు. సమావేశంలో వైసీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు బి.సీతారామిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ షేక్ సయాద్‌పీర్, కౌన్సిలరు పుష్పరాజ్యం, నాయకులు రాజాబాబు, రామకోటి, ప్రసాద్, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పిన్నిబోయిన నాగరాజు, మనోహర్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

అలలకు కొట్టుకుపోయిన యువకుడు

- కాపాడిన స్థానికులు

బాపట్ల టౌన్, జనవరి 3: సముద్రంలోకి యువకుడు కొట్టుకుపోతుండగా స్థానికులు గమనించి, కాపాడారు. ఈ సంఘటన మండల పరిధిలోని సూర్యలంకలో జరిగింది. రూరల్ ఎస్సై రవికృష్ణ సమాచారం మేరకు.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వనపర్తి జిల్లా పేబ్బేర్ మండలానికి చెందిన నవభారతి టీటీసీ కళాశాలలో చదువుతున్న 40మంది విద్యార్థులు, 12మంది ఉపాధ్యాయులు బస్సులో సూర్యలంక సముద్రతీరానికి వచ్చారు. టీటీసీ విద్యార్థి సహదేవుడు స్నానం చేయడానికి సముద్రంలోకి వెళ్లగా అలల తాకిడికి కొట్టుకుపోతుండగా గమనించిన స్థానికులు అతనిని కాపాడి ప్రైవేట్ వాహనంలో వైద్యశాలకు తరలించారు. ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

◆ ఘనంగా ఎల్‌జీఎం అనాథాశ్రమ వార్షిక వేడుకలు

బాపట్ల జనవరి 3 : మండలంలోని మరుప్రోలువారిపాలెం పంచాయతీ హనుమాన్‌నగర్‌లో గల ఎల్‌జీఎం అనాథాశ్రమ 15వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్, టీడీపీ నాయకుడు నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత నోట్‌పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో హోమ్ పాస్టర్ శామ్యూల్, మార్పు జీవరత్నం, బి.నాగరత్తమ్మ, అనిత, నాగరత్నం, దేవ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వ్యభిచార గృహ నిర్వాహకురాలి అరెస్టు

చిలకలూరిపేట, జనవరి 3 : పట్టణంలోని గుండయ్య తోటలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న అన్నపురెడ్డి నాంచారమ్మ(45)ను అర్బన్ బి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ రాధాకృష్ణ వ్యభిచార గృహంపై బుధవారం దాడి చేసి అరెస్టు చేశారు. ఈ సందర్భంలో ఆ గృహంలో వ్యభిచారానికి పాల్పడుతున్న ఒక జంటను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకురాలు నాంచారమ్మను, విటుడు జె.లక్ష్మీగురవయ్యను అరెస్టు చేసి, మరో మహిళను తదుపరి చర్య నిమిత్తం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు.

మందుబాబులపై శ్వాసపరీక్షా అస్త్రం

- మద్యంతాగి వాహనాలు నడిపితే తప్పించుకోలేరు
- జరిమానా, జైలే గతి
- నిబంధనలు పాటించాలని హెచ్చరిస్తున్న పోలీసులు

చిలకలూరిపేట టౌన్, జనవరి 3 : జాతీయ రహదారిపై పట్టణ పరిధిలో ఒంగోలు బ్రిడ్జి వద్ద గత నెల 4వ తేదీన మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు శీలం వెంకటేష్, తెహర్‌సింగ్ స్వరూప్‌లు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని రవాణా జీపు ఢీకొనడంతో వారిద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయిన సంగతి తెలిసిందే. అదే నెలలో 23వ తేదీన అర్ధరాత్రి ఓ యువకుడు మద్యం మత్తులో జాతీయ రహదారిమీద చిలకలూరిపేట నుంచి గణపవరం వైపు వెళుతున్న సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కిందపడటంతో గుర్తుతెలియని వాహనం కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుల తల్లిదండ్రులకు పుత్రశోకం, వారిపై ఆధారపడిన కుటుంబాలకు తీరని దుఃఖం మిగిల్చిన సంఘటనలు ఇవి. ఇలా చిలకలూరిపేట ప్రాంతంలో జాతీయ రహదారిపై, రాష్ట్రీయ, గ్రామీణ రహదారుల్లో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్నవారు ప్రమాదాల భారినపడి క్షతగాత్రులుగా మిగలడమో, మృత్యుపాలు కావడమో జరుగుతోంది. ఈ ప్రాంతంలో ప్రమాదాలను గమనిస్తే 60 శాతం వరకు మద్యం మత్తులోనే జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చిలకలూరిపేట ప్రాంతంలో మద్యంతాగి వాహనాలు నడపడాన్ని పూర్తిగా నియంత్రించి కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.


బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు

మెదడుపై ప్రభావం..

మద్యం మనిషి మెదడుపై ప్రభావం చూపుతోంది. మద్యం తాగడం కారణంగా సత్వర స్పందనలు దూరమవుతాయి. వాహనాలు నడిపేవారిపై ఇది తీవ్రంగా ప్రభావం చూపుతుంది. మద్యం మత్తులో గంటకు 60 నుంచి 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తున్న వాహనదారుడు ఎదురుగానో, వెనుకాలో వస్తున్న వాహనాన్ని గాని, వస్తువునుకానీ చూసి స్పందించేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకుంటాడు.


ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యుల రోదనలు(ఫైల్‌ఫొటో)

బ్రీత్ అనలైజర్‌తో చర్యలు

గతంలో మద్యంతాగి వాహనాలు నడిపితే జరిమానాతో సరిపెట్టేవారు. ప్రస్తుతం మారిన నిబంధనల కారణంగా కేసు నమోదు అవుతుంది. ఆపై జరిమానాతోపాటు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. పోలీసులు ప్రతిరోజూ వాహన తనిఖీలు చేపట్టి బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు చేస్తున్నారు. బ్రీత్ అనలైజర్ వాహనదారులు ఎంతశాతం మత్తులో ఉన్నాడో తెలుస్తోంది. 30శాతం మత్తు దాటితే అతడు మత్తులో వాహనాన్ని నడిపే పరిస్థితిలో లేడని అర్థం. ఇలాంటి పరిస్థితిలో అతడు ప్రమాదానికి గురికావడమే కాక ఇతరులను సైతం ప్రమాదానికి గురిచేస్తాడని భావించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేస్తారు. నేరుగా న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. అతడికి వేసే శిక్ష న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుంది. చిలకలూరిపేట అర్బన్ స్టేషన్ పరిధిలో బ్రీత్ అనలైజర్ ద్వారా 3 నెలల కాలంలో సుమారు 100 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని కోర్టుకు హాజరు పరచగా వారికి అపరాధరుసుం, జైలుశిక్షలు విధించారు.

తాగితే కేసులే



మద్యంతాగి వాహనాలు నడిపే వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. కేసులు నమోదు చేసి వారిని నేరుగా కోర్టుకు హాజరుపరుస్తాం. ప్రతి రోజూ పట్టణంలో నాలుగు నుంచి ఐదు చోట్ల బ్రీత్ అనలైజర్ ద్వారా వాహన తనిఖీలు చేపడుతున్నాం. గతం కంటే ఈ తరహా ప్రమాదాలు తగ్గాయి. పూర్తిస్థాయిలో నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.

- సురేష్‌బాబు, అర్బన్ సీఐ

రంజాన్‌తోఫా తీసుకున్నవారికీ సంక్రాంతి కానుక


సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీచేస్తున్న మంత్రి పుల్లారావు

యడ్లపాడు, జనవరి 3 : రంజాన్‌తోఫా తీసుకున్నవారికీ చంద్రన్న సంక్రాంతి కానుకలు ఇస్తున్నట్లు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం మండలంలోని చంఘీజ్‌ఖాన్‌పేటలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన సరుకులు నాసిరకంగా ఉంటే వెంటనే తిరిగి ఇచ్చివేయాలని సూచించారు.

డిజిటల్ క్లాసులు ప్రారంభం


డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

యడ్లపాడు, జనవరి 3 : మండలంలోని చంఘీజ్‌ఖాన్‌పేట ఎంపీయూపీ పాఠశాలలో రూ.1.50 లక్షలతో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం, హెచ్‌ఎం ఇమ్మానియేలు, సర్పంచి పేరయ్య, పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేకి నివాళి


సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

నాదెండ్ల, జనవరి 3 : మండలంలోని నాదెండ్ల గ్రామంలోగల కస్తూరిబాగాంధీ బాలికల ఉన్నత పాఠశాల, గణపవరం గ్రామంలోని రాజీవ్‌గాంధీ కాలనీలోగల ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే 187వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు చాగంటి అమరమ్మ, జగన్నాథమ్మ, దళితచైతన్యస్రవంతి అధ్యక్షుడు నల్లపు కోటేశ్వరరావు, సభ్యులు యడ్ల వినీల్, దార్ల బుజ్జిబాబు తదితరులు నివాళి అర్పించారు. అదేవిధంగా గణపవరంలోని పాఠశాలలో హెచ్‌ఎం గురులింగం, ఉపాధ్యాయులు మేరిసుజాత, సాంబశివరావు, సీతారావమ్మ, శివకుమారి, ఝన్సీలక్ష్మి తదితరులు నివాళి అర్పించారు.

నేటి జన్మభూమి కార్యక్రమాలు

చిలకలూరిపేట పట్టంలో 10, 11, 12 వార్డుల్లో గురువారం జన్మభూమి- మాఊరు నిర్వహిస్తారు. 10వ వార్డులో వెంగల్‌రెడ్డినగర్‌లోని కమ్యూనిటీ హాల్లో, 11వ వార్డులో పాటినేలలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో, 12వ వార్డులో శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతాయి.

మండలంలో మద్దిరాల, గోపాలంవారిపాలెంలో జరుగుతాయి.

ఆఫీసర్స్ వాయిస్

కార్మికులు ధ్రువీకరణ పత్రాలు అందిస్తేనే సంక్షేమ పథకాలు

విష్ణు, కార్మికశాఖ సహాయాధికారి



చిలకలూరిపేట అర్బన్, జనవరి 3 : అసంఘటిత రంగ కార్మికులు సంబంధిత సంస్థల్లో పని చేస్తున్నట్లు యజమానుల దగ్గర నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుని కార్యాలయంలో అందజేయాలి. భవన నిర్మాణ కార్మికులైతే సంబంధిత మేస్త్రీతో 90రోజులుగా పనిచేస్తున్నట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. మేస్త్రీకి భవన యజమాని ఎన్ని రోజులుగా పనిచేస్తున్నాడో ధ్రువీకరిస్తాడు. ఆర్థిక సాయం కింద ప్రసూతి, వివాహ సాయం పొందడానికి ఆరు నెలల్లోపు కార్మిక శాఖ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేయాలి. మరణిస్తే ఏడాది లోపు పత్రాలతో దరఖాస్తు చేయాలి. దుకాణాలు, ఇతర సంస్థల్లో పనిచేసే వారూ ఇలాగే దరఖాస్తు చేసుకోవాలి.

సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ


మానుకొండవారిపాలెంలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వెంకయ్య

చిలకలూరిపేట, జనవరి 3 : మండలంలోని మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలలో బుధవారం జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఆయా సభల వద్ద పథకాలపై అవగాహన కలిగిస్తూ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలు, సామూహిక సీమంతాలు జరిగాయి. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సమస్యలపై ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీవో గంధం రవీందర్, తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్య తదితర అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- స్థానిక రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు షేక్ గౌస్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళాలోకానికి ఆదర్శం అన్నారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
- ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరో వార్డులోని గుర్రాల చావిడి దగ్గర 25 మంది ముస్లిం మహిళలకు సామూహిక సీమంతాలు జరిపారు. రవికలు, గాజులు, తాంబూలాలు, స్వీట్లతో సత్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు శోభారాణి, ఉషా తదితరులు పాల్గొన్నారు.
- చిలకలూరిపేట వినియోగదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం అధ్యక్షుడు షేక్ షౌకత్‌అలీ ప్రకటించారు. గౌరవాధ్యక్షుడిగా జీసీ పెంచలయ్య, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ బాజివలి, ప్రధాన కార్యదర్శిగా అన్నపురెడ్డి రా ము, కార్యదర్శిగా షేక్ జాన్ సైదా, కోశాధికారిగా పసుమర్తి శివ నియమితులైనట్టు తెలిపారు.
- స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో చీరాల రోడ్డులో ఉన్న బాపూజీ వృద్ధాశ్రమానికి నిత్యావసరాలను పంపిణీ చేశారు. సమితి ప్రతినిధులు వీవీ సత్యనారాయణ, టి.చంద్రశేఖర్, ఎంఎస్ శంకర్, రవి,బ్రహ్మాం తదితరులు పాల్గొన్నారు.